MADRAS GOVERNMENT ORIENTAL SERIES

No. LXXIV

శైవాచారసంగ్రహము

SAIVACHARASANGRAHAMU

UNIVERSAL LIBRARY
OU_206055
UNIVERSAL LIBRARY

OUP—24—4-4-69—5,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 T59S

Accession No. P. G. T2486

Author తిరుమలనాథ.

Title శైవాచార సంగ్రహము. 1951.

This book should be returned on or before the date last marked below.

MADRAS GOVERNMENT ORIENTAL SERIES

Published under the authority
of the
Government of Madras

General Editor:
T. CHANDRASEKHARAN, M.A., L.T.
Curator, Government Oriental Manuscripts Library, Madras.

No. LXXIV

శైవాచారసంగ్రహము

SAIVACARASANGRAHAMU

OF

TIRUMALANATHA

Vidvan G. J. SOMAYAJI, M.A., L.T.,
Head of the Dept. of Telugu, Andhra University
Waltair

Government Oriental Manuscripts Library, Madras.

1951

PRICE Rs. 2—0—0

PRINTED AT THE
SOLAR WORKS, MADRAS-1.

INTRODUCTION

The Government of Madras took up for consideration the question of publication of the various manuscripts in different languages on subjects like Philosophy, Medicine, Science, etc., early in May, 1948. Important Manuscripts Libraries in the Madras Presidency were requested to send a list of unpublished manuscripts with them for favour of being considered by the Government for publication. The Honorary Secretary of the Tanjore Maharaja Serfoji's Sarasvathi Mahal Library, Tanjore, alone complied with this request. This list as well as a similar list of unpublished manuscripts in the Government Oriental Manuscripts Library, Madras, were carefully examined and a tentative selection of manuscripts suitable for publication was made. The Government in their Memorandum No. 34913/48-10, Education, dated 4-4-1949, constituted an Expert Committee with the Curator of the Government Oriental Manuscripts Library, Madras, as the Secretary, for the final selection of manuscripts suitable for printing and for estimating the cost of publication

The following are the members of the Committee —

1. Sri T. M. Narayanaswami Pillai, M.A., B.L.
2. „ R. P. Sethu Pillai, B.A., B.L.
3. „ C. M. Ramachandra Chettiar, B.A., B.L.
4. „ R. Krishnamoorthy, (Kalki).
5. Dr. N. Venkataramanayya, M.A., Ph.D.
6. Sri M. Ramanuja Rao Naidu, M.A.
7. „ V. Prabhakara Sastri.
8. „ N. Venkata Rao.
9. „ H. Sesha Ayyangar.
10. „ Masthi Venkatesa Ayengar.
11. „ M. Mariappa Bhat, M.A., L.T.
12. Dr. C. Achyuta Menon, B.A., Ph.D.
13. „ C. Kunhan Raja, M.A., D.Phil.
14. „ A. Sankaran, M.A., Ph.D., L.T.
15. „ P. Rama Sastri.
16. „ S. K. Ramanatha Sastri.
17. Dr. M. Abdul Haq, M.A., D.Phil., (Oxon.)
18. Afzul-ul-Ulama Hakim Khader Ahamed.

19. Sri P. D Joshi.
20. „ S. Gopalan, B.A., B.L.
21. „ T. Chandrasekharan, M.A., L.T.

With the exception of Sri Masthi Venkatesa Iyengar, Dr. C. Kunhan Raja, the above members continued to be members of the Expert Committee for 1950-51 also to which the following gentlemen were included in Govt. Memo No 7297-E/50-3. Edn, dated 19-5-1950 and Govt. Memo. No. 15875-E/50-4. Edn., dated 7-9-1950.

1. Dr. A. Chidambaranath Chettiar, M.A, Ph. D.
2. Sri S. Govindarajulu, B.A, B.L, LL.B., Bar-at-Law,
3. Capt. G. Srinivasamoorthy, B.A., B.L., M.B., & C.M.
4. Dr. Muhammed Hussain Nainar, M.A., Ph. D,
5. Sri T. V. Subba Rao, B.A., B.L.,
6. Principal, College of Indian Medicine, Madras.

The members of the Committee formed into Sub-Committees for the various languages, Sanskrit, Tamil, Telugu, Kannada, Malayalam, Mahrathi and Islamic Languages. They met during the month of May, 1949, at Madras and at Tanjore to exam'ne the manuscripts and make a selection. The recommendations of the Committee were accepted by the Government and they have decided to call these publications as the "MADRAS GOVERNMENT ORIENTAL SERIES," and appointed the Curator, Government Oriental Manuscripts Library, Madras, as the General Editor of the publications.

The following manuscripts were taken up for publication during 1949—50

"A" From the Government Oriental Manuscripts Library, Madras

TAMIL

1. KAPPAL SATTIRAM.
2. ANUBHAVA VAIDYA MURAI.
3. ATTANAKOLAHALAM.
4. UPADESA KANDAM.
5. COLAN PURVA PATTAYAM.
6. KONGA DESA RAJAKKAL
7. SIVAJNANA DIPAM.

TELUGU

1. AUSADA YOGAMULU.
2. VAIDYA NIGHANTU.
3. DHANURVIDYA VILASAMU.
4. YOGA DARSANA VISAYAMU.
5. KHADGA LAKSANA SIROMANI.

SANSKRIT

1. VISANARAYANIYAM.
2. BHARGAVA NADIKA.
3. HARIHARACATURANGAM.
4. BRAHMASUTRAVRTTI MITAKSARA.
5. NYAYASIDDHANTA TATVAMRTAM.

MALAYALAM

1. GARBHA CIKITSA.
2. a. VASTULAKSANAM.
   b. SILPAVISAYAM
3. MAHASARAM.
4. KANAKKUSARAM.
5. KRIYAKRAMAM,
6. KANAKKUSARAM—BALAPRABODHAM.

KANNADA

1. LOKOPAKARA.
2. RATTAMATA.
3. ASVASASTRAM.
4. VIVIDHA VAIDYA VISHAYAGALU
5. SANGITARATNAKARA
6. SUPASASTRA.

ISLAMIC LANGUAGES

1. JAMIL—AL—ASHYA.
2. TIBB—E—FARIDI.
3. TAHQIQ—AL—BUHRAN.
4. SAFINAT-AL—NAJAT.

'B" From the Tanjore Maharaja Serfoji's Sarasvathi Mahal Library, Tanjore.

TAMIL

1. SARABENDRAVAIDYA MURAI. (Diabetes).
2. Do. (Eyes).
3. AGASTIYAR
4. KONKANARSARAKKU VAIPPU.
5. TIRUCHITRAMBALAKKOVAIYAR with Padvurai.
6. KALACAKRAM.
7. TALASAMUDRAM.

I have also to thank the various editors, who are experts in their own field, for readily consenting to edit the manuscripts and see them through the Press. The various Presses that have co-operated in printing the manuscripts in the best manner possible also deserve my thanks for the patience exhibited by them in carrying out the corrections made in the proofs.

This edition is based on two manuscripts preserved in the Government Oriental Manuscripts Library, Madras, described under D. No. 2243 (Paper) and D. No. 2244 (Palm leaf). The work mainly deals with the procedure for the worship of Siva as laid down in the Sanskrit Saivagamas. It is hoped that this will prove to be a useful addition to the Telugu Saiva Literature which is lost and ancient.

Messers T. L. Narasimha Rao B. Sc., and Vidvan M. Sarabhayya, Telugu Pandits of this library are to be thanked for their help in going through the proofs.

Govt. Oriental Manuscripts Library, Madras.

T. CHANDRASEKHARAN,
General Editor,
Madras Govt. Oriental Series.

PREFACE

Saivacarasangrahmu written by Tirumalanathakavi is a treatise on the form of worship of Siva. Saiva cult is very ancient and the Mohenjo Daro Civilisation is said to have afforded evidence of its existence. The vast Bharatha Land from the Mount Everest to the Cape Comorin is studded with temples of Siva and Saivism spread even into greater India. The Rig Veda praises Rudra, and all the later Sanskrit Literature abounds in accounts dealing with Siva's supremacy. As Sanskrit got restricted practically to the use of the scholars and Prakrit disappeared from the land as a spoken language, the regional languages came to the fore-front, and Telugu as one of such, developed a great literature an important branch of which is the Saiva-Vangmaya.

In the Andhra land Sri Sailam, Kalahasti, Daksharama and the other Aramas beginning with the Amararama of Amaravati have been the centres of pilgrimage and a lot of Saiva literature grew, not only as translations and adaptations of the original Sanskrit texts but also as accounts of the greatness and efficacy of these Saiva Kshetras. Works dealing with Saivite Religion appeared in Telugu in various forms as Dwipada Kavyas, Padya Kavyas, Yakshaganas, Udaharana Kavyas, Puranas, Prabandhas, Sthala puranas, Satakas, and Geya Kavyas. Generally these books dealt with the legendary accounts of Sivas' greatness, the origin of the Universe, the Saiva philosophy in general and arguments to pull down other faiths but not mainly with the form of worship. In Sanskrit, there are the Agamas and the Tantras for this purpose but even they are interspersed with descriptions and accounts of the greatness of Siva.

The present book deals only with the daily ritual, the mode of worship, the flowers to be used, the types of incense that has to be used, the Naivedya to be offered, how Vibuthi or the sacred ashes is to be prepared and stored, the value and efficacy of the different types of Rudraksha beads, and in fact all that a simple and a pious follower of Siva should know in his daily routine of worship is given in this book in Telugu. There are some more unpublished works of this type belonging to the middle ages,

Author and date : The author is one Tirumalanatha Kavi or Timma Kavi (an abbreviated form). He was the son of Aubala mantri and he dedicated this book to Pillalamarri Gannamatya who was a friend of the grandson of Varanasi Siddha bhikshavritti of Srisaila.

Tirumalanatha's father Aubala is surmised to be the uncle of Mallamantri who flourished as the governor of Vinukonda and was honoured by Azamkhan. His time can be fixed as being near about 1477 A. D. If the surmise of the relationship between the author of this work and Mallamantri can be established beyond doubt by any other independent proof we can undoubtedly accept that the author lived in the last part of the 15th century A D.

Another way to arrive at the date of the compilation of this work is to determine the date of Varanasi Siddha Bhiksha Vritti and to estimate the time when his grandson, a friend of the patron of this work, could have flourished. This is by no means easy. Detailed investigations carried out by me show that there were three names at least, Santa Bhiksha Vritti, Varanasi Siddha Bhiksha Vritti and Ajati Virasaiva Siddha Bhiksha Vritti who acted as the rulers of the Virasaiva Siddha Bhiksha Vritti Matha of Sri saila. Out of these three only two are mentioned by the Inscriptions as far as I have examined. It is tentatively surmised that he ruled after Santa Bhiktha Vritti, as can be deduced from the available evidence and the date of the work is fixed as such, to be 1510 A. D.

I have compared the work with some of the Sanskrit Originals from which the author has drawn his material and the references have all been given at length in the Telugu Introduction. The inscriptional and other evidence regarding the date of the work has also been discussed at length in the Telugu introduction and the kind reader is referred to the same. I hope the results will be useful to separate at least one thread out of the tangle of evidence generally amassed to establish the dates of poets.

I thank the Curator of the Government Oriental Manuscripts Library for kindly affording me this opportunity to edit this work and I thank his staff for kindly co-operating and seeing through the final proof before it is struck.

Waltair,
19-1-51

G. J. SOMAYAJI.

శైవాచారసంగ్రహము
(తిరుమలనాథకవి రచితము)
ఉపోద్ఘాతము

పద్యరూపమైన యీ కృతి తిరుమలనాథకవిచే వ్రాయఁబడి, యాజ్ఞవల్క్యుఁడును భారద్వాజ గోత్రుఁడును నగున పిల్లలమఱ్ఱి గన్నామాత్యునకు నంకిత మీయఁ బడినది. కవి కుంటముక్కల నిలయుఁడు. అహోబల మంత్రీంద్రుని నందనుఁడు. కృతిపతి వాసస్థానము మొదలగునవి పేర్కొనఁబడలేదు. గ్రంథమునందలి విషయము శైవాచార సంగ్రహమే; అనఁగా శైవమతస్థు లనుసరింపవలసిన యాచారములను సంగ్రహముగాఁ జేర్కొనుట. 'శైవపురాణ సంహితలసారము సర్వము సంగ్రహించి' వ్రాయవలసినదని కృతిపతి కవి నభ్యర్థించెను.

ఆసనభేదంబును, విభూతికల్పన మహత్త్వంబును, రుద్రాక్షజనన ధారణంబులును, ధారణ ఫలంబును, ఈశ్వరపూజలోని అర్ఘ్యపాద్యాభిషేక రంగవల్లీ వస్త్రోపవీత చందనాది గంధసమర్పణ విధాన ఫలంబులును ప్రథమాశ్వాసంబునఁ జేర్కొనఁబడినవి. ద్వితీయాశ్వాసమున శివపూజావిశేషంబులను వివిధ కుసుమఫల తారతమ్యంబులును, పత్రిఫలమూల ధూపదీప తిలాక్షత వాద్యనృత్యగీత ప్రబంధ వివిధ క్రమంబులును ఫలంబులును దెలుపఁ బడినవి. తృతీయమున నైవేద్య తాంబూల ప్రదక్షిణ నమస్కారంబుల విధాన ఫలంబులును లింగపాదోదక ప్రసాదోదక మహత్త్వంబును, భక్తమహేశ్వర ప్రసాద ప్రాణలింగ శరణ షట్స్థలంబుల ప్రకారంబును, సంసార హేయత్వంబును, గురుశిష్య లక్షణంబులును వివరింపఁబడినవి.

శైవగ్రంథములయందు శివమాహాత్మ్యమును బ్రతిపాదించు పౌరాణిక గాథలు, శివశక్తి స్వభావ విచారము, అన్యమత ఖండనము, స్వమతస్థాపనము మొదలైన యనేక విషయములలో లీనమయి శైవాచారములు చెప్పఁబడియుండును. వాని నన్నిటిని సంగ్రహించి తెనుఁగున ఆచార వ్యవహారములను పూజావిధానమును మాత్రము తెలిసికొని నిత్యవ్యవహారమును నడుపుకొనుచుండు భక్తజనులకు అనుసరణీయముగా ఈ గ్రంథము వ్రాయఁబడినది.

శైవమతము

భారతదేశమందు శైవమత మనాదిగా వర్ధిల్లుచుండినయది. దీనికి ఋగ్వేదమునుండియు, నితర వేదములనుండియు, స్మృతీతిహాస పురాణములనుండియు ననేక ప్రమాణములను శైవులైనవారు నిరూపించుచున్నారు. వీరు వేదములందలి పరబ్రహ్మ

స్తుతి పరములైన సర్వవాక్యములను, ఈశ్వరస్తోత్ర పరములుగాను, తదితర దైవతము లెల్లను శివునకు భక్తులుగను క్రిందివారుగాను, నిరూపించుచుందురు. ఈ విశ్వమంతయు మహేశ్వర సమన్విత శక్తిజాతముగాc జేర్కొనcబడుచున్నది. ఋగ్వేదమునందు స్తుతింపcబడిన రుద్రుcడు రక్షకుcడుగాను, శిక్షకుcడుగాను మహాప్రభావవంతుcడుగాను నిరూపింపcబడి యున్నాcడు. రుద్రస్వరూపమును ధ్యానించుట ఋగ్వేద కాలమునుండియు నున్నదే. 1

అథర్వవేదమునను రుద్రస్తావకములైన మంత్రములుగలవు 2. శతపథ బ్రాహ్మణమునను కౌషీతకి బ్రాహ్మణమునందును 3, ఉపనిషత్తుల నూటయెనిమిదిటిలో 15 ఉపనిషత్తులలోను శైవప్రాముఖ్య ప్రతిపాదక విషయములున్నవి. అక్ష

---

1. ఋగ్వేదము.

మానస్తోకే తనయే మాన ఆయౌ మానో గోషు మానో అశ్వేషు రీరిషః । వీరాన్మానో రుద్రభామితో వధీర్హవిష్మంతః సదామిత్త్వా హవామహే.

ఋగ్వేదము. మండలము. 1. సూ. 114. ఋ. 8.

ఆరేతే గోఘ్నముత పూరుషఘ్నం క్షయద్వీర సుమ్నమస్మే తే అస్తు । మృళాచనో అధి చ బ్రూహి దేవాధాచనః శర్మ యచ్ఛద్విబర్హాః॥

మండ. 1. సూ. 114. ఋ. 10.

మా త్వారుద్ర చుక్రుధామా నమోభి ర్మాదుష్టుతీవృషభ మాసహూతీ । ఉన్నో వీరా అర్పయ భేషజేభిర్భిషక్తమన్ త్వా భిషజామ్ శృణోమి॥

మండ 2. సూ 33. ఋ. 4.

33. వ. సూక్తమంతయును రుద్రస్తావకమైయున్నది.

2. అథర్వవేదము—

సహస్రాక్షమతి పశ్యం పురస్తాద్ రుద్రమస్యంతం బహుధా విపశ్చితం మోపారామ జిహ్వయేయమానమ్॥ కాండ 11-సూ 2-7.

నమస్సాయం నమః ప్రాత ర్నమో రాత్ర్యా నమోదివా । భవాయచ శర్వాయ చోభాభ్యా మకరం నమః॥ కాండ 11-సూ 2-6.

నమస్తే స్త్వాయతే నమో అస్తు పరాయతే
నమస్తే రుద్రతిష్ఠత ఆసీనాయోత తే నమః. ,, 5.

3. కౌషీతకి. అధ్యాయ—VI. 1-9

శత పథ II, 6-2

"సజుహోతి, ఏషతే రుద్రభాగః సహ స్వస్రాంబికయా తంజుషస్వ స్వాహేత్యంబికాహవై నామాస్య స్వసా తయాస్యైష సహభాగస్తద్యదస్యైష స్త్రియాసహ భాగ స్తస్మా త్ర్యంబకా నామతద్యా అస్య ప్రజ్ఞా జాతాస్తా రుద్రియా త్ప్రముంచతి." శతపథ బ్రాహ్మణము. అధ్యా. 2-6-2-9

ఇది యంతయు రుద్రస్తావకమే అయియున్నది.

మాలిక, అథర్వశిఖ, అథర్వశిర, కాలాగ్నిరుద్ర, కైవల్య, గణపతి, జాబాలి, దక్షిణామూర్తి, పంచబ్రహ్మ, బృహజ్జాబాల, భస్మజాబాల, రుద్రహృదయ, రుద్రాక్షజాబాల, శరభ, శ్వేతాశ్వతరోపనిషత్తులు శైవపరములు. అష్టాదశ మహాపురాణములలో శైవ మార్కండేయ లింగస్కాంద పురాణములు ముఖ్యముగా శైవపరములు. ఇతరములయందును శివపారమ్యము చెప్పఁబడుచునే యుండును. ఉపపురాణములయందును, శివధర్మ, వాశిష్ఠ, లైంగ, మాహేశ్వర సాంబాదులు శైవమత ప్రతిపాదకములు. ఇవిగాక శైవాగమములు 28 గలవు. కామిక, యోగజ, చింత్య, కారణ, అజిత, దీప్త, సూక్ష్మ, సహస్ర, అంశుమత్, విజయ, నిశ్వాస, స్వాయంభువ, అనల, వీర, రౌరవ, భాకుట్ట, విమల, చంద్రజ్ఞాన, బింబ, ప్రోద్గీత, లలిత సిద్ధ, సంతాన, సర్వ, పరమేశ్వర, కిరణవాతూలము లనునవి శివతత్త్వరత్నాకరమునఁ జేర్పఁబడినవి 1. శివప్రోక్తములైన తంత్రములనేకములు శివతత్త్వరత్నాకరమునఁ జేర్పఁబడినవి 2. ఇంతియగాక యనేక శైవమతాచార ప్రతిపాదకములైన గ్రంథము లాసేతు హిమాచల పర్యంతమును జిరకాలమునుండియుఁ బ్రచారములో నున్నవి,

కాశ్మీరదేశమున శైవాగమములు శైవసిద్ధాంతములు మిక్కిలి ప్రాచీనకాలమునుండియుఁ బ్రచారములో నుండినవి. అట్లే తమిళదేశమున శివభక్తి మహిమలు, శివాలయములు, శైవమతములు, మిక్కిలి ప్రాచీనకాలములోఁ బ్రసిద్ధికెక్కినవి. భారతదేశమున హిమాలయ పర్వతమునుండి కన్యాకుమార్యగ్రమువఱకు సుప్రసిద్ధములైన శివాలయము లత్యంత ప్రాచీనములై యున్నవి. నేపాళమునందలి పశుపతినాథుని యాలయము, కాశీ విశ్వేశ్వరాలయమును, దక్షిణముననున్న శ్రీ రామేశ్వరమును శైవము యొక్క ప్రాచుర్యమును దెల్పుచున్నవి.

ఆంధ్ర కన్నడ దేశములందలి శైవమతము

శ్రీశైలము, కాళహస్తి, దక్షారామము అగు మూఁడు శివక్షేత్రములును మిక్కిలి ప్రసిద్ధములు. అమరారామ, కొమరారామ, క్షీరారామ, దక్షారామ, చళుక్యారామము లనఁబడెడి పంచారామములును శైవములే. కర్ణాటదేశమున శ్రీ బసవేశ్వరుఁడు జన్మించి వీరశైవమును బోషించి జైనమతము నిర్మూలించుటకుఁ జాల పని చేసెను. కన్నడభాషలో ననేకములైన శైవ గ్రంథములు గలవు. ఆ దేశముననే నేఁడును వీరశైవమునకు హెచ్చుమంది అనుయాయులు గలరు. సంస్కృతభాషా ప్రచారము తక్కువయయి దేశభాషకు మిక్కిలి ప్రచారము కలుగుచుండిన పదునొకండవ శతాబ్దమునుండియుఁ దెనుఁగుభాషలో ననేకములైన శైవగ్రంథములు జనసామాన్యమున కుపయోగపడునట్లు వ్రాయఁబడుచు వచ్చినవి. పద్యకావ్యములు, స్థలపురాణములు, ద్విపదలు, ఉదాహరణములు, స్తోత్రములు తెలుఁగు కన్నడములలో బయలుదేరినవి. శ్రీపాల్కురికి సోమనాథుని (13.వ.శతా) బసవపురాణము, పండితారాధ్యచరిత్ర మొదలగునవి, నన్నిచోడుని కుమారసంభవము, యథావాక్కుల అన్నమయ్య

---

1. శివతత్త్వరత్నాకరము I, i, 49-76-శ్లో.
2. ,, I, i, 64-78-శ్లో.

సర్వేశ్వర శతకము మొ॥ శతకములు, శ్రీనాథుని కాశీఖండ భీమఖండములు, పిడుపర్తి సోమనాథుని బసవపురాణము మొదలగునవి మిక్కిలిగా ఆంధ్రదేశమందంతటను వ్యాపించినవి. శైవవాఙ్మయమును గూర్చియు, శైవమతమును గూర్చియు విశేషించి వ్రాయుట కిది యదనుగాదు. ప్రయత్నమునులేదు.

మనము ముఖ్యముగా విమర్శింపవలసినవి శైవాచార సంగ్రహమును నీ గ్రంథమునకు సంబంధించినకాలము, కర్త యనుసరించిన గ్రంథములు మొదలగునవి. వానినిఁ గూర్చియే లభించినంతవఱకు నిచ్చట వ్రాయఁబడుచున్నది.

శైవాచార సంగ్రహమునఁ జేర్కొనఁబడిన గ్రంథములు క్రింద పట్టికగా నీయఁబడినవి.

విషయము	గ్రంథము	ఆ.ప.సం.
1. భస్మధారణము	జాబాలోపనిషత్తు	1—26
2. భస్మోత్పత్తి	శైవపురాణము	
3. ,,	వాయవీయసంహిత	1—32
4. భూతిస్నానము	కామికాగమము	1—84
5. ,,	క్రియాసారము	1—41
6 స్నానభేదములు	వాశిష్ఠము	1—45
7. స్నాన తారతమ్యము	శివధర్మోత్తరము	1—47
8. భస్మస్నానఫలము	లైంగము	1—54
9. స్నాననామములు	లోకోత్తరము	1—47
10. ,,	శివధర్మోత్తరము	,,
11. ,,	భీమాగమోత్తరము	1—58
12. ,,	లింగపురాణము	1—60
13. ,,	స్కాందపురాణము	,,
14. స్నానార్చనజపము	గరుడపురాణము	,,
15. త్రిపుండ్రధారణ	వాశిష్ఠము లైంగము	,,
16. భస్మస్నాయికి నమస్కారఫలము	స్కాందము	1—66
17. రుద్రాక్షజననము	,,	1—71
18. రుద్రాక్షధారణ	విద్యాగమము	1—69
19. రుద్రాక్షధారణ	స్కాందపురాణము	1—76
20. రుద్రాక్షగాలి	గరుడపురాణము	1—74
21. రుద్రాక్ష ప్రత్యామ్నాయములు	వామనపురాణము	1—78
22. గంధాష్టకము	శారదాతిలకము	1—93
23. గంధాష్టక సమర్పణఫలము	క్రియాసారము	1—94
24. పూజాఫలము	లింగపురాణము	2—12
25. పుష్పవిధములు	కాలోత్తరము	2—21

26. పుష్పతారతమ్యము	మార్కండేయ పురాణము	2—26
27. పుష్పవైవిధ్యము	స్కాందము	2—27
28. పుష్పతారతమ్యము	శివధర్మోత్తరము	2—29
29. పూజానర్హకుసుమములు	లింగపురాణము	2—45
30. ,,	శైవపురాణము	2—48
31. ప్రత్యేక పుష్పజాతులు	లింగపురాణము	2—54
32. వివిధ కుసుమపూజావిశేషము	స్కాందము	2—75
33. ,,	ధర్మోత్తరము	2—27
34. ,,	క్రియాసారము	2—80
35. ,,	స్కాందము	2—84
36. పత్రములు	క్రియాసారము	2—85
37. ధూపము	,,	2—210
38. పంచాక్షరి	వాయవీయము	2—180
39. నైవేద్యము, పాత్రలు నివేదించు క్రమము	వీరతంత్రము	3—2
40. తాంబూల సమర్పణ	క్రియాసారము	3—24
41. నైవేద్యగ్రహణార్హానర్హతలు	శైవసంహిత	3—42
42. శివైకాయత్త చిత్తులకుఁగల్గుసిద్ధులు	సిద్ధాంతశిఖామణి	
43. ,,	స్తోత్రార్ణవము	
44. ,,	శివధర్మోత్తరము	
45. ,,	వాశిష్ఠము	
46. ,,	భగవద్గీత	
47. ,,	శైవపారాశరము	3—64
48. భక్తి మహేశ్వర ప్రసాద స్థలములలో సేవ్యసేవక భావములు	వాశిష్ఠము	3—80
49. ,,	లింగపురాణము	3—71
50. ,,	భగవద్గీత	
51. ,,	స్తోత్రార్ణవము	
52. ,,	శివధర్మోత్తరము	
53. ప్రాణలింగి లక్షణములు	వాశిష్ఠము	
54. ,,	తత్త్వసారము	
55. ,,	స్కాందము	
56. ,,	భీమసూత్రము	3—90
57. శరణుల లక్షణము	వాశిష్ఠము	
58. ,,	కూర్మపురాణము	
69. ,,	వాతూలతంత్రము	
70. ,,	స్కాందపురాణము	3—90

61. నైవేద్యపాత్రలో భోజనాది కృత్యములు సేయుట తత్ఫలములు	శివాద్వైతము	
62. ,,	భగవద్గీత	
63. ,,	వాశిష్ఠము	
64. ,,	స్కాందము	
65. ,,	రుద్రయామిళము	8—99
66. మంత్రము తదుపదేశ విధానములు	సిద్ధాంత శేఖరము	
,,	శివధర్మోత్తరము	
,,	వాశిష్ఠము	3—114

పయిని నిరూపింపఁబడిన గ్రంథములనుండి విషయము లెంతవఱకనుసరింపఁబడినవో తెలియుటకు సంస్కృత గ్రంథములనుండి యీ క్రింద నుదాహరణము లొసంగఁబడుచున్నవి.

1. విభూతే రుత్పత్తిక్రమః :— జాబాలోపనిషత్తు ప్రథమ బ్రాహ్మణము.
ఓం తథేతి । సద్యోజాతాత్ పృథివీ । తస్యాస్స్యాన్నివృత్తిః ।
తస్యాః కపిలవర్ణా నందా । తద్గోమయేన విభూతిర్జాతా ।
వామదేవాదుదకమ్ । తస్మాత్ ప్రతిష్ఠా । తస్యాః కృష్ణవర్ణాభద్రా ।
తద్గోమయేన భసితం జాతం ।
అఘోరాద్వహ్నిః । తస్మాద్విద్యా । తస్యారక్తవర్ణా సురభిః ।
తద్గోమయేన భస్మజాతమ్ ।
తత్పురుషాద్వాయుః । తస్మాచ్ఛాంతిః । తస్యాశ్శ్వేతవర్ణా సుశీలా
తస్యాః గోమయేన క్షారంజాతం ।
ఈశానాదాకాశం । తస్మాచ్ఛాంత్యతీతా । తస్యాశ్చిత్రవర్ణా
సుమనా । తద్గోమయేన రక్షాజాతా ।
విభూతిర్భసితం భస్మక్షారం రక్షేతి భస్మనో భవంతి
పంచ నామాని । పంచభిర్నామభిర్భృశ మైశ్వర్యకారణా
ద్భూతిః । భస్మ సర్వాఘభక్షణాత్ । భాసనాద్భసితం ।
క్షారణాదాపదాం క్షారం । భూతప్రేత పిశాచ బ్రహ్మ
రాక్షసాపస్మార భవభీతిభ్యోభి రక్షణాద్రక్షేతి ।

శై వా. సం. అ. 1. పద్య 26_31

2. విభూతే రుత్పత్తిక్రమః :—బృహజ్జాబాలోపనిషత్తు తృతీయ బ్రాహ్మణము.
వికలాంగా మున్మత్తాం మహోఖిలా మశివాది చిహ్నాన్వితాం పునర్ధేనుం
కృశాంగాం వత్సహీనా మశాంతా మదుగ్ధదోహినీం నిరింద్రియాం జగ్ధ
తృణాం కేశ చేలాస్థిభక్షిణీం సంధినీం నవప్రసూతాం రోగార్తాం గాం

విహాయ ప్రశస్త గోమయ మాహరేద్గోమయం శుసాస్థం గ్రాహ్యం। శుభే స్థానేవా పతిత మపరిత్యజ్యా తదూర్ధ్వం మర్దయేద్గ్యేన। గోమయ గ్రహణం కపిలా వా ధవళా వా అలాభే తదన్యా గౌః స్యాద్దోష వర్జితా. కపిలా గోభస్మోక్తమ్। లబ్ధ గోభస్మనా చేదన్య గోక్షారం యత్రకాపి స్థితం యత్తు న హి ధార్యం సంస్కార రహితం ధార్యం।

శైవా. సం. అ. 1. పద్య. 88.

3. చతుర్విధ భస్మకల్పనమ్ :—

అథ చతుర్విధం భస్మకల్పమ్। ప్రథమ మనుకల్పమ్।
ద్వితీయ మపకల్పమ్। ఉపోపకల్పమ్ తృతీయమ్। అకల్పం చతుర్థమ్॥
అగ్నిహోత్ర సముద్భూతం విరజానల మనుకల్పమ్। వనే శుష్కం శకృత్ సంగృహ్య కల్పోక్తవిధినా కల్పిత ముపకల్పం స్యాత్। అరణ్యే శుష్క గోమయం చూర్ణీకృత్యాను సంగృహ్య గోమూత్రైః పిండీకృత్య కల్పోక్త విధినా కల్పిత ముపోపకల్పమ్। శివాలయస్థ మకల్పం శతకల్పంచ। ఇత్థం చతుర్విధం భస్మ సర్వపాపం నికృంతయేత్ మోక్షం దదాతీతి భగవాన్ కాలాగ్ని రుద్రః॥

శైవా. సం. 1. అ. ప. 86, 87.

ఇందలి విషయమునకును మన గ్రంథకర్త వ్రాసినదానికిని గొన్ని విధములలో భేదము గలదు. శైవాచార సంగ్రహ కృతికంటె నవీనమై అనంగా శక. సం. 1681 సర్వధారినామసంవత్సరమున కెళది బసవరాజుచే రచింపంబడిన శివతత్త్వ రత్నాకరమున నీ విషయ మిట్లు తెలుపంబడినది.

“కల్ప్యం తద్భస్మ విజ్ఞేయ మనుకల్పం తథోచ్యతే। శుష్కం వనగతం యత్తు గోమయం చూర్ణితం తథా।నిర్దగ్ధ మనుకల్పాఖ్య మపాకాది గతంచయత్। వస్త్రేణోద్గాలితం భస్మ గోమూత్రైబద్ధ పిండితమ్। దగ్ధం ప్రాగుక్తవిధినాభవేద్భస్మోపకల్పకమ్। అన్యైర్యరాపాదితం భస్మహ్యకల్ప మితి కల్పితమ్.

శివ. త. ర. 8. కల్లోలము. 5. పటలము శ్లో. 54-57.

4. నారాయణ సంహితాంతర్భూత విభూతిధారణ విధిః :—

కపిలాయాః శకృత్ స్వచ్ఛం గృహీత్వా గగనే పతత్
నక్లిన్నం నాపి మలినం నదుర్గంధం నచోషితం
ఉపర్యధః పరిత్యజ్య గృహ్ణీయా త్పతితం యది
పిండీకృత్య శివాగ్నౌ యదా తత్ క్షిపేన్మూలమంత్రతః।
ఆదాయ వాససాచ్ఛాద్య భస్మాధానే వినిక్షిపేత్
తైజసం దారవం చాపి మృణ్మయం చేలమేవ చ।
అనడ్వా శోభనం శుద్ధం భస్మాధారం ప్రకల్పయేత్॥
క్షామే చైవాతిశుద్ధేవా ధనవద్భస్మ నిక్షిపేత్।
ప్రస్థితో భస్మ గృహ్ణీయాత్ స్వయం చానుచరోపివా।

నచాయుక్తకరే దద్యాత్ నచాశుచి తలే క్షిపేత్ ।
న సంస్పృశేత్తు నీచాంగైః నక్షిపే న్నచలంఘయేత్ ॥
తస్మాద్భసిత మాదాయ నియంత్రిత మంత్రితమ్ ।
విభూతి ధారణవిధిః శ్రుతిప్రోక్తో మయేరితః ॥

శైవా. సం. 1. అ. 86 శ్లో

5. ప్రాణానాయమ్య సంకల్ప్య భస్మస్నానం సమాచరేత్
ఆదాయ భసితం శుద్ధమగ్నిహోత్ర సముద్భవమ్,
శకలీకృత్య తద్భస్మ విరజానలజం తువా ।
అగ్నిరిత్యాదిభిర్మంత్రైః షడ్భిరాథర్వణైః క్రమాత్
విమృజ్యాంగాని మూర్ధాది చరణాంతంచ తైస్స్పృశేత్.
వక్ష్యమాణ క్రమేణైవ సముద్ధూళ్యచ భస్మనా
ఈశానేనతు మంత్రేణ స్వమూర్ధ్ని వినిక్షిపేత్
తత ఆదాయ తద్భస్మ ముఖే తత్పురుషేణతు
అఘోరాఖ్యేన హృదయే గుహ్యేవామాహ్వయేనచ
సద్యోజాతాభిధానేన భస్మ పాదద్వయే క్షిపేత్
సర్వాంగం ప్రణవేనైవ మంత్రేణోద్ధూళనం తతః.

శైవా. సం. 1. అ. 48. శ్లో.

6. ఏత దాగ్నేయకం స్నానమురితం పరమర్షిభిః ।
సర్వకర్మ సమృద్ధ్యర్థం కుర్యాదాదౌ యథావిధి ॥
భస్మస్నానం మహాపుణ్యం సర్వసౌఖ్యకరం పరం ।
ఆయుష్యం బలమారోగ్యం శ్రీర్యశః పుష్టివర్ధనం ॥
రక్షార్థం మంగళార్థంచ సర్వసంపత్సమృద్ధయే ।
భస్మదిగ్ధ మనుష్యాణాం మహామారీ భయంనచ ॥
జ్వరరక్షః పిశాచాశ్చ పూతనా స్కందగుల్మకాః ।
భగంధరాణి సర్వాణి చాశీతిర్వాతరోగకాః
చతుష్షష్టిః పైత్యరోగాః శ్లేష్మాస్సప్తతిపంచకాః ।
వ్యాఘ్రచోర భయంనైవా హ్యన్యే దుష్టగ్రహా అపి ॥
భస్మస్నానేన నశ్యంతి సింహేనేవ యథాగజాః
యోగీ సర్వాంగకస్నాన మాపాద తలమస్తకం ।
త్రిసంధ్య మాచరన్నిత్య మాశుయోగమవాప్నుయాత్ ॥
భస్మస్నానేన పురుషః కులస్యోద్ధారకో భవేత్ ।
భస్మస్నానం జలస్నానా ద్దశసంఖ్యేయ గుణాన్వితం ॥
సర్వతీర్థేషు యత్పుణ్యం సర్వతీర్థేషు యత్ఫలం ।
తత్ఫలం లభతేసర్వం భస్మస్నానాన్న సంశయః ॥
మహాపాతక యుక్తోవా యుక్తోవాప్యుపపాతకైః ।
భస్మస్నానేన తత్సర్వం దహత్యగ్నిరివేంధనం ॥

భస్మస్నానా చ్ఛిరంస్నానం పవిత్రం నైవ విద్యతే।
ఏవముక్తం శివేనాదౌ తదాస్నాతః స్వయంశివః॥
తదాప్రభృతి బ్రహ్మాద్యాః మునయశ్చ శివార్థినః।
సర్వకర్మసు యత్నేన భస్మస్నానం ప్రచక్రిరే॥
తస్మాదేత చ్ఛిరస్నాన మాగ్నేయం యస్సమాచరేత్
అనేనైవ శరీరేణ స హి రుద్రోన సంశయః॥
అభక్ష్య భక్షణం యేషాం భస్మధారణపూర్వకం।
తేషాం తద్భక్ష్యమేకంస్యా న్మనే నాత్ర విచారణా॥
యస్స్నాతి భస్మనా నిత్యం జలే స్నాత్వా తతఃపరం।
బ్రహ్మచారీ గృహస్థోవా వానప్రస్థోథవాదరాత్॥
సర్వపాప వినిర్ముక్తస్సయాతి పరమాంగతిం॥
ఆగ్నేయ భస్మస్నానం యతీనాంచ విశిష్యతే।
ఆర్ద్రిస్నానాద్వరం భస్మస్నాన మార్ద్రిమథోధ్రువః॥
ఆర్ద్రింతు ప్రకృతిం విద్యాత్ ప్రకృతిం బంధనం విదుః
ప్రకృతేస్తు ప్రహాణాయ భస్మనా స్నానమిష్యతే।
భస్మనా సదృశంబ్రహ్మ స్నానస్త్రిలోకత్రయేష్వపి।
రక్షార్థం మంగళార్థంచ పవిత్రార్థం పురానురైః॥
భస్మదృష్ట్వా మునేపూర్వం దత్తం దేవ్యై ప్రియేణ తు
తస్మాదేత చ్ఛిరస్నానా దాగ్నేయం యస్సమాచరేత్।
భవపాశ వినిర్ముక్తః శివలోకే మహీయతే॥

శైవా. సం. 1. అ. 42-66. ప.

7. రుద్రాక్షజాబాలోపనిషత్తు–రుద్రాక్షోత్పత్తి:—

తం హోవాచ భగవాన్ కాలాగ్నిరుద్రః. త్రిపురవధార్థ
మహం నిమీళితాక్షోభవమ్। తేభ్యో జలబిందవో
భూమౌ పతితాస్తే రుద్రాక్షాజాతాః। సర్వానుగ్రహార్థాయ
తేషాం నామోచ్చారణమాత్రేణ దశగోప్రదాన ఫలం దర్శన
స్పర్శనాభ్యాం ద్విగుణఫల మత ఊర్ధ్వం వక్తుం నశక్నోమి।

దివ్యవర్ష సహస్రాణి చక్షురున్మీలితంమయా
భూమావక్షి పుటాభ్యాంతు పతితా జలబిందవః।
తత్రాశ్రు బిందవోజాతా మహారుద్రాక్షవృక్షకాః
స్థావరత్వ మనుప్రాప్య భక్తానుగ్రహ కారణాత్॥

శైవా. 1. అ. 68. ప.

8. శారదాతిలకము 4-వ పటలము శ్లో. 99 మొదలు.

అభ్యర్చ్య దేవం గంధాద్యై రంగాదీన్ పూజయేత్తతః
గంధశ్చందన కర్పూర కాలాగురుభి రీరితః।
కమలే కరవీరే ద్వే కుముదే తులసీద్వయం

జాతీద్వయం కేతకీద్వే కల్హారం చంపకోత్పలే
కుంద మందారపున్నాగ పాటలా నాగపంచకమ్

ఆరగ్వధం కర్ణికారం పారంతే నవమల్లికా।
సౌగంధికం సకోరంటం పాలశాశోక మల్లికాః

ధత్తూరం సర్జకంబిల్వ మర్జునం మునిపత్రకమ్।
అన్యాన్యపి సుగంధీని పత్రపుష్పాణి దేశికైః॥

ఉపదిష్టాని పూజాయాం మాదీత విచక్షణః
మలినం భూమి సంస్పృష్టం కృమికేశాదిదూషితం।

అంగస్పృష్టం సమాఘ్రాతం త్యజేత్పర్యుషితం గురుం।
దేవస్య మస్తకం కుర్యాత్ కుసుమోపహితంసదా।

పూజాకాలే దేవతాయా నోపరి భ్రామయేత్కరం॥
అగురూశీర గుగ్గులు శర్కరా మధుచందనైః

ధూపయేదాజ్య సమ్మిశ్రైః నీచైర్దేవస్యదేశికైః॥
వర్త్యా కర్పూర గర్భిణ్యా సర్పిషా తిలజేనవా I-107

సర్వతంత్ర స్వతంత్ర ఆచార్య శ్రీలక్ష్మణదేశికేంద్ర విరచితమ్ సర్వశాస్త్ర పారంగత శ్రీమద్రాఘవభట్ట విరచిత పదార్థాదర్శనామక టీకాసహితమ్. బనారస్ ముద్రితము సంవత్. 1958 (విక్రమ. శక) (రాజరాజేశ్వరీ ముద్రాలయమ్.)

9. అక్షమాలికోపనిషత్తు :—

ప్రవాళ మౌక్తిక స్ఫటిక శంఖ రజతాష్టాపద చందన పుత్రజీవికాబ్జ రుద్రాక్షా ఇతి ఆదిక్షాంతర మూర్తి సంవిధానానుభావాః.

శైవా. సం. II అ. 130-18. ప

10. భక్తలక్షణమ్ కూర్మపురాణే ఉత్తరభాగే॥ అధ్యాయః :—

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ
నిర్మమో నిరహంకారో యో మద్భక్తస్సమేప్రియః।
యస్మాన్నోద్విజతేలోకో లోకాన్నోద్విజతేచయః
హర్షామర్ష భయోద్వేగైర్ముక్తోయస్సహి మేప్రియః।
అనపేక్షశ్శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథః
సర్వారంభ పరిత్యాగీ భక్తిమాన్ యస్సమేప్రియః॥
తుల్యనిందా స్తుతిర్మౌనీ సంతుష్టో యేనకేనచిత్
అనికేత స్థిరమతి ర్మద్భక్తో మాముపైష్యతి।
సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మత్పరాయణః
మత్ప్రసాదా దవాప్నోతి శాశ్వతం పరమం పదం॥
చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః
నిరాశో నిర్మమో భూత్వా మామేకం శరణంవ్రజేత్।

త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః
కర్మణ్యభి ప్రవృత్తోపి నైవ తేన నిబధ్యతే।
నిరాశీ యతచిత్తాత్మా త్యక్త సర్వపరిగ్రహః
శారీరం కేవలంకర్మ కుర్వన్నాప్నోతి మత్పదమ్.

శై. వా. సం. III—౯౦-౯౯. ప.

మాదిరిమాత్రముగా పయి నొసంగఁబడిన యాయా గ్రంథోద్ధృత భాగములను బరిశీలించినచో శైవాచార సంగ్రహకర్త మిక్కిలి పరిశ్రమ మొనరించి భక్తిశ్రద్ధలతో శ్రుతి స్మృతి పురాణాది సమ్మతమైన విషయములను సంగ్రహించి యాంధ్రీకరించె నని స్పష్టముగాఁ దెలియుచున్నది.

గ్రంథరచనా కాలము

ఈ విషయము నిర్ణయించుటకు రెండు మార్గములు గలవు. కవి ప్రథమాశ్వాసమున ౯-వ పద్యములో "పరాశరముని గోత్రజు - అహోబల మంత్రీంద్రుని నందను తిమ్మనార్యు" అని చెప్పికొని యున్నాఁడు. ఆశ్వాసాంత గద్యములయందును "శ్రీమదహోబలామాత్యపుత్ర సకలవిద్యావిధాన తిరుమలనాథాభిధాన ప్రణీతంబు" అని యున్నది. "పరాశరగోత్రజు నన్నుఁ గుంటముక్కల నిలయున్" అని 1-వ ఆ. ౮-వ. పద్యములోఁ జెప్పుటవలన నీతఁడు కుంటముక్కల వాస్తవ్యుడని యూహింపవచ్చును. నా మిత్రులు శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు "శివాగమముల ననుసరించి తెలుఁగున శివపూజావిధానాదికము దెల్పు నీ కృతి కుంటముక్కల తిరుమలనాథకవి విరచితము" అని భారతి రజతోత్సవ సంచికలో వ్రాసి యున్నారు. "కుంటముక్కల నిలయున్ అని యుండుటచేఁ గాఁబోలు నీ కవి యింటిపేరు కుంటముక్కలవారని యూహించియుందురు. దీని కింకొక యాధారము కూడ నున్నది. తిమ్మకవి "పరాశరముని గోత్రజునన్ను గుంటముక్కల నిలయున్" అని పరాశరమునిగోత్రజుఁడనని చెప్పికొనుటచేతను, కోకోక్కకకృతిపతి యయిన కుంటముక్కల మల్లమంత్రి "ముని పరాశరిగోత్ర ముఖ్యాత్ముఁడు" అని వ్రాయుట వలన కుంటముక్కలవారిది పరాశరగోత్రము అని నిశ్చయముగాఁ దెలియుటచేతను, తిమ్మకవి యింటిపేరు కుంటముక్కలవారని యూహించుట కవకాశము చాలఁ గలదు. కుంటముక్కల గ్రామ వాస్తవ్యుఁడో లేక కుంటముక్కల అనునది యింటి పేరో రెండునో అయియుండుననుట సిద్ధాంతము.

కవి తన తండ్రిపేరు అహోబల మంత్రీంద్రుఁడని చెప్పికొనియున్నాఁడు. ఈ యహోబలమంత్రీంద్రుఁ డెవ్వఁడు అను ప్రశ్న బయలుదేరుచున్నది. వీరశైవ వాఙ్మయమును గూర్చిన పై భారతి వ్యాసములో శ్రీ వేంకటరావుగారు "కుంటముక్కల తిమ్మకవి కోకోక్కకమునకుఁ గృతిపతియగు భైరవమంత్రి యన్నయగు ఔబళమంత్రి కుమారుఁడు" అని వ్రాసియున్నారు. కోకోక్కక కృతికర్త శ్రీవత్స గోత్ర సంభవుఁడైన కూచనమంత్రి కుమారుఁడగు ఎఱ్ఱన. ఇతఁడు వ్రాసిన గ్రంథములలో కోకోక్కకము కుంటముక్కల మల్లయమంత్రి కంకిత మీయఁబడినది. సకలనీతి కథా

నిధానము పై మల్లయమంత్రి యన్నయగు గంగనామాత్యుని కుమారుఁడు చిన్న భైరవ మంత్రి ప్రేరణమున తిరుమల వెంకటేశ్వరస్వామికిఁ గృతియీయఁబడినది. మల్లయ మంత్రి వినుకొండకును చినభైరవమంత్రి కొండపల్లికిని ప్రభువులు. మల్లయమంత్రి అజమాఖానువలన గౌరవబిరుదము పడసినవాఁడు. పై విషయము లీ క్రిందికృత్యాది పద్యములవలనఁ దెలియనగును.

సీ. హరిపదధ్యాన తత్పరుఁడు చండల మహా
లక్ష్మీ ప్రసాదైక లబ్ధవరుఁడు,
రహి గజపతిమహా రాయలిచ్చిన సమం
చితమహా పాత్ర ప్రసిద్ధయశుఁడు
అజమాఖాన రాయనిచేత నొడయఁడై
వినుకొండ దుర్గమేలిన ఘనుండు
కృతివన నిక్షేప పృథుకటాకాలయ
తనయాది సప్తసంతాన ఘనుఁడు

గీ. ముని పరాశరగోత్ర సంజనితుఁ డార్య
సేవ్య తిరువేంగళాచార్య శిష్యుఁ డనఘు
మంత్రి పెరుమాళ్ల కొమ్మయ మనుమఁ డోబ
మంత్రి తెలగయ భైరవ మల్లమంత్రి.

ఆంధ్రకవుల చరిత్రము. వాల్యూము II పుట. 155.

సీ. మునిపరాశరగోత్ర ముఖ్యాత్ముఁడగు గుంచి
పల్లి పెర్మాళ్రాజు భాగ్యమూర్తి
ఆ పెరుమాళ్రాజు కాత్మజుండై యొప్పు
గురుధైర్య నగరాజు కొమ్మరాజు
కొమ్మయమంత్రికిఁ గూర్మినందనుఁడయ్యె
మనుమయామాత్యుఁ డమాత్యహేళి
ఆమనుమయ్యకు నవతరించెను వేడ్కఁ
గొండూరి యోబళ కోవిదుండు

తే. పొసఁగ నోబళమంత్రికిఁ బుత్రుఁడయ్యె
దెలుఁగయామాత్యుఁ డష్ట దిగ్గీతకీర్తి
యట్టి తెలుఁగయ్యకునుబుట్టె ననయశుఁడు
భైరవామాత్యుఁ డరిమంత్రి భంజనుండు.

తే. ఔబళుఁడు తోడఁబుట్టిన యన్నగాఁగ
మంత్రి గోపయ సింగయామాత్యవరులు
తమ్ములుగ రూపకీర్తి ప్రతాపములను
బ్రబలె నిలఁ గుంటముక్కల భైరవుండు.

ఆ॥ అట్టి బయ్యమంత్రి కనుకూల సౌభాగ్య
గరిమ గలిగి పత్నియగుచుఁ దనరి
యక్కమాంబ తనయు లగు నలువురుఁ గాన
గుణ సముద్రులనుచు......బొగడ.

క. వారిప్వానిన గంగను
ధీరుఁడు పెదమల్లయయును దీప్తయశశ్శ్రీ
ధారుఁడు మల్లామాత్యుఁడు
భైరయ్యయు ననఁగ నిఖిల భాగ్యోన్నతులై.

వ. వారిలోన.

సీ. మహమందు సురతాని మన్నింపనోడయఁడై
లీలతో దుర్గంబు లేపినాఁడు
గజపతిరాయల కరుణచే బెహదామ
హూ పాత్ర విభవంబు లందినాఁడు
కర్ణాటభూపతి కప్పంబువెట్టంగ
నయమతి రాజ్యంబు గడపినాఁడు
మహిమతో నిట్టి సామంతరాయల రాజ్య
భార ధౌరేయుఁడై ప్రబలినాఁడు

తే. సన్నుతావాస జగదంబ చందలాంబ
తనకు నిలువేల్పుగా భువిఁ దనరినాఁడు
మంత్రి మాత్రుండె నీతి నిర్మాణదేవ
మంత్రి యాకుంటముక్కల మల్లమంత్రి.

తంజావూరు సరస్వతీమహాలు తెలుఁగు గ్రంథముల కేటలాగు 341-342 పు.
సకల నీతికథా నిధానములోని కృతిపద్యములయందు

క. ఇటువంటి కొండపల్లీ
పుటభేదన మంత్రిమకుట......

కుంటముక్ల పిన్నభైరవుఁడొప్పున్." అనియును)

"మాపిన తండ్రైన మల్లమంత్రికినిఁ గొ
క్కోకంబు చెప్పిన కోవిదుఁడవు"
అనియుఁ బేర్కొనఁబడినది. మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము
కేటలాగు. వాల్యము III పుట 1123-24

పై పద్యములనుబట్టి కుంటముక్కలవారి వంశములో ఇరువురు పోబళులు ఉన్నారని తెలియుచున్నది. కొక్కోక కృతిపతియగు మల్లయమంత్రి తాత పోబళ

మంత్రి; అతని కొక్కఁడే కుమారుఁడు (తెలుంగయామాత్యుఁడు) పేర్కొనఁబడెను. మల్లయమంత్రి పెదతండ్రియయిన పొంళుని కుమారులనుగూర్చి యేమియుఁ జెప్పఁబడలేదు. మన కృతికర్తయయిన తిమ్మయామాత్యుఁ డీ యహోబలుని కుమారుఁడయి యుండవచ్చునేమో యను అనుమానమున కవకాశమున్నది. అట్లయినచో అన్నదమ్ముల పిల్లలైన మల్లయమంత్రియు తిమ్మమంత్రియు నించుమించుగ సమకాలికులే యయి యుండవచ్చును.

మల్లయమంత్రి కాలమును నిర్ణయించుటకుఁగల యాధారములు 1. అజఁదమాఖానునిచే గౌరవింపఁబడెననుట. 2. గజపతి మహారాయలచేత మహాపాత్ర బిరుదములందుట. 3. మహమ్మదు సురతానిచే మన్నింపఁబడుట.

ఆజమఖాను ఓరుగంటిలో (వరంగలు) మహమ్మదు బహమనియొక్క అధికారము క్రింద, 1477 క్రీ. శ. (సమీపమున లేక కొంచెము వెనుక) అనఁగా 1399 శక సం. పాలించినట్లు తెలియుచున్నది 1.

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా మతుకుమల్లి గ్రామములో శ. సం. 1406 క్రోధి కార్తికశుద్ధ పూర్ణిమనాఁడు చంద్రగ్రహణ సమయమున మతుకుమల్లిగ్రామము సామంతరాయ మహాపాత్రుఁడైన ఆజమామాఖానునిచే దానముచేయఁబడినట్లు ఒక శాసనము వ్రాయఁబడినది. 2

ఈ కాలము పురుషోత్తమ గజపతి పాలించిన కాలముగాఁ దెలియుచున్నది. పురుషోత్తమ గజపతి 1470 క్రీ. శ. (శ. 1392) లో రాజ్యమునకు వచ్చినట్లు ఒరిస్సాదేశ చరిత్రను (ఆర్. డి. బెనర్జి కృతము 1-303) బట్టి తెలియుచున్నది.

మహమ్మదు సురతానియను పద్యములో చెప్పఁబడిన యతఁడు మూడవ మహమ్మదుషా యనునతఁడు, ఈతఁడు క్రీ. శ. 1470 లో కొండపల్లి కొండవీడు మొదలైన ప్రదేశములను జయించినట్లు కృష్ణస్వామి అయ్యంగారు వ్రాయుచున్నారు. పై పద్యములలోని ముగ్గురి కాలమును పరిశీలింపఁగా నిస్సంశయముగా మన మల్లయమంత్రి క్రీ. శ. 1470 ప్రాంతమున వినుకొండను పాలించినట్లు నిశ్చయమగుచున్నది.

శైవాచార సంగ్రహకృతికర్త తిరుమలనాథకవి కొక్క కృతిపతి మల్లమంత్రికి అన్నకొడుకే అయియుండిన పక్షమున క్రీ. శ. 1480 లేక శ. సం. 1402 ప్రాంతములో నుండి యుండును.

కృతిభర్తనుబట్టి నిర్ణయింపనయిన కాలము

కృతిభర్త పిల్లలమఱ్ఱి గన్నయామాత్యుఁడు. ఈతఁడు గన్న సైన్యపతి పౌత్రుఁడును, విస్సనామాత్యపుత్రుఁడును నయియున్నాడు. ఈ కృతిభర్త వీరభద్రునకు

1. Historical Inscriptions of South India P. 228.
2. E. R. Madras Circle 1935-36 No. 226

హితుఁడు. ఈ వీరభద్రుఁడు వారాణసీ సిద్ధభిక్షావృత్తి యతినాథుని కుమారుఁడైన గేమయ ప్రభుని సుతుఁడు. (శై. వా. సం. ఆ 1. ప. 4.) కృతిభర్తయు వారాణసీ సిద్ధభిక్షావృత్తి పౌత్రుఁడును మిత్రులు. ఈసిద్ధభిక్షావృత్తి కాలము విమర్శించి తెలిసికొనవలసియున్నది.

సీ. అఖిల జగత్కర్తయగు నుమాభర్తకు
శ్రీనగాధిపునకు సిద్ధలింగ
తనునకు మల్లికార్జున మహాదేవున
కపరావతారమై యఖిలదిశలఁ
జెలఁగిన వాఁడు.

తిమ్మకవి వ్రాసిన యీకృత్యాది వాక్యమునుఁబట్టి యీతఁడు శ్రీశైలమునందలి శివయోగివర్యుఁడని తెలియుచున్నది.

సిద్ధభిక్షావృత్తి

ఆంధ్రదేశమున కాకతీయ ప్రభువుల కాలము నుండియు శైవమతావలంబులైన గురువులు మఠాధిపతులయి గొప్పకీర్తితోను అధికారముతోను నుండినట్లు తెలియుచున్నది. మదరాసు శాసనపరిశోధనాలయమువారి రిపోర్టులలో పంచమఠముల వారి స్థానములు శ్రీశైలమునందున్నట్లును, వారిలో వీరశైవసిద్ధభిక్షావృత్తి మఠము చాల ప్రధానమైనట్లును వ్రాయుచున్నారు 3.

శ. స. 1825 (ఎ.డి. 1915, నెం. 86 శాసనములో గణమఠము, అరసమఠము ఏడమఠము అనునవి పేర్కొనఁబడినవి. మఱియొక శాసనములో (ఎ.డి. 1922 శా. నెం. 769 లో), భృంగిమఠము పేర్కొనఁబడినది. గోళగిరిమఠము మహాప్రసిద్ధమైనట్లును, దాని యధిపతి "శ్రీ విశ్వేశ్వరదేశికః గణపతిక్ష్మాపాల దీక్షాగురుః । కృత్వా .... శ్రీ గోలకిమఠము దారచిత్తః" శ. సం. 1168) "త్రిభువన విదిత త్రిలక్ష గ్రామ గోళగిరి మఠమహాచార్య సామ్రాజ్యపట్టభద్ర". (శ. సం. 1174) త్రిలక్ష గ్రామ గోళగిరి మహామఠ శైవసామ్రాజ్య పట్టభద్ర శ్రీమద్రాజగురు." శ.సం. 1185) అనియు దక్షిణహిందూదేశ శాసనములు వాల్యుము X లో నెం. 838, 840, 876, 395, 400 నెంబర్ల శాసనములఁబట్టి తెలియుచున్నది. 1936—37 వ సం. ఎ. డి. పుట 66 నుబట్టి యీవిశ్వేశ్వరుఁడు శ. సం. 1165 నుండి 1193 వఱకును పాలించినట్లును, కులక్రమాగతముగా వీరి కధికారము సంక్రమించినట్లును దెలియుచున్నది.

పై దానినిబట్టి సిద్ధమైనదేమనఁగా శైవగురువులు రాజతుల్యులై గొప్ప యధికారములు గలిగి కులక్రమాగతముగా ఆంధ్రదేశములోని మఠములను పాలించిన విషయము.

---

3. E. R. Madras 1915 Page 72

The Jangams had five of their important Monasteries and pontifical seats on the hill, the most prominent of which was apparently the Veerasaiva Siddha Bhiksha Vrithi Matha often mentioned in the Inscriptions.

ప్రకృతము సిద్ధభిక్షావృత్తిమఠమును అట్టిదియే యై యుండనోపు. కాని శాసనములో సిద్ధభిక్షావృత్తి ప్రశంస వచ్చినను, ఆయన దొక మఠముగా పేర్కొనఁబడినట్లు కనుపించలేదు.

ఈ సిద్ధభిక్షావృత్తిని పేర్కొను శాసనములు 14 నేను గుర్తించితిని. ఇంతియగాక శాంతభిక్షావృత్తి యతినాథుని గూర్చి వాఙ్మయములో మూఁడు గ్రంథములలోఁ గలదు. శాసనములలోఁ గొన్నియెడల అజాతిసిద్ధభిక్షావృత్తి అయ్యవారు అని పేర్కొనఁబడుచు వచ్చినది. ఈ మూఁడు పేర్లను వీరిని గూర్చిన ప్రశంసయుఁ గ్రింద నొసంగఁబడుచున్నది.

I శాంత భిక్షావృత్తి :

(1) శ్రీనాథునిచే రచియింపఁబడినట్లు తెలియఁబడుచున్న శివరాత్రి మాహాత్మ్యమునందు, "శ్రీ శాంతభిక్షావృత్తి యతీశ్వరుఁడు శివకథా విధానంబులఁ బ్రొద్దుపుచ్చుచుఁ దనమూల భృత్యుఁడగు పువ్వులమున్మ దేవయ్యశాంతునిం గనుంగొని" అని వ్రాసియున్నది. శివరాత్రి మాహాత్మ్య రచనాకాలము క్రీ. శ. 1424 శ. సం. 1846) అని వీరేశలింగముగారును, క్రీ. శ. 1440 వ సం. రమని ఆంధ్రకవి తరంగిణికారులును అభిప్రాయపడుచున్నారు.

(2) నవనాథ చరిత్రములో గౌరనమంత్రి ముక్తిశాంతభిక్షావృత్తి రాయ ప్రశంస నీక్రిందికీతి నొనరించెను :

'శ్రీ మహనీయ ప్రసిద్ధి పెంపెసఁగు
శ్రీ మల్లికార్జున శ్రీ మహాలింగ
సర్వలోకోత్తమసామ్రాజ్యభార
నిర్వాహక ప్రౌఢి నిరతకోవిదుఁడు
కహానాంబరధ(?) జైన కోలాహలుండు
మహితబిజ్జలరాయ మానమర్దనుఁడు
సన్నుత శైవదీక్షాగురుండ సమ
సన్నాహ గజపతి సప్తాంగహరు
....
అవిరళయోగవిద్యానిధి యపర
శివమూర్తి సంతతాశ్రితకల్పతరువు
ఘనముక్తిశాంత భిక్షావృత్తిరాయఁ
డనుపమంబైన మహావైభవంబు
దనర..................
శ్రీసముజ్జ్వల రత్నసింహాసనమున
నాసీనుఁడై............మహారాజాధిరాజ"

పదవినిమించిన మహావైభవంబున వెలుంగొందు చుండినట్లు కృత్యాదిని గలదు.

"శ. సం. 1349 (క్రీ. శ. 1427) రామాయణమునకు టీక వ్రాసిన సింగయ మాధవనృపాలునియొద్ద మంత్రిగానున్న పోతరాజు నకు జూడగు నయ్యలామాత్యుని కొడుకగు గౌరన 15 శతాబ్ది పూర్వార్ధమున నుండెననుటకు సందేహములేదు" అని శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు వ్రాసిరి.

"అసమసన్నాహ గజపతి సప్తాంగహరుండు" అని చెప్పబడియుండుటచేత శ. సం. 1382 అనఁగా, సం. 1460 క్రీ. శ. ములో కపిలేంద్ర గజపతిచే శ్రీశైలమున వేయింపఁబడిన ఓఢ్రశాసనమును (ఎ. డి. 1915 సం. నెం. శా.) సంబంధించియుండ వచ్చును.

3. వెలుగోటివారి వంశావళిలో (మదరాసు విశ్వవిద్యాలయ ప్రచురణము)

"శాంతభిక్షావృత్తి జగమెల్ల నెఱుఁగ శ్రీశైలపట్టంబునఁ జాటినాఁడు లీల నొప్పారు మాదయలింగ విభుఁడు" అనియున్నది, పుట. 51

ఈ మాదయలింగఁడు రాజమహేంద్ర రాజ్యముపయిని 1426—1427 (క్రీ. శ.) సంవత్సరములలో దండెత్తెనని శ్రీ నేలటూరి వెంకటరమణయ్యగారు పైగ్రంథము నుపోద్ఘాతములో వ్రాసియున్నారు.

"శాంతభూధవలింగ జనపాలుఁ గొట్టవె రాణమీఱంగఁ గృష్ణరాయలెఱుఁగ" పు. 80. అని గని తిమ్మనాయనిఁగూర్చి యాగ్రంథమందే గలదు. ఈ విషయము 1509—1527 క్రీ. శ. నడుమజరిగియుండవలెనని పై "కృష్ణరాయలెఱుంగ" అను వాక్యముచే నూహింపఁబడినది.

4. శ్రీశైలమునందలి యొకశాసనము :—

(ఎ. రి 1915 నెం. 43)—వి. రంగాచారి. మదరాసు రాజధాని శాసనములు వాల్యుము II నెం. 479 లో వీరశైవ గురువైన శ్రీశాంతభిక్షావృత్తి అయ్యవారి ఆజ్ఞానుసారముగా మల్లికార్జునస్వామివారి పూలతోట కొఱకు చెఱువు, భోగవతీ నది మీఁది కట్ట మరమ్మతు చేయించినట్లు శ.సం. 1499 భావ వైశాఖ బహుళ అమావాస్య శుక్రవారము విజయనగరరాజైన వీరప్రతాప రామరాజదేవయ్య మహారాజు నాజ్ఞ చొప్పున వేయింపఁబడినది. (ఈరాజు మూఁడవ రామరాజని తెలియుచున్నది. ఇది క్రీ.శ. 1576 కాని, 1577 కాని కావలెను. భావ సం.రము క్రీ. శ. 1574—75 అగు చున్నది. తిథిలో తప్పుండవచ్చును.)

పై శాసనములను గ్రంథములనుబట్టి శాంతభిక్షావృత్తినామము క్రీ శ. 1424, 1440, 1460, 1509—29, 1574 సంవత్సరములతో సంబంధించినట్లు తెలియు చున్నది.

భిక్షావృత్తి అయ్యగారి నామమును చేర్కొన్న శాసనములు శ. సం. 1440 మొదలు శ. సం. 1484 (క్రీ. శ. 1518—1562) వఱకును 18 లభించుచున్నవి.

ఎపి. రి.	సం 1915-నెం. 12 ర.	శ.సం. 1410 ఈశ్వర.	సిద్ధభిక్షావృత్తి అయ్యంగారు
,,	,, 1938-నెం. 201 నెం. 202	శ.సం. 1453 ఖర	భిక్షావృత్తి అయ్యంగారు (జైనగిరి వాసస్థానము)
,,	,, 1988-నెం. 316	శ.సం. 1471 సౌమ్య.	సిద్ధభిక్షావృత్తయ్య
,,	,, 1938-నెం. 205	శ.సం. 1472 సాధారణ	,,
,,	,, 1988-నెం. 316	శ.సం. 1474 పరీధావి	సిద్ధభిక్షావృత్తి అయ్యంగారు
,,	,, 1892-నెం. 339 (దక్షిణా IV నెం. 799)	శ.సం. 1474 (?) పరీధావి	,,
,,	,, 1911-నెం. 489	శ.సం. 1474 పరీధావి	,,
	వి. రంగాచారిగారి మదరాసు రాజధాని శాసనములు వా II పుట 945 నెం. 852	శ.సం. 1474 పరీధావి	వీరశైవసిద్ధభిక్షావృత్తి అయ్యవారు
,,	,, 1918-నెం. 202	శ.సం. 1480 కాళయుక్తి	భిక్షావృత్తిఅయ్య
,,	,, 1933-నెం. 379	శ.సం. 1464 (?) శుభకృత్	అజాతివీరశైవ సిద్ధభిక్షావృత్తి అయ్యవారు
,,	,, 1919-నెం. 686	శ.సం. 1484 దుందుభి	,,
,,	,, 1923-నెం. 431	శ.సం. 1484 (?) దుందుభి	,,
,,	,, 1936-నెం. 293	శ.సం. 1484 దుందుభి	,,

పైని పేర్కొనఁబడిన శాసనములందు రెండు పేళ్లు కనఁబడుచున్నవి. 1. సిద్ధభిక్షావృత్తి అయ్యవారు, 2. అజాతి వీరశైవ సిద్ధభిక్షావృత్తి అయ్యవారు. తొలిపేరితో నున్న శాసనములు 1410 మొదలు 1480 శ. సం. వఱకును రెండవ పేరుగలవి 1464 లో నొకటి (సందిగ్ధ కాలముతోను) 1484 లో మూఁడు శాసనములోను గనుపట్టుచున్నవి. కాని వారాణసీ సిద్ధభిక్షావృత్తి అయ్యవారి శాసనమొకటియును గనుపట్టలేదు. నెం. 205 ఏం. 1938, శాసనములో సిద్ధభిక్షావృత్తి అయ్యకు "శ్వేతాంబర తల గొండగండ, బిజ్జల రాయమానమర్దన" యను బిరుదములున్నవి.

శాంతభిక్షావృత్తి, సిద్ధభిక్షావృత్తి, అజాతి వీరశైవ సిద్ధభిక్షావృత్తి అను నీ మువ్వురును భిన్నులా? అభిన్నులా? అను సంశయము తేలవలెను. అభిన్నులనినచో సుమారు శ, స. 1340 నుండి శ. సం. 1484 వఱకును 144 సంవత్సరములు ఒక్క వ్యక్తియే యధికారమున నుండెనని యూహించుటకు వీలులేదు. ఒక యధికార పీఠమునే భిన్నభిన్నవ్యక్తులు వేర్వేరు కాలములలో భిన్ననామములతో గురుపరంపరగా పరిపాలించియుండవచ్చును. అట్లయినచో వారాణసీ సిద్ధభిక్షావృత్తి యతినాథుఁడు

ప్రకృతము ఏర్పడిన గురుపరంపరలో నొక్కఁడయి యుండవచ్చును. ఈయూహయే సత్యమైనచో ఈవారాణసీ సిద్ధభిక్షావృత్తి యెప్పుడు పాలించియుండవచ్చునో తెలియుట కవకాశము లేదు. ఈ పేరు శాసనములలో నేను వెదకినంతవఱకుఁ గనుపట్టలేదు. శాంతభిక్షావృత్తి నామము సుమారు శ. సం. 1346—1479 వఱకును, సిద్ధభిక్షావృత్తి నామము శ. సం. 1440 మొదలు 1480 వఱకును, అజాతి వీరశైవ సిద్ధభిక్షావృత్తి నామము శ. సం. 1464 మొదలు 1484 వఱకును శాసనములలో గనుపట్టుచున్నది. పయివానిలో శాంతభిక్షావృత్తిని పేర్కొన్న (48 నెం.రు 1915 ఎ. డి.) శాసనము కాలము సరిగ తప్పగానుండుటచేతను (1933 వ. సం. 379 వ-నెంబరు) శాసనము అసంపూర్ణముగాను కేవలము శోభకృత్ అనిమాత్రముఉండి శక సంవత్సరము లేకుండ నుండుటచేతను, అందు పొరపాటున్నవని వానిని పరిహరించినచో సిద్ధభిక్షావృత్తి శ. సం. 1440—1480 వఱకును 40 సం.రములు, అజాతివీరశైవ సిద్ధభిక్షావృత్తి శ. సం. 1480 నుండి తరువాతను పాలించెనని యూహింపనగును.

శ్రీ కృష్ణరాయలు క్రీ. శ. 1509 అనగా 1431 శ. సం. పాలనకు వచ్చిన తరువాత కొంచెము కాలములో ముక్తిశాంతభిక్షావృత్తి పాలనమంతముకాఁగా, 1440 శ. సం. సిద్ధభిక్షావృత్తిపాలనకు ముందు కొన్ని సంవత్సరము లీ 'వారాణసీ' సిద్ధభిక్షావృత్తి' పాలనము జరిగి యుండవచ్చును. ఈయూహ సత్యమైనచో వారాణసీ సిద్ధభిక్షావృత్తి యతినాథుని మనుమఁడును, తాతగారి పరిణతవయః కాలముననే ప్రసిద్ధికి వచ్చియుండవచ్చును. లేకున్నచో వారాణసీ సిద్ధభిక్షావృత్తి యతినాథుని మనుమని నంతగాఁ గవి ప్రశంసించియుండఁడు. యతినాథునికి స్థానమునుబట్టియు అధికారమునుబట్టియు వచ్చిన గొప్పదనము అతని కొమారునియందును మనుమని యందును ఆయన జీవితకాలముననే సంక్రమించియుండవచ్చును. కవి వర్ణనను పరిశీలించినను కృతిభర్తృహితునియందు విశేషము చెప్పికొనందగిన ప్రభావాదికముగాని మహత్త్వముగాని కనుపట్టదు. కాఁబట్టి తాతగారి ఖ్యాతివలనను గొప్పదనమువలనను వీనికిని ప్రాముఖ్యమేర్పడి యుండుననుట యుక్తమని తోఁచుచున్నది.

అప్పుడు శైవాచార సంగ్రహకృతిభర్త శ. స. 1440 కి ముందు (1518 క్రీ. సంవత్సరము) ఉండి ఈ గ్రంథమును కృతిపొందియుండవచ్చును.

కృతికర్తయైన తిమ్మకవి మల్లయమంత్రికి పెదతండ్రి కుమారుఁడైనచో 1470 (క్రీ. శ.) ప్రాంతమున నుండి యుండవచ్చునని తేల్చితిమి. ఆకాలమునకును ప్రస్తుతము తేలిన 1518 క్రీ. శ. సంవత్సరమునకును సుమారు 48 సంవత్సరములు భేదము కన్పించుచున్నది. తిమ్మకవి క్రీ. శ. 1470 ప్రాంతములో చిన్నవాఁడయియుండి 60 సంవత్సరముల వయసులోపున నీగ్రంథమును రచియించి యుండవచ్చునేమో.

మొత్తముమీఁదఁ దిమ్మకవి కృష్ణరాయల కాలమువాఁడై యుండియుండవచ్చునని తోఁచుచున్నది. క్రీ. శ. 1510 సం.ర. సమీపమున నీగ్రంథము రచియింపఁబడినట్లు తోఁచుచున్నది.

ఇంతియుకాక కృతిభర్త పండితారాధ్య మహాదేశికుని శిష్యుఁడనని చెప్పియున్నాడు. ఈ పండితారాధ్యుఁడెవ్వఁడో యెప్పటివాఁడో, అతని మహత్త్వ పాండిత్యములేవో తుది శ్రీగానునాసుఁడో కూడఁ దెలుపలేదు. కాఁబట్టి యీ మార్గమునఁ గవికాలము నిర్ణయించుట కాధారములేదు. తిమ్మకవి శివకవులనుగాని, భవికవులనుగాని యెవ్వరినైన స్తుతింపలేదు. ఆతఁడు గ్రహించిన శైవమత ప్రతిపాదక సంస్కృత గ్రంథములైన 'శారదాతిలకము' 'శైవరత్నాకరము' కాలమును దెలిసికొనుటకుఁ బ్రయత్నింపవలయును. పై విచారణమున నీ గ్రంథము క్రీ. శ. 1510 వ సం.రమునకు వ్రాయఁబడియుండునని తాత్కాలికముగా నిర్ణయము చేయఁబడినది.

కవిత్వము

ఇది కేవల విషయప్రధానమైన మతగ్రంథముగావున నిందుఁ గవిత్వమునుగూర్చి విశేషము విమర్శింపవలసిన యవసరములేదు. పద్యములు పాదపూరణాదులు లేక కొంత బిగువుగలిగియున్నవి. చాలవఱకుఁ గవి లాక్షణికుల మార్గమునే యనుసరించినట్లు తోఁచుచున్నది. శివకవులలోఁ గలవని సామాన్యముగాఁ జెప్పఁబడునట్టి యతిప్రాసాది విశేషములుగాని ప్రయోగములుగాని యీ గ్రంథమునందులేవు.

సంస్కరణము

ప్రాచ్యలిఖిత పుస్తకాగారమునను్న ప్రతుల ననుసరించియే యీ ముద్రణము చేయఁబడినది. అందుఒక తాటియాకుప్రతి ఒక కాకితపు ప్రతియు నున్నవి. కాకితపుఁ బ్రతి తాటియాకు ప్రతినిజూచి వ్రాయఁబడియున్నట్లు తోఁచుచున్నది. వ్రాయసగాండ్ర తప్పులు అధికముగానున్నవి. పాఠభేదములుగాని గ్రంథపాతములుగాని విశేషములేవు.

ఈ గ్రంథమును సంస్కరించి ప్రచురింపవలసినదని నన్నడిగిన పుస్తకాగారాధికారులకు వందనములు— సిద్ధభిక్షావృత్తి కాలవిషయమున నేనుచేసిన పరిశోధనము మున్ముందు ఇతర గ్రంథముల కాలనిర్ణయ విషయమున పనికివచ్చునేమోయని యాశించుచున్నాను.

వాల్తేరు.
19—1—51

ఇట్లు-సుజనవిధేయుడు,
సోమయాజి

శ్రీ శైవాచారసంగ్రహము

తప్పొప్పుల పట్టిక

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
7	14	బహాశిని	బహ్వాశిని
10	4	నిలిచి	నిలిపి
,,	14	బధము	బంధము
,,	22	ణాఖ్యమున	ణాఖ్యమన
11	16	గావిచినక	గావించినక
12	28	అంగుష్ఠంబున	అంగుష్ఠంబుల
14	24	మ్యూత్మరాకాయ	మూర్త్యాత్మకాయ
16	1	యగుకాంతి	యవుకాంతి
23	20	సుమబండ్డసరము	సుమంబద్ధసరము
30	12	సకల...బడయు	సకల...బడయు
34	2	ప్రసంబుల	ప్రసవంబుల
37	6	ప్రియతుఁడ	ప్రయతుఁడ
39	5	కలరిగ	కలగర
46	10	సంగ్రహాంబును	సంగ్రహాంబను
52	2	ముక్కల	ముక్కలు
,,	17	పలము	ఫలము
,,	F.N.	సౌంజ్ఞ	సంజ్ఞ
53	18	వారాణశి	వారాణసి

ఈపుటలలో అనేక స్థలముల 'ఫలము' అను శబ్దము 'పలము' గా నచ్చుపడినది.

55	8	న్వయంభువ	స్వయంభువ
,,	21	భరపరా	భవపరా
56	11	కుస్	కుశ్
,,	28	నంకరము	సంకరము
61	26	భూజింప	బూజింప
65	2	పంతం	పరతం
,,	5	పొరయందు	పొరఁడు
67	26	మనుజుఁడు	మనుజుని
68	11	వాశిష్టంబు	వాశిష్ఠంబు

పైని నిరూపింపబడిన స్థలములలోఁగాక మఱి కొన్నిరొదల చిన్నచిన్న స్ఖాలిత్యము లున్నవి. అవి మిక్కిలి సులభముగా దెలియఁగలవని విడిచితిని.

ఓమ్

శైవాచారసంగ్రహము

ప్రథమాశ్వాసము

—★—

ఉ. శ్రీరమ్యాబ్జదళాక్షముఖ్య సురసంసేవ్యుండు, కృష్ణానదీ
తీరస్థాముఁడు, మల్లికార్జున మహాదేవుండు, శ్రీశైలరా
డారాముండు, శివామనోహరుఁడు, నిత్యానందచిద్రూపుఁ డిం
పారన్ విస్మయగన్నధీమణి కభీష్టార్థంబు లిచ్చున్ దయన్. 1

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబుఁ జేసి పురాతనాద్యతన సుకవి సంకీర్తనం బాచరించి సకలలోక హితార్థంబుగా నొక్క ప్రబంధంబు నిర్మింపవలయునని తలంచినంత. 2

సీ. అఖిల జగత్కర్తయగు నుమాభర్తకు
శ్రీనగాధిపునకు సిద్ధలింగ
తనునకు మల్లికార్జున మహాదేవున
కపరావతారమై యఖిలదిశలఁ
జెలఁగి వారాణసీ సిద్ధభిక్షావృత్తి
యతినాథు నాత్మజుఁడై ధరిత్రి
వీరశైవాచార విభవంబు విశదంబు
గాఁ బ్రతిష్ఠించి యక్కజముగాఁగ

గీ. సకల ధర్మంబులును సప్తసంతతులును
భూతదయయును నాశ్రితపోషణంబుఁ
బ్రణుతికెక్కిన గేమయ ప్రభునిసుతుఁడు
వీరభద్రుండు పెంపొందు విమలకీర్తి. ౩

సీ. ఫాలనేత్రము లేని ప్రమథాధినాథుండు
కరటి వక్త్రుఁడు గాని గణవిభుండు,
యజ్ఞవిఘ్నంబు సేయని వీరభద్రుండు
గోత్రభేదంబు గైకొనని గుహుండు,
పశువు వేషము ధరింపని నందికేశుండు
రమ్యత్వ మెడలని రాజరాజు,
తనువికారంబు పొందని భృంగిరిటిమూర్తి
కందు మైఁ జెందని చంద్రుండు,

గీ. భూరిగాంభీర్య విక్రమ భూరిశక్తి
పరమ విజ్ఞాన వితరణ భక్తిభావ
రమ్యకాంతుల గేమయప్రభుని సుతుఁడు
వీరభద్రుండు పెంపొందు విశదకీర్తి. 4

క. ఆ వీరభద్రునకు హితుఁ
డై వెలసినయట్టి పుణ్యుఁ డనవరతంబున్
శైవార్చన సంపన్నుఁడు
భూవినుతుఁడు గన్నమంత్రిపుంగవుఁ డొప్పున్. 5

శా. భారద్వాజ పవిత్రగోత్రుఁడు జగత్ప్రఖ్యాతుఁడుద్యద్యశః
ప్రారంభుండగు గన్నసైన్యపతి సత్పౌత్రుండు శ్రీయాజ్ఞవ
ల్క్యార్యాఖ్యాధ్వరు దీపకుండయిన విస్సామాత్యపుత్త్రుండు, వి
ద్యారాజీవభవుండు గన్నయమహోదారుండు ధీరుండిలన్. 6

ఉ. నిత్యయశోవిశాలుఁడును నీతియుగంధరుఁ డద్రిధీరుఁడా
దిత్యసమానతేజుఁడు సుధీనుతుఁడున్నత ధర్మశీలుఁడున్
సత్య వివేక భూరిగుణసాంద్రుఁడు పిల్లలమఱ్ఱిగన్ననా
మాత్యుఁడు చెప్పనొప్పు మహిమన్విలసిల్లుచు నెల్లదిక్కులన్. 7

వ. అమ్మంత్రిశేఖరుం డొక్కనాఁడు వివిధశైవాగమ పురాణేతిహాస
కథావినోదంబులఁ బ్రొద్దుపుచ్చుచుఁ బ్రమోదంబున. 8

క. అనుపమచరితుఁ బరాశర
మునిగోత్రజు నన్నుగుంట ముక్కుల నిలయున్
ఘనుని నహోబల మంత్రిం
ద్రుని నందనుఁ దిమ్మనార్యు నుతగాంభీర్యున్. 9

క. రప్పించి సమ్మదము మదిఁ
జిప్పిల ధనకనకరత్నచేలములఁ బ్రియం
బొప్పార నొసఁగి నాతో
నప్పుడు గంభీరఫణితి నతఁడిట్లనియెన్. 10

ఉ. నీవు మహానుభావుఁడవు నిర్మలబుద్ధి జగద్ధితంబుగా
శైవపురాణ సంహితల సారము సర్వము సంగ్రహించి ధా
త్రీ విదితంబుగాఁగ నొనరింపుము పెంపున నాకు నంకితం
బై విలసిల్ల నొక్కకృతి యార్యులకెల్లను సమ్మతంబుగన్. 11

వ. అది శైవాచార సంగ్రహంబను పేరఁ బ్రసిద్ధంబుగా వెలయువలయు
నని బహుమానపూర్వకంబుగాఁ గర్పూర సహితంబుగాఁ దాం
బూలం బొసంగిన నంగీకరించి. 12

క. ఆశాపాశ విముక్తున
కాశావిదితునకుఁ బండితారాధ్య మహా
దేశిక శిష్యునకును వా
రాశి గభీరునకు సుగుణ రమణీయునకున్. 13

క. వీరాంబా నందనునకు
ధీరునకు వివేకనిధికి ధీమంతునకున్
సారోదార కళానిధి
కారూఢ శివార్చనా మహాత్మ్యునకున్. 14

క. అహిమకర విపుల తేజున
కహికంకణ సక్తమానసాంభోజునకున్
మహనీయధృతికి సుమతికి
మహిమోపేంద్రునకు గన్నమంత్రీంద్రునకున్. 15

వ. అనుపమజ్ఞానాభివృద్ధియు, నభిమతార్థసిద్ధియుఁగా నా యొనర్పం బూనిన శైవాచార సంగ్రహంబును కృతికిఁ బ్రస్తావం బెట్టెదనిన. 16

చ. ఇహపర సౌఖ్యహేతువగు నీశ్వరపూజయొనర్పఁగాఁదగున్
మహితవిభూతి నిద్ధరణిమండలిఁగల్గిన భక్తకోటికిన్
విహితముగాఁగఁ దత్క్రియల విశ్రుతభంగు లెఱుఁగఁజెప్పెదన్
బహుళ పురాణశాస్త్ర పరిపాటి ధ్రువంబగు పూర్వసమ్మతిన్. 17

గీ. నరుఁడు పుణ్యోదకముల సుస్నాతుఁడగుచు
నియమములు దీర్చి యత్యంత నియతుఁడగుచు
శంభుపూజాస్థలంబు నిశ్చలతఁ జేరి
ధరణి మంత్రితజల పవిత్రంబుఁజేసి. 18

వ. ఆసన భేదంబులు వివరించెద. 19

సీ. జ్ఞానసంసిద్ధి కృష్ణాజినంబునఁగల్గు
వ్యాఘ్రచర్మమున మోక్షార్థసిద్ధి
యాభిచారికసిద్ధి యసితకంబళమున
నరుణ కంబళము వశ్యప్రదంబు
తెల్లకంబళము శాంతిదము మోక్షదమును
జిత్రకంబళ మిష్టసిద్ధినిచ్చు
స్తంభనకరము పీతచ్ఛాయ కంబళి
పౌష్టికంబుల మేలు పట్టుచదర

తే. పౌష్టికములంను వశ్యప్రపంచములను
దర్భపీఠంబు లెస్స శుద్ధ స్థలమున
వీనిలో నాసనంబు గావించి యొకటి
యొప్పఁగా భూతి చల్లి కూర్చుండవలయు. 20

వ. మఱియు వైణికాసనంబున దారిద్ర్యంబును, దారుకాసనంబున దౌర్భాగ్యంబును, ధరణీతలంబున దశఃఖప్రాప్తియుఁ, బాషాణంబున రోగోత్పత్తియుఁ, దృణాసనంబునఁ గీర్తిహానియుఁ, బల్లవాసనంబునఁ జిత్తవిభ్రమంబును నగుంగావున వీని వర్జించునది. 21

వ. మఱియు విభూతిధారణంబు సేయునది తత్క్రమం బెట్టిదనిన.

క. శుభములకు మూలమై జగ
దభినుత సౌభాగ్యలక్ష్మి కావాసంబై
యభినవ మహిమల కిరవగు
విభూతి మహాత్మ్యమింత వివరింతుఁ దగన్. 22

చ. పలికె భవాని శంభునికిఁ బ్రాంజలియై భవుభక్తిఁ జూచినన్
దలఁచిన ముట్టినన్ వినినఁ దాల్చినఁ సిద్ధిఘటింపఁజాలు న
త్యలఘు విభూతి లోకముల కద్భుత లీలలనే పదార్థమ
గ్గలము శుభప్రదంబు పలుకందగు దాని దయాపయోనిధీ. 23

చ. అనవుడు శంకరుండు జగదంబకు నిట్లను మంగళార్థమున్
ఘనతర సిద్ధిహేతువును గావునఁనుజ్జ్వల భూషణంబుగా
మునుదయఁ జేసితిన్ భసితమున్భువనంబుల కవ్విభూతిఁ బెం
పును దురితక్షయంబునగుఁ బుణ్యమునబ్బు వశిత్వసిద్ధితో. 24

వ. అదియును నైశ్వర్యకరంబున విభూతియు, భాసనంబున భసితం
బును, సమస్త పాపభంజనంబున భస్మంబును, ఆపత్సంరక్షణంబున
క్షారంబును భూతప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాపస్మార గ్రహచోర
సర్ప వ్యాఘ్రాది రక్షణంబున రక్షయు నన నేను తెఱంగులయ్యె.
తదుత్పత్తి ప్రకారంబు వివరించెద. 25

సీ. కపిలవర్ణము గోవు కమనొప్పు నందనా
జనియించెఁ దద్గర్భమున విభూతి
నల్లని మొదవు వర్ణనకెక్కు భద్రనాఁ
దద్గర్భమున భసితంబు పుట్టె
నెఱ్ఱని ధేనువు నేపారు సురభినాఁ
గలిగె భస్మంబు తద్గర్భమునను
బూగచాయ గలయావు పోలు సుశీలనా
క్షారంబు వొడమెఁ దద్గర్భసరణి

తే. చిత్ర వన్నియల రుచిర సిద్ధిదాల్చు
నిట్టి సుమనోభిధాన మంగీకరించి
ప్రభవమొందెఁ దదీయగర్భమునరక్ష
సంచలనములేక యిట్లుద్భవించె భూతి. 26

వ. సద్యోజాతముఖంబున విభూతియు, వామదేవ వదనంబున భసితంబును, అఘోరవదనంబున భస్మంబును, తత్పురుషాననంబున క్షారంబును, ఈశాన వక్త్రంబున రక్షయు నుదయించుటఁ జేసి తద్వక్త్ర క్రమంబున భూతిధరించు పురుషుండు రుద్రుండగు సందేహము లేదు. నిత్యకార్యంబులందు విభూతియు, నైమిత్తిక క్రియలయందు భసితంబును, ప్రాయశ్చిత్త కరణంబులయందు భస్మంబును, మోక్షకర్మంబులయందు క్షారంబును, భయరక్షా ప్రయోగములయందు రక్షయు ధరియించునది. గ్రంథాంతరంబునఁ జెప్పిన తెఱఁగున భస్మంబు శైవంబగు తేజోరూపంబని మానవీయ సంహితం బలుకు. మఱియు జాబాలోపనిషత్తున నొడివిన విధంబు వివరించెద. 27

గీ. వసుధ పొడమె సద్యోజాత వక్త్రమందు;
నుర్విఁబుట్టెనివృత్తి; యందుద్భవించెఁ
గపిలధేనువు నందనాఁ; గలిగె దాని
గోమయమున విభూతి యత్యుగ్రమహిమ. 28

గీ. వామదేవాననంబున వారితత్త్వ
మంతనుఁ బ్రతిష్ఠదానభద్రాఖ్యఁదనరు
కృష్ణవర్ణము ధేను వాగోమయంబు
నందు భసితంబు క్రమమున నంకురించె. 29

క. జనియించె నఘోరముఖం
బున ననలంబందు విద్య పుట్టఁగలిగె దా
[నను రక్తవర్ణ] సురభియు
నన, భస్మము దాని గోమయంబునఁ బొడమెన్. 30

క. తత్పురుషముఖజ మనిలము
తత్ప్రతిష్ఠ శాంతి; మొదవు ధవళచ్ఛవి నం
దుత్పాదిల్లె సుశీల; జ
గత్పావని పేడవలన క్షారము గలిగెన్. 31

గీ. కలిగె నీశానముఖమున గగన; మందు
శాంత్యతీతాఖ్య జనియించె శంభుమేన
నంద చిత్రాంగి సుమనస్సమాఖ్య మొదవు;
సముదితంబయ్యెఁ దద్గోమయమున రక్ష. 32

వ. మఱియు విభూత్యాది పంచకంబునకు రుద్రాంగత్వంబు వివరించెద. అగ్నిమండలంబు నడుమ నగ్నిజ్వాలావృతుండును, గళదశక యుక్తుండును, శక్తి స్వస్తికాది రుచిరహస్తుండును నగు రుద్రునిం దలంచి తద్వహ్నియందు విభూత్యాదులు సంపాదించెదనని సంకల్పంబు సేయునది. మఱి గోవుల లక్షణంబు వివరించెద. వికటాంగియు వెఱ్ఱియు బహుభాషిణియు దుష్టను అలసయు శివ చిహ్నాలు లేనిదియుఁ బునర్ధేనువు కృశించినదియుఁ బాలు లేనిదియు నింద్రియరహితయుఁ గసవు మేయనిదియును వెండ్రుకలును కార్పాస వస్త్రశకలని చయంబు భక్షించునదియును ఈచుకొన్నదియు నవప్రసూతియు రోగిణియు నైన గోవుల గోమయంబు మాని, యప్రశస్తభూమి పతితంబును దుర్గంధయుక్తంబును ప్రాచియునైన గోమయంబు విడిచి, ప్రశస్తంబగు గోమయంబు దెచ్చి యుత్పత్తి స్థితి సంహారభేద గణితంబులుగా సద్యోజాతాది పంచబ్రహ్మ మంత్రంబులు పంచప్రణవ పంచబీజ పురస్సరంబుగా నుచ్చరింపుచు, గ్రహణంబును బిండీకరణంబును శోషణంబును దహనంబును వస్త్రశోధనంబును గావించి, విభూత్యాది పంచకంబుత్పాదించి, యశోక బిల్వ చూత దారువులం జేసిన పదిలంపు, మంచి బరిణెలంగాని లోహపాత్రంగాని క్షాళనమార్జనాది శోధన ప్రయత్నంబుల సంగ్రహించునది. మఱియు శైవపురాణంబున వాయువీయ సంహితం జెప్పిన విధం బెఱిఁగించెద. 33

సీ. కపిలధేనువుపేడ గగన మార్గమునందుఁ
బడఁ బౌటి మీఁదనే పట్టవలయుఁ
బడిన, దుర్గంధంబుఁ బర్యుషితంబును
నతికఠినంబును ననుకుఁగాక
యుండంగఁ గ్రిందును నుపరిభాగంబును
బుచ్చి యత్నమునను దెచ్చునదియుఁ,
దద్గోమయంబు ముద్దలుచేసి యెండించి
హరవహ్ని మూలమంత్రాభిహుతము
తే. గానొనర్చి యపక్వంబు గాకయొనరి
పక్వమగునట్టి తెల్లని భస్మమమరఁ
జీర వడివెట్టి తగిన యా దారుపాత్రఁ
బోయఁదగు మంత్రయుక్తిఁ బ్రస్ఫుటముచేసి. 34

గీ. దారువున నొండె లోహపాత్రమున నొండె
స్ఫటిక శశికాంతముఖ శిలా ప్రతతినొండె
మంటినొండెను వస్త్రచర్మములనొండె
మృదువుగా భస్మపాత్ర నిర్మింపవలయు. 35

వ. మఱియు నలాబు నారికేళముఖ ఫలాదికంబులనైన భస్మధారణంబు నిర్మించి యందుఁ బ్రస్థపరిమితంబగు భసితంబు సంగ్రహించి యామ్య హస్తముననొండె చరమహస్తమున నొండె ధరియించునది. అశుద్ధస్థలంబున నశుచిహస్తంబునఁబట్టక, నీచాంగసంస్పర్శంబుసేయక, తదుల్లంఘనంబును దదుపేక్షయు నాచరింపక, మంత్రయుక్తిం బ్రయోగించునది. మఱియు కామికాగమంబున నీశ్వరుం డానతిచ్చిన విధంబు వివరించెద. 36

మ. రమణీయోజ్జ్వల భూతికల్పిత పవిత్రస్నాన మాగ్నేయ మ
శ్రమతం దత్కృతి భక్తిముక్తులగు సంస్కార ప్రభేదస్ఫుట
క్రమత న్నాల్గుతెఱంగు లాభసితముం గల్పానుకల్పోపక
ల్పములుం మూఁడున కల్పకంబునఁ గల్పంబెక్కుడామూటికిన్.

సీ. తెవులేమియును లేక సవరనై దృఢమైన
యంగంబుగల కరియావుదొండెఁ
గపిల ధేనువుదొండె గరగరనైన గో
మయము సద్యోజాత మంత్రయుక్తి
నలిన పత్రంబున నభమునంద గ్రహించి
వామదేవమున దుర్వార నియతిఁ
బలుముద్దచేసి నిర్మలభూతి నంశించి
యది యఘోరమున రుద్రాగ్నియందు

తే. దహన మొనరింపఁ గల్పంబు తద్విభూతి
వశ్యమగు శుష్క-గోమయ వశ్యరజము
పూర్వ పరిపాటి మనుయుక్తముగ దహింపఁ
గల్పిత త్త్వజ్ఞులది యనుకల్పమండ్రు 38

క. పాకస్నానము భసితము
కోకను శుచియై పవిత్ర గోమూత్ర కృత
స్వీకృత పిండీకృత పూ
ర్వాకృతి నుపకల్పసంజ్ఞ యగు దగ్ధంబై 39

వ. అమంత్రకంబై యన్యాపాదితంబైన భస్మంబకల్పకంబు. 40

గీ. బ్రాహ్మణక్షత్త్ర వైశ్యవర్ణముల వారి
కర్హములు కల్పముఖ్యంబులైన మూఁడు
భస్మములును; నమంత్ర సంపాదితమగు
భూతి యితరులకెల్లను బూయవచ్చు. 41

వ. వీనిలో నొకటి కనకాది పాత్రములయందు సంగ్రహించుకొని తద్భస్మంబునఁ ద్రిసంధ్యలయందును స్నానము సేయునది. మఱియుఁ గ్రియాసారంబునఁ జెప్పిన తెఱఁగు. 42

క. ఈలాగు విధికృతంబగు
నా లలితవిభూతిఁ జేయునగు స్నానము ప్ర

క్షాళిత కరచరణుండు మో
క్షాళికి[1] నియమమునందున్నై యఖండితభక్తిన్. 43

వ. మఱియు భస్మము ప్రయత్నంబున రేణువులు భూపతనంబు గాకుండ హస్తంబునందు నిలిచి నిర్మలవారి యుక్తంబుగా నెనిమిదిమాఱులు పంచాక్షరంబు లుచ్చరించుచు, శిరస్సునందు నీశానమంత్రంబునను, ఆననంబునం దత్పురుష మంత్రంబునను, వక్షంబున నఘోర మంత్రంబునను, గుహ్యంబున వామదేవ మంత్రంబునను, పాదంబుల సద్యోజాత మంత్రంబునను, కరంబులం బరిమార్జనంబుచేసి, సర్వాంగములయందు నుద్ధూళనము చేయునది. ఇది యాగ్నేయ స్నానమంత్రము. 44

మ. యతికృత్యంబు విశుద్ధ భస్మకృత భవ్యస్నానమాగ్నేయ సం
జ్ఞితమాత్రంబున నెక్కు[3] రంధ్రమున హింసింపక జెడక జంతువుల్
క్షితినా స్నాపనంబు ప్రాకృతము భాషింపంబడక ప్రాకృతా
గతముల్ బ ధములందు భస్మపరిషేకం బొప్పు బంధఘ్నమై (?)

వ. అని వాశిష్ఠలైంగ్యంబులం బలుకు. మఱియు శివధర్మోత్తరంబునం జెప్పిన తెఱంగు. 45

శా. వారిస్నానముకంటె నెక్కుడిల దుర్వార ప్రభావాదిక
స్ఫారజ్ఞాన వివర్ధనస్ఫురణ భస్మస్నాన మీరెంటిలో
సారాంశజ్ఞత సారవారుణజడ స్నానంబు వర్జించి యా
చారార్థం బొనరింపంగాందగు శుభస్నానంబు నాగ్నేయమున్. 47

వ. మఱియు లోకోత్తరంబున. 48

మ. సలిలస్నానము వారుణాఖ్యముక, భస్మస్నానమాగ్నేయమై
చెలువొందు, న్నిలసాతపంబయినవృష్టిన్ దివ్యసంజ్ఞంబు భా
సిలు, వాయవ్యమనంగ గోఖురరజస్సేకంబునన్, బ్రాహ్మమిం
పలరున్ మానస మంత్రయోగమునం బ్రఖ్యాతంబు లీస్నానముల్.

1. మోక్షాళిత నియమందు నయ్యఖండితభక్తిన్. అని. కా. ప్రతి.
2. ఆజ్ఞేయ. కా. ప్రతి. 3. రధ్రమున కా. ప్రతి.

గీ. దివ్య వారుణాగ్నేయ వాయవ్యములును
బ్రాహ్మముననను నీస్నాన పంచకంబు
నందు నుత్తమ మనికాదె యాభవుఁడాది
లీల నొనరించె భసిత ముద్ధూళనంబు. 50

క. పరమేష్ఠియు సురలును గి
న్నరులును యక్షులు మరుద్గణంబులు మునులున్
గరుడ పితృ భూతముఖ్యులు
పొరిపొరిఁ బూయుదురు స్నానమున భస్మమ్ముల్. 51

క. కావున భస్మస్నానము
శైవముఁ బోల్పంగ లేదు; సంహృతభవపా
శావలియై నరుఁడుండును
బావన శివలోకసౌఖ్య భరితుండగుచున్. 52

మ. సమదేభంబుల సహ్యసింహతను సంస్పర్శన్ మృతిన్ బొందు చం
దమునం గ్రాఁగు గ్రహంబులున్ గుటిలభూతప్రేత సంఘాతమున్
భ్రమదాహజ్వర గుల్మరోగ పవనాపస్మార కుష్ఠాది రో
గములున్ దుష్టభయంబులున్ భసిత సేవం బొప్పఁ గానిచినన్. 53

గీ. క్షితి నకార్య సహస్రంబుఁ జేసియైన
యత్నమున భస్మమునఁ దానమాడు నెవ్వఁ
డతని తత్సర్వ కలుషంబు లపహరించు
ఘోరమనలంబు వనములు గాల్చుభంగి. 54

వ. అనుచు లైంగ్యంబునను స్కాందంబునను బలుకు. మఱియు శివ
ధర్మోత్తరంబునఁ జెప్పినతెఱంగు. 55

క. నయమేది నరుఁడు క్రూరత
భయద మహాపాత కోప పాతకయుక్తుం
డయినను భస్మస్నానము
నియతిం బొనరించి వాని నిరసించుఁ దుదిన్. 56

క. నియత స్నానము విజితేం
ద్రియుఁడై భస్మమున నాచరించిన నరుఁడెం
తయు మహిమ నేకవింశా
న్వయయుతుఁడై పరమపదమునను వర్తించున్. 57

క. ధర యోగి త్రిసంధ్యల నా
చరణతల శిరస్కమైన సర్వాంగమునన్
వరభస్మమూడినను సు
స్థిరముగ వేగంబె యోగ సిద్ధింబడయున్. 58

వ. మఱియు భీమాగమోత్తరంబున. 59

గీ. ధర్మ మెయ్యది సకల తీర్థములునాడ
నెన్ని యజ్ఞంబులును జేయ నేమిఫలము
కోటిగుణితంబు దానికెక్కుడుగఁ బడయు
మహిమ మనుజుండు ఫలము భస్మమునఁదోఁగి. 60

వ. మఱియు భస్మస్నానంబున విశుద్ధాత్ముండును జితేంద్రియుండును జితక్రోధుండు నగునై పురుషుండు మత్సమీపంబునకువచ్చి పునరావృత్తి లేకయుండునని శివుఁడు లింగపురాణమునను బలుకు. మఱియు భస్మస్నానమునకు నుత్కృష్టంబును బవిత్రంబు నగు స్నానంబు లేదని సురలకుఁజెప్పి శివుండు తాను భస్మస్నానంబు చేసెనని స్కాందపురాణంబునఁ బలుకు. మఱియు భస్మస్నానంబును బంచాక్షర జపంబును లింగార్చనంబును నగు నీ మూఁడును బరిత్యజింపక యాచరించునదియని గరుడపురాణంబునఁ బలుకును. ప్రణవపూర్వకంబగు పంచాక్షరంబున భస్మోద్ధూళనంబును, మధ్యమానామికాంగుష్ఠంబున భస్మత్రిపుండ్రంబును భక్తినిత్యంబును నాచరించునదియని వాశిష్ఠ లైంగ్యంబులం బలుకును. మఱియు భూతిధారణ స్థానంబులు వివరించెద. 61

సీ. శిరము లలాటంబుఁ జెవులుఁ జక్షుస్సులు
నాసికాభాగ మాననము గళము
భుజ శిరస్సులు భుజంబులును మోచేతులు
మణికట్లు హృదయపద్మంబు నాభి

గుహ్యప్రదేశంబు గుద మూరుయుగమును
జాను ద్వితయమును జంఘయుగళి
గుల్ఫదేశంబు లంఘ్రులు రెండు వీపును
బరికింప నివియు ముప్పదియు రెండు

తే. స్థానకంబు లిచ్చోటను సంతతంబు
భూతి ధరియించు నదియని భువనహితము
గాఁగ వివరించె శైవదీక్షా విచిత్ర
ధన్యచారిత్రసుప్రభేదంబునందు. 62

క. రుద్ర ధ్యానము గల భ
స్మద్రవ లిప్తాంగకుండు సతత విముక్తుం
డుద్రిక్త క్షయ కుష్ఠా
దిద్రవనిష్ఠాంగుఁడైనఁ దేజస్వియగున్. 63

వ. అని గ్రంథాంతరంబునఁ బలుకు. 64

గీ. శివుఁడు విష్ణువు బ్రహ్మ వాసవుఁడు మొదలు
దిక్పతులు సురల్ తక్కిన దేవయోను
లంబికా రమా వాఙ్మాతృకాది సతులు
భూతిఁ దాల్తు రాలేపత్రిపుండ్రకముల. 65

క. భసిత త్రిపుండ్రకమ్మును
భసితోద్ధూళనము నెట్టిపట్టున మోక్ష
వ్యసనుఁడు విడువఁగఁ జనదని
సుసమాహిత వాక్యభంగి శ్రుతులుం జాటున్. 66

మ. జనలోకస్థిరకీర్తనం గలితభస్మచ్ఛన్నసర్వాంగుఁ డా
ననువర్తించు నమస్కరించు నుతిసేయం జొచ్చు సద్భక్తిమైఁ
గని యెవ్వాఁడతఁ డద్భుతావహ మహాఘస్తోమసంయుక్తుఁడై
నను శుద్ధుండగుఁ దత్క్షణంబ యని కానంబల్కు స్కాందంబునన్.

వ. మఱియు రుద్రాక్ష మాహాత్మ్యంబు వివరించెద. 68

సీ. పూర్వకాలమున శంభుని గుమారస్వామి
తనర రుద్రాక్ష సంజనన విధము
నవి ధరింపఁగనైన యతిశయ ఫలమును
నడిగిన నద్దేవుఁ డనియె నిట్లు
మును పురత్రయము నిర్మూల దహించుటకునై
నిశ్చలదృష్టి నే నిల్చుటయును
అక్షికోణంబుల నశ్రుబిందులు జాఱి
భూమిపై నొలుకు నంబువులవలనఁ

తే. బుట్టె రుద్రాక్షజాతులద్భుతముగాఁగ
వాని నేమంబు చేకొన్నవారికబ్బు
భక్తిగోవుల వేయింటిఁ బాత్రులకును
దానమిచ్చినఁ బెంపొందు తత్ఫలంబు. 69

వ. మఱియు దర్శన స్పర్శనంబులఁ దద్ద్విగుణ త్రిగుణ ఫలంబు. తద్ధా
రణ క్రమంబు సమంత్రకంబుగా వివరించెద. భస్మస్నానంబును
త్రిపుండ్ర ధారణంబును జేసి శిఖను నేకముఖంబగు రుద్రాక్షం
బొకటి శ్రీ సదాశివాయనమః యనియును, శిరంబున రెండు
మూఁడు ద్వాదశ ముఖంబులవి మూఁడు వహ్ని సూర్యసోమాది
నేత్రాయనమః యనియును, మూర్ధంబున నేకాదశ ముఖంబులవి
ముప్పదియాఱు షట్త్రింశత్తత్వాత్మకాయ పరమశివాయనమః
యనియును, వామ దక్షిణ కర్ణంబులఁ బంచదశ సప్తముఖంబు లవి
యొక్కొక్కటి శ్రీసోమశేఖరాయనమః యనియును, కంఠంబున
నారు నెనిమిదియునగు ముఖంబులవి ముప్పదిరెండు త్రియంబక
కళాత్మనే శ్రీ కంఠాయనమః యనియును, వక్షస్థలంబునఁ జతు
ర్ముఖంబులవి యేఁబదింటం జేసిన మాలిక శ్రీ కంఠాది మూర్త్యాత్మరా
కాయ శ్రీ సర్వజ్ఞాయ నమః యనియును, వామబాహువునఁ
త్రయోదశంబులవి పదియాఱు-పదియాఱు సుఖాసనాది షోడశ
మూర్త్యాత్మకాయ శ్రీ కంఠాయ నమః యనియును, కుడిబాహు
వున శ్రీ సోమకళాత్మకాయ శ్రీ సోమనాధాయనమః యనియును,
వామబాహుమణిబంధంబున నవవక్త్రంబులవి పండ్రెండు
పండ్రెండు క్రమంబున ద్వాదశాదిత్యాధిపతయే శ్రీ మహాదేవాయ

నమః యనియును, దక్షిణబాహుమణిబంధంబునను గేశవాది
మూర్త్యధిపతయే శ్రీ ఉమాపతయే నమః యనియును వామ
భాగంబున నుపవీతంబుగాఁ జతుర్దశ వక్త్రంబులవి యష్టోత్తర
శతంబు శతరుద్ర విద్యాత్మకాయ శ్రీ విశ్వేశ్వరాయనమః యని
యును ధరించునదియని శివుండు కుమారునకుం జెప్పెనని కాత్యా
యనశాఖం జెప్పంబడును. మఱియు విద్యాగమంబున. 70

క. స్థానద్వాదశకంబున
నేనరుఁ డిన్నూట యెనుబదెనిమిది రుద్రా
క్షానీకము ధరియించును
నానరుఁ డభవుండు సంశయము లేదెందున్. 71

వ. మఱియు రుద్రాక్షజననంబు స్కాందంబునఁ బలికిన విధంబు. 72

గీ. చండకరలోచనమునఁ బండ్రెండును, సోము
దృష్టిఁ బదియాఱు, మూఁడవ దృక్కువలనఁ
బదియు రుద్రాక్షజాతులుద్భవమునొందెఁ
గపిల సిత కృష్ణ దీప్తి సంగతములగుచు. 73

క. రుద్రాక్షతరులపైన
క్షుద్రగతిం బొరయుగాలి సోఁకినమాత్రన్
రుద్రునిచేరువ నొందెడి
భద్రస్థితి సంభవించుఁ బ్రాణులకెల్లన్. 74

వ. అని గరుడపురాణంబు పలుకు. మఱియు రుద్రాక్షధారణఫలంబు
తారతమ్యంబులు వివరించెద. 75

సీ. ఏకముఖంబిచ్చు నెల్లసిద్ధులు, రెండు
మొగములయవి భుక్తిముక్తిదములు
మూఁడుఁ బండ్రెండుమోములవిచ్చుభోగంబు
లైదు నాఱును నేడు నాస్యములవి
జ్ఞానమోక్షదము, లష్టముఖంబులవి భీతి
నపనయించుఁ, బదమూఁడ శాననములవి

యగుశాంతిదంబులు, నవవక్త్రములురక్ష,
దశచతుర్ముఖములు తరతరంబు

తే. భుక్తిముక్తులు శాంతిని బుష్టినొసఁగు,
వరుసఁ బదునాల్గు ముఖములఁ బరఁగునవియు
శివదృఢజ్ఞాన నిఖిలార్థ సిద్ధులిచ్చుఁ
బ్రోక్తపదముల రుద్రాక్షములు ధరింప. 76

వ. మఱి మోక్షపద శిఖాధారణంబునఁ గోటిఫలంబును, గర్ణంబులఁ బదికోట్లును, గంఠంబునఁ గోటిశతంబును, మూర్ధంబునఁ గోటి సహస్రంబును, నుపవీతంబునఁ బదివేలకోట్లును, భుజద్వయంబుల లక్షకోట్లును, హస్తంబుల నమేయ ఫలంబును, రుద్రాక్ష ధారణంబునఁ గలుగు. మఱి నాభిదిగువ యంగంబుల ధరియింపఁగాదు. లింగధారణంబును రుద్రాక్షధారణంబును నొక్కసమంబయని స్కాందంబునఁ జెప్పఁబడెను. 77

క. రుద్రాక్ష దొఱకకున్నను
రుద్రాక్షను మట్టిదైన రోయక దాల్పన్
విద్రుతదుష్కృతుఁ డగుచును
రుద్రునిలోకంబు వడయు రూఢి దలిర్పన్. 78

వ. అని వామనపురాణంబునఁ బలుకు. ఇట్లు రుద్రాక్షధారణంబుచేసి శివపూజకు సంకల్పించి తత్పూజాస్థలంబున సమ్మార్జనానులేపనంబుల విశోధించునది. తత్ఫలం బెట్టిదనిన. 79

గీ. పదములంబగు శంభుపూజాస్థలంబు
నరుఁడు దృఢభక్తి సమ్మార్జనంబుసేయ
గణనకెక్కిన తద్రజఃకణములెన్ని
యన్నివేలేండ్లు వసియించు నభవుపురిని. 80

గీ. మహిత గంధంబుతోడ గోమయముఁగలిపి
హింసలేకండ జలముల నెలమి మిగుల
నభవు పూజాస్థలంబర్థి నలికిరేని
నబ్ద చాంద్రాయణ ఫలంబులందు జనుఁడు. 81

వ. మఱి రంగవల్లీ లక్షణంబును దత్ఫలంబును వివరించెద. 82

సీ. మౌక్తికాదిక రత్నమయ చూర్ణములనొండె
రజత సువర్ణ చూర్ణములనొండె
శాలి పిష్టాది కౌషధి చూర్ణములనొండె
రమ్యతరంబుగా రంగవల్లి
శంఖాంకుశచ్ఛత్ర చామర స్వస్తిక
సర్వతో భద్రాబ్జ శకటములును
కల్పలతాందోళికా పతాకా పూర్ణ
కలశ తోరణవాజి గజరథములు

తే. నాగబంధ సింహాసన నాగవల్లి
చంద్ర భాస్కరమండల షట్త్రికాష్ట
పంచకోణ చతుర్దశ పద్మబంధ
ములును మొదలుగ రచియింపవలయు వెలయ. 83

వ. ఇట్లు శంభునకుఁ బంచమూర్తులగు శుక్లకృష్ణరక్త శ్యామపీత వర్ణంబులగు ముగ్గులుగూర్చి రంగవల్లి యీశ్వరునకు సమర్పించునది.

గీ. మఖము లొకకోటి యొనరించి మహితతీర్థ
కోటి సేవించి వ్రతములు కోటి సలిపి
పదియువేలేండ్లు పంచాగ్ని పరతఁ దపము
సేయు ఫలమబ్బు ముగ్గులు శివునకిడిన. 84

వ. అని గ్రంథాంతరంబునఁ బార్వతికిఁ బరమేశ్వరుఁడు చెప్పినవిధంబు. మఱియు శివునకు నర్ఘ్యపాద్యాదులు సమర్పించుచు తత్పాత్ర గోకర్ణాకారంబుగా సువర్ణాది లోహంబుల రచియించి యందు గంధపుష్పాక్షత యుక్తంబులగు నిర్మలజలంబుల నర్ఘ్యపాద్యాదులు సమర్పించి, తదనంతరంబ యభిషేకం బొనరించునది. తత్క్రమం బెట్టిదనిన. 85

క. అభిషేకమునకు నదినీ
రభినుతము, తటాకవారి యగుమధ్యమ, మీ

యుభయంబునకును గూప
ప్రభవములగు జలములెన్నఁబడుఁ దక్కువయై. 86

క. పంకక్రిమి కీటాదిక
సంకలితముగాక విగతశైవాల కలం
కాంకురమగు శుభవారిని
శంకరునకు మజ్జనంబు చనుఁ జేయంగన్. 87

క. పంచాక్షరి పఠియింపుచుఁ
బంచాననుఁ డిందుమౌళి భావమెలర్పన్
బంచామృతముల మజ్జన
మంచితగతి నాచరించి యటుతరువాతన్. 88

వ. గోధూమ ముద్గ హరిద్రాది చూర్ణంబుల నుద్వర్తనంబుచేసి నులి
వేడి జలంబుల, గంధతోయంబులను, బుష్పసలిలంబులను, హిమ
వారిని, రత్నాంబువులఁ గ్రమంబున మంత్రపూతంబుగా నభిషే
కించునది. తత్ఫలంబు నందికేశ్వరుండు సనత్కుమారునకుం జెప్పిన
తెఱంగు, 89

సీ. శివునాదిదేవుని శీతతోయంబుల
గోరువెచ్చని గోక్షీరములను
బెరుగున నేతఁ బొంపిరివోనిభక్తితో
నభిషేకమొనరించి యభినుతింప
నశ్వమేధముల సహస్రంబు ఫలమొందుఁ
బంచామృతంబులఁ బ్రమథనాథు
మఱియు నీశానాది మంత్రపంచకమున
స్నపనంబుచేసి యక్షయముగాఁగ

తే. నాయురభివృద్ధిఁగాంచు గవాయుతంబు
నవనిసురులకు నర్పించు నట్టిఫలము
నరుఁడు క్షీరాభిషేకంబు నాచరించి
నిఖిల పాపంబులనుద్రుంచు నేతఁబూన్చి 90

వ. తదనంతరంబ వివిధవస్త్రోపవీతాభరణములు సమర్పించి మేలగు గంధంబులు సమర్పించవలయు. తత్క్రమం బెట్టిదనిన. 91

గీ. గ్రంథితగరంబు నగరును గప్పురంబుఁ
గోష్టువును మలయజమును గుంకుమంబు
వట్టివేళ్ళును జీఁకటిచెట్టుననఁగ
నవని విలసిల్లు శైవగంధాష్టకంబు. 92

వ. అని శారదా తిలకంబునఁ జెప్పంబడు. 93

సీ. గౌరీపతికి బిల్వగంధ మర్పించిన
నైశ్వర్యమోక్షంబు లందుచుండు
దర్పకారికి దేవదారు గంధంబిడి
హరపురినుండుఁ గల్పాంతములను
చంద్రమౌళికి రక్తచందనంబర్పించి
పొందును జనుఁడు సాయుజ్యపదము
ఫాలాక్షునకు భక్తినోల గంధముఁబూసి
పడయు మృత్యువుగెల్చి ప్రమథపదము

తే. గంధసారంబు నగరును గప్పురంబుఁ
గుంకుమంబును మేదించి శంకరునకు
నొసఁగి శివలోకసౌఖ్యంబు లొందుమనుజుఁ
డని క్రియాసారమునఁబలుక నధికముగను. 94

క. అక్షతములైన సితశా
ల్యక్షతములు శివునకొసఁగి యనురక్తినరుం
డక్షయ మహిమాన్వితుఁడై
యక్షయ శివలోకసౌఖ్య మందుచునుండున్. 95

గీ. భూతనాథునకును రక్తపీత శుక్ల
కపిల కృష్ణంబులగు వర్ణకముల తిలలు
నర్పణముచేసినేని సహస్రవృద్ధి
యొక్కటొకటికి ఫలము చేకూరు వరుస 96

చ. వనధిగభీర, ధీర, కులవర్ధన, నిశ్చలపుణ్యశీల, భూ
వినుతగుణాభిరామ, నయవిశ్రుత, శాశ్వత కీర్తిలోల, స
జ్జన పరిగక్షణక్షమ విచారవిభూషణ, సత్యవాక్యపా
లన, విభవాలవాల, శుభలక్షణ, లక్ష్మ్యకృపాపరీక్షణా! 97

క. సంతత వితరణ నిర్జిత
సంతాన, నిరూఢసత్త్వసంతాన, దృఢ
స్వాంత, పరిశీలితాఖిల
కాంతకళాసాంత, దాంత, కాంతిజయంతా! 98

మాలిని.

సరసగుణవిధేయా, సారవిద్యాసహాయా,
పరమ నియమయుక్తా, భర్గపూజానురక్తా,
నిరుపమగుణసంగా, నిత్యపూర్ణాంతరంగా,
పరిచిత సదుపజ్ఞా, పాలితాత్మ ప్రతిజ్ఞా! 99

గద్య.

ఇది శ్రీ దుర్గాంబికా ప్రసాదాసాదిత కవితా విలాస భాసుర శ్రీమద హోబలామాత్యపుత్ర సుకవిజనమిత్ర సకల విద్యా నిధాన తిరుమల నాథాభిధాన ప్రణీతంబైన శైవాచార సంగ్రహంబను కృతి యందు ఆసనభేదంబును, విభూతి మహత్త్వంబును రుద్రాక్షజనన ధారణంబులును, సమ్మార్జనానులేపన ఫల విశేషంబును, రంగవల్లీ లక్షణంబును, అర్ఘ్యపాద్యాది క్రమంబును, అభిషేక విధానంబును, వస్త్రోపవీతాభరణ సమర్పణఫలంబులును, చందనాది గంధంబుల ఫల తారతమ్యంబులును, వివిధ తిరాక్షత ఫల వివరణంబును నన్నది ప్రథమాశ్వాసము.

శైవాచారసంగ్రహము

ద్వితీయాశ్వాసము

శ్రీపార్వతీశ దివ్య
శ్రీపాదాంభోజ నిత్యసేవా నియమా,
శ్రీపరివర్ధిత విపులయ
శా, పిల్లలమఱ్ఱి గన్నసైన్యాధీశా! 1

క. శివపూజకు సర్వార్హములై
భువి నెన్నఁగఁ బడినయట్టి పువ్వులుఁ బత్ర
ప్రవరములు వరుసఁ జెప్పెదు
వివిధ పురాణోక్తసరణి వివరించి తగన్. 2

గీ. మొదలఁ గాలోత్తరమున షణ్ముఖునకు భవుఁ
డానతిచ్చిన సరణి నుదాహరింతు;
నేకపుష్పంబు శివునియందిడినఫలము
సాధకులు మెచ్చ మునిలోక సంతసముగ. 3

క. సురుచిర గుణశీల తపో
భరితుఁడు నిగమాంతవిదుఁడు పాత్రుఁడునగు భూ
సురునకిడు కోటిహాటక
గురుఫలము శివార్పితైక కుసుమముననగున్. 4

గీ. పాత్రులకుఁ గోటికన్యల భద్రదంతి
వర్య సాహస్రములనిచ్చి వాజపేయ
శతము లొనరించు నరుఁడే సుకృతమునొందు
నాఫలముగల్గు నొకపువ్వ నభవుకిడిన. 5

క. పశుపతికి నొక్కపూవస
దృశమతి సర్పించిరేని త్రిభువనములఁ ద
ద్వశముగఁ జేర్చు సులభమా
విశేషఫల మింతకంటె వేఱద్ది ధరన్. 6

క. ఆందోళికాది యానము
లందును హార్మ్యంబులందు ననుపమ వనితా
సందీప్త కుచభరంబుల
యందును నరుఁ డుండుఁ బుష్ప హారునకునిడినన్. 7

మ. సకలానర్ఘ మణిప్రపూర్ణమగు నీ సర్వంసహాచక్రమున్
బ్రకట స్వర్ణగిరీంద్రమున్ వరనిధిన్ శాస్త్రద్విజశ్రేణి కె
న్నికగా నిచ్చినఁ దత్ఫలంబు నియతిన్ లింగార్పితంబైన య
య్యేకపుష్పంబు ఫలంబుకున్ సరియె వెయ్యోపాలికిందూఁచినన్. 8

గీ. యజ్ఞకోటి సహస్రంబు లధికనిష్ఠ
నరుఁడు చిరకాల మధికయత్నమునఁ జేయ
నేఫలంబది లింగదత్తైకపుష్ప
ఫలము వెయ్యగుపాలికిఁ బాటిగాదు. 9

క. ఇలలో నగ్నిష్టోమం
బులు వేయును వాజపేయములునూరు సమం
బులుగావు లింగపూజా
ఫలమున నొకపుష్ప కోటి భాగంబునకున్. 10

వ. మఱియు లింగపురాణంబునఁ జెప్పిన విధంబు. 11

క. అవునవగ కోటిగోవుల
నవనీ నిర్జరుల కొసఁగినట్టి ఫలంబుల్
శివలింగార్పిత పుష్ప
ప్రకర సహస్రాంశమునకుఁ బ్రతిగా వెంకున్. 12

క. జలమైనఁ బుష్పమైనను
శూలహరునకుఁ బ్రీతి మంత్ర మార్గంబులన

ట్లలవడ నిచ్చిన పురుషుఁడు
కులకోటుల నుద్ధరించు గురుతరమహిమన్. 13

వ. మఱియుఁ బుష్పవిశేషంబులు వానిలోనితారతమ్యములు వివరించెద

సీ. విరవాది రేల గన్నేరు తుమ్మి జిల్లేడు
తామర నందివర్ధనము జాజి
కడిమ యశోకము పొన్న కలువ మల్లియ ములు-
సంపంగి బకము కాంచనము గోఁగు
చెంగల్వ చెందొగ చేమంతి యుమ్మెత్త
కలిగొట్టు నల్లని కలువ పొగడ
నాగకేసరము కొండామర మోదుగ
కలివె మంకెన దేవకాంచనంబు

తే. వీని పుష్పంబు లెంతయు విశ్రుతములు
పుష్పజాతులలో శంభుపూజ సేయ
నని క్రియాసార మనియెడు నాగమమున
భువన హితముగఁ బలికె నా భవుఁడు కరుణ. 15

వ. మఱియు గ్రంథాంతరంబునఁ బలికినవిధంబు. 16

సీ. మల్లెలు తెల్లదామర పొన్న గోరింట
పారిజాతంబు గన్నేరుపువ్వు
కుందవర్ధనము పెగ్గుమ్మడి జిల్లేడు
నందుగు బకసుమబండ్డసరము
సురపొన్న యుమ్మెత్త కొరవి యశోకంబు
చేవంతి జాజి లక్ష్మివనంబు
తుమ్మియు తెల్లలొద్దుగ దర్భ కింజలు
వ్రాకుడు నందివర్ధనము పొగడ

తే. కపిల యీతెల్ల విరులలోఁ గరము పెద్ద
ములుక కలిగొట్టు గన్నేరు మోదుగ గగిసె
యెఱ్ఱలొద్దుగఁ గెందమ్మి యెఱ్ఱగలువ
యాదిగా నెఱ్ఱవిరులలో నభిమతములు. 17

గీ. వ్రాకుడును నేలతాడియు వారిజంబు
నల్లయుమ్మెత్తయును నిత్యమల్లికలును
మఱియు నెట్టఁగిపువ్వుల మదనవైరి
నర్చనము సేయనగు నభీష్టార్థసిద్ధి 18

గీ. పసిఁడి యుమ్మెత్త రేల సంపంగి ములుగొ
రింటయును గొండగోఁగును దింటెనయును
పూజ్యములు హేమదీప్తుల పువ్వులందు
నయము నల్లని విరులలో నల్లగలువ. 19

వ. మఱియుఁ గాలోత్తరమున. 20

క. తొలిసారి క్రొత్తవై కపు
వలపుగలిగి చీడలేక వాడక ఖండం
బులుగాని ముఖ్యపుష్పం
బులఁ బూజితుఁడై యభీష్టములు శివుఁడిచ్చున్. 21

క. అరయఁగ సుగంధిపువ్వులు
సురపొన్నలు నుత్పలప్రసూనంబులుఁగే
సరములు మోదుగ విరులును
బొరయును, సంవత్సరాంతమున బ్రాచివగున్. 22

క. కలువలు తొగలును నల్లం
గలువలు సిత నీలరక్త ఘనరుచిగలయా
నలినములు నాగకేసర
ములు పొన్నలు నేనునాళ్ళు పొరయవు ప్రాచిన్. 23

వ. ఇవి ప్రధానపుష్పంబులు. మఱియు వెట్టగలువ మెట్టదామర, క్రేంకణము, పచ్చతేగడ, గంటకలగర, నేలకలిగొట్టు, ఇరుగుడు, విజయా చతుష్కంబు, చాఁగ, బూరుగు, దేవదారువు, నివి మొదలైన పుష్పంబులు క్రొత్తగాఁదెచ్చి శివునకు నెల్లప్పుడు పూజించునది. 24

క. ధరణిని శశియును రవియుం
దిరమగు కాలమున లేదు నిర్మాల్యతదా
మరకనుచుఁ దత్వసార
స్థిరసంహిత నారదునకు శివుఁడెఱిఁగించెన్. 25

గీ. పసిఁడిపువ్వులు మోదుగు కుసుమములును
దులసి పత్రంబులును బిల్వదళచయములు
మాను గా శంభులింగంబు మఱియు మఱియుఁ
గడిగి పూజింపఁ దగునని స్కాందమనును. 26

వ. మఱియు మార్కండేయ పురాణంబునఁ జెప్పిన క్రమంబున పుష్పంబుల తారతమ్యము లెఱిఁగించెద. 27

ఉ. గన్నెరుకంటె నెక్కుడిల గచ్చలగొజ్జఁగిపువ్వు, దానిమిం
చన్నలినంబు, దానికి విశేషము లెన్నఁగ మూర్గుణంగు ల
భ్యస్మృతి జాజియుం బొగడయున్, శతవృద్ధిని దానికంటె, తా
నిన్నిటికంటె బిల్వమటు లెక్కుడుపూవుల కెల్లవానికిన్. 28

వ మఱియు శివధర్మోత్తరంబున నందికేశ్వరుఁడు వివరించిన విధంబుఁ జెప్పెద. 29

సీ. వివరింప జిల్లెడు విరులు వేయిటికంటె
గన్నెరుకుసుమ మగ్గలము మహిమ
గన్నెరు వేయింటికంటె నుత్కృష్టంబు
బిల్వపత్రంబు సంభృతవిభూతిఁ
దర్కింప బిల్వపత్రములు వేయిటికంటె
ననుభావమునఁ బద్మమతిశయంబు
మహిఁ బ్రశస్తంబు తామరలు వేయిటికంటెఁ
దెల్లతామరపువ్వుదీర్ణమహిమఁ
తే. పుండరీక సహస్రంపుఁ బుణ్యమహిమ
జరపుఁ జేమంతి తత్సహస్రము జయించు
నెలమి బకపుష్పమదియు, వేయింటిగెల్చు
మృదునిఁబూజింప వాసి యుమ్మెత్తపువ్వు.

క. దుత్తూర పుష్పదశశతి
కుత్తమమిల బ్రాఁకుడదియు నొకవేయిటికిన్
బొత్తూను వారిజమనా
యుత్తతఁ జిఱుదుమ్మి తత్సహస్రముఁ గెలుచున్. 31

గీ. ఎక్కుడిలఁ దుమ్మివిరులు వేయింటికంటె
నుత్తరేనట్టి వేయింటి కుత్తమంబు
దర్భవిరి; తత్సహస్రంబు తరము మహిమ
శంకరునిమీఁద నిడనొక్క జమ్మిపువ్వు. 32

వ. మఱి శమీపుష్ప సహస్రంబుకంటె నల్లవావిలి విశేషంబు. కృష్ణ నిర్గుండి సహస్రంబుకంటె ములుకపువ్వు ప్రశస్తంబు. బృహతి సహస్రంబుకంటెఁ దెల్లజిల్లెడు ప్రసూనం బతిశయంబు. శ్వేతార్క సహస్రంబుకంటెఁ బెద్దతుమ్మి కుసుమం బతిశయంబు. బృహద్ద్రోణ సహస్రంబుకంటె నల్లగల్వ యుత్కృష్టంబు నీలోత్పల సహస్రంబుకంటె సువర్ణపుష్పంబు పెద్ద. సువర్ణపుష్పంబుదక్క నీ చెప్పఁబడ్డ వృక్షసంభవ కుసుమంబు లన్నిటిలోపల భవార్చనా విధానంబునకు నీలోత్పలం బతి శ్రేష్ఠంబు. 33

గీ. దాసనపుఁబువ్వు మరువంబు దమనకంబుఁ
గడపపిరి పొన్నకుసుమంబు గౌరవమునఁ
దుమ్మివిరిసాటి ములుక పువ్వంబునకును
సరి దలఁప విష్ణుక్రాంతము సారమహిమ. 34

సీ. జిల్లేడు విరజాజి మల్లెజాజులకును
బాటి యుమ్మెత్త సంపఁగిగోఁగు
ప్రతియగు విజయ పుష్పము బిల్వపత్రికిఁ
బోగడ కల్గొట్టు నంబుజము తరము
సమము గన్నేరుకు పచ్చయును గొజ్జంగి గోఁగు
కొండగోఁ గగిసె బ్రాఁకుడును జూడఁ
దొగలు చెంగల్వయుఁ దగును త్తరేణికి
బకపుష్పసమము కేతకి (?) యుమల్లె

తే. వారిజంబు నశోకంబు వ్యాఘ్రపుష్ప
మునకు సరి, దానసంబును మొల్లవిరియుఁ
బొన్నలును బెద్దతుమ్మికిఁ బురుడువచ్చు
నాగమస్థితి తారతమ్యములుచూడ. 35

గీ. సమము లుమ్మెత్తపువ్వుకు సారమహిమ
నెన్ని చూడంగ మహిమించియున్న సూర్య
కాంతపుష్పంబు నమలి కూఁకటియు నాగ
కేసరంబును నిదిశాస్త్ర కీలితంబు. 36

గీ. మౌక్తికంబును వజ్రంబు మరకతంబుఁ
బగడయును నీలవైదూర్య పద్మరాగ
పుష్యరాగంబులాదిగాఁ బొల్చుమణులు
నల్లఁ గలువకు ధర సమానంబులండ్రు. 37

క. మొరలి మొఱగోఁగు నేరేఁడు
సిరికతో సరియాడు, గనెరు చెట్టుల పూవుల్
సరిజిల్లెడు పువ్వునకున్
దరమగు మఱి కృష్ణతులసి దళపుష్పంబుల్. 38

క. విరివిగల క్రొత్తకడిమియుఁ
బరువగు మోదుగును బుష్పపటలములోలిం
బొరి సంగ్రహించి గంగా
ధరునిం బూజింపమేలు తత్స్థానములన్. 39

చ. సనగలు రాజనంబులును జామలు దూసరి గోధుమంబులున్
మినుములు నన్నులున్ యవలు మించగుపీసిఫలాంకురాగ్రముల్,
మునుకొని శంభునిన్ వెదురు మోసులఁ బ్రాలనుపూజ సేయున
మ్మనుజుఁడు వొందు కేలకుసుమంబులఁ బూన్చినఁగల్గుఁ బుణ్యముల్.

చ. అనఁటి కణంబు మద్దియుగు నవ్విరులున్ ధరనాగనందినాఁ
బొనరినపువ్వులున్ గుసుమపువ్వులు మామిడి నంచివర్ధనం

బును గురువేరు పత్రములపువ్వులు వావిలిపువ్వు తెల్లదిం
టెంకుసుమంబునున్ బరిగణింపఁగ గన్నెరుకున్ సమానముల్. 41

క. పరికింపఁ దెల్లజిల్లెడు
విరి దింటెన దూల సరణి విరులిప్పవిరుల్
సరి యుమ్మెత పువ్వునకున్
దరమగుఁ జాతప్రసూనతతి శివునకిడన్. 42

గీ. జమ్మిపువ్వును గడపపువ్వంబు సమము
పాటి కలిగొట్టుపువ్వును జాదిపువ్వు
విజయ పుష్పంబు గన్నేరు విరికిబృహతి
పువ్వుసరి నాగ సంపంగి పొన్నవిరులు. 43

క. సరితామరకును సంపెఁగ
విరులును మల్లెలును గపిలవిరులును గురువే
ర్విరులును వెలిదామరలకుఁ
దరంబు వెలివారిజంబ తథ్యంబరయన్. 44

వ. మఱియు లింగపురాణంబునందు. 45

ఉ. అంధకవైరిచెప్పెను నార్యకు లోకవినింద్యముల్ సుదు
ర్గంధము లప్రసిద్ధములు ప్రాచివి వాడిన వస్త్వకీయముల్
గంధవిహీనముల్ శుచులుగాని వశుద్ధపుఁదావులిట్టి సం
బంధముగల్గునట్టి కుసుమంబులుగావని శంభుపూజకున్. 46

వ. మఱియు శైవపురాణంబునఁ బలికిన తెఱంగు. 47

గీ. భవుని నర్చింపవలయు శోభనముకొఱకు
జనులు శుభపత్ర పుష్పసంచయముచేత
గంధహీనంబులును నుగ్రగంధములును
నింద్యములు నైనయవి శుభనిందితములు. 48

క. పరువైన విరుల నిడఁదగు
హరునకు; హేయంపువిరులు నతియత్నమునన్

బూసిన విరులును మొగ్గలుఁ
బరిపాకము దప్పినవియుఁ బరివర్జితముల్. 49

గీ. పాలు మండ్లను గల్గిన పత్రచయము
నీళ్లలోఁగల బహుపత్ర నిచయములును
శంభుపూజకుఁ గావని చాటుచుండు
జనుల కెఱిఁగింపఁగాఁ గ్రియాసారమునను. 50

వ. మఱియు. 51

చ. దళములు పుచ్చినం బరువుదప్పినఁ బక్వము గాకయుండినన్
బొలుపు దొఱంగినన్ దొడిమ పోయినఁ గీటక కేశ రంధ్రస
మ్మిళితములైన చే వదలి మేదినిబడ్డను విశ్వరార్చనా
కలనకు నట్టిపుష్పములుగావు నిషిద్ధము లెట్టివేళలన్. 52

చ. దళములు గల్గి నాళసహితంబులుఁ గ్రొత్తలునై మనోహరం
బులునగు పక్వపుష్పములఁ బూజయొనర్పఁదగున్ మహేశ్వరున్
చెలువగునట్టి యుమ్మెతయు జిల్లెడుపుప్పును ముల్కపుష్పలున్
గలువయు నీరజంబు వెలిగా నిటఁజెప్పినవానిలోపలన్. 53

వ. మఱియు లింగపురాణంబునఁ బార్వతీదేవికిఁ బరమేశ్వరుఁ డాన
తిచ్చిన విధంబునఁ బ్రత్యేక పుష్పపూజా ఫలంబుల వివరించెద. 54

సీ. దేవాళిలో మహాదేవుచందంబునఁ
దారలలోన సుధాంశుకరణి
మృగసమూహంబులో మృగరాజుకైవడి
నఖిలౌషధులలోన యవలపగిది
సకలపానములలో సమృతంబుచాడ్పునఁ
బరఁగు నంగములలో శిరసుభాతి
నింద్రియంబులలోన హృదయంబురీతిని
విద్యలలో బ్రహ్మ విద్యకరణి

గీ. చెల్లుబడిలోన విరులలో నల్లగలువ
విరిప్రధానంబు దానినీశ్వరుని మనుజుఁ
డర్చనముచేసి చంద్రునట్లధికకాంతిఁ
దనరి నిర్మలుఁడై గణత్వము వహించు. 55

సీ. హరునల్లగలువలనర్చించి రవికోటి
రుచితనుఁడై కామరూపియగును
దొగలఁ బూజించి చెందును రుద్రలోకంబు
శుద్ధరూప గణప్రసిద్ధి గాంచుఁ
బచ్చని కలువల భజియించిలోక వి
ఖ్యాతుఁడై శూలభృద్గణతఁ దాల్చు
నెఱ్ఱగన్నేరులను హితభక్తి సేవించి
సకలసంపదలు నిష్టములుఁ బడయు

గీ. నిష్టఁ గనకంపుచాయ గన్నేర్లఁ గొలిచి
యణిమ మొదలగు సిద్ధుల కాస్పదమగు
గిరిశు పురినుండుఁ దెల్లగన్నేరులఁ బూన్చి
నిలుచు మనుజుండు శంభుమందిరమునందు. 56

క. కలిగొట్టు విరులచాయం
గల గన్నేరు విరుల శంభు ఘనతరభక్తిం
గొలిచి ప్రభగలిగి దురితా
వలిఁ దొఱఁగి నరుండు శివునివలె మోదించున్. 57

క. శంకరుని మీఁద మనుజుఁడు
కుంకుమ పట్టెళ్ళు పెట్టి గురుతరమహిమా
లంకృతుఁడై ప్రాపించును
సంకల్పిత సిద్ధుఁడగుచు శంభుపదంబున్. 58

ఉ. గన్నెరుపువ్వు లెక్కుడిలఁగల్గిన విశ్రుతపుష్పజాతులం
దన్నిటికిన్ శివున్నియతి నవ్విరులన్నిటఁ బూజసేయ న
త్యున్నతి నేనువర్ణముల నొప్పగుమంత్రము లుచ్చరించనే
నన్నరుఁడొందు శాశ్వతశివాంచిత లోకవిహారసౌఖ్యముల్. 59

సీ. చేవంతి విరుల నర్చించి శాశ్వతలక్ష్మి
నణిమాది గుణయుక్తుఁడై చెలంగు
నలలిత జ్ఞాన కీర్తులు గల్గి మోదించు
నాదివర్ధనము లున్నతి ఘటించి
పొన్నపుష్పంబులఁ బూజించి దివ్యాబ్ద
ములు నందనారామమున సుఖించు
కేలపువ్వులఁ బూన్చి కాలంబు ధరియించు
శ్వేతుని కరణి నక్షీణశక్తిఁ

గీ. దుమ్మికుసుమంబులర్పించి సమ్మదమున
నధిగతైశ్వర్యుఁడై యుండు నభవుపురిని
నయుత గోదాన ఫలమంది హరునిఁ జేరు
ములుక పువ్వుల నరుఁ డీశు ముదితుఁ జేసి. 60

వ. మఱియు నరుఁడు తెల్లని యుమ్మెత్తపువ్వుల నొక్కమాఱు లింగార్చనంబుచేసి లక్ష గోవుల దానంబుచేసిన ఫలంబువడసి శివలోకప్రాప్తుండగు. రక్తవర్ణంబులైన ధుత్తూర పుష్పంబులం బూజించి కోటి గోదాన ఫలంబులఁ బ్రాపించి శంభు భవనంబునకుఁ బోవు. నల్లని ధుత్తూర ప్రసూనంబులఁ బూజించి శతకోటి గోదాన ఫలంబుఁ జెంది యింనుధరునిఁ జేరు. పచ్చని యుమ్మెత్త కుసుమంబులర్పించి యొక్క న్యర్బుదంబు గోవుల నిచ్చిన ఫలంబుగాని శంకరునిం గదియు. సువర్ణ వర్ణధరంబైన కనక కుసుమ నికాయంబునఁగి యొక్క మహాఖర్వంబు గోవుల దానంబునఁగల్గిన ఫలంబుగైకొని మహేశ్వర పదంబునఁ బ్రమోదించు. ప్రభాతంబున నుమ్మెత్తవిరుల లింగార్చనంబుచేసి పదివేల సూర్యుల తేజంబు వడసి శివలోకంబున వసించు. 61

గీ. కణపపువ్వులఁ బూజించి ఘనతమించి
చేరు దేహాంతమున సదాశివుని నరుఁడు
పరమగతినొందు మోదుగు విరులగంధ
జలము చిలికించి భవుని నర్చనముచేసి. 62

క. శ్వేతార్కంబుల శంకరు
నాతతమతిఁ బూజసేయు నానరుఁడు లస
చ్చాతుర్య జ్ఞాన సుఖ
స్వాతంత్ర్యము వడయు జగతి సర్వజ్ఞుండై. 63

గీ. గంధయుక్తంబుగాఁగ నగ్గలపునియతి
శివుని జిల్లేడు విరుల నర్చించి నరుఁడు
కామరూప గణత్వంబు ఘనతఁ దాల్చి
శంభులోకంబునందుండు సారమహిమ. 64

క. [1] పారిజపు (?) విరుల గంధపు
నీరమున విదిల్చి శంభునిం బూన్చి నరుం
డారయ గణాధి పత్య
శ్రీరమ్య విభూతిదాల్చు శివలోకమునన్. 65

సీ. బకపుష్పములు గంధభావితంబులుచేసి
యర్పించిరేనియు నడ్డసరము
పుష్పంబు లిడియును బొన్నగంటిదిచాయు (?)
దూర్వాంకురములతో దొగయుదీప్తి
గలుగు వావిలిసుమంబులు సమర్పించియు
బరిపక్వమగుచుఁ జంద్రిరముచాయ
దనరు కాంచనముఁ బత్రములఁ బుష్పచయంబు
చెల్లించియును మణిచిత్రితంబు
గీ. లగు సువర్ణ ప్రసూనాది కార్చనమున
వఱలు భవుకృప గణపతిత్వమున నరుఁడు
కామరూపగణంబగు గంధవారి
విడిచి మల్లియలుం దగు విరులుఁబూన్చి. 66

సీ. నరుఁడు జాజుల మంకెనల సుగంధులఁగొల్చి
యట మహాబలగణంబై వసించుఁ
జపల గణంబగుఁ సంపంగి పుష్పంబు
లను నీరుగోరింటలను భజించి

---

1 వారిజపు

కురువింద కమ్మక్రొవ్విరుల నర్చనచేసి
యతిముఖ గణమున నతిశయిల్లు
దర్భపుష్పములను బత్రములు మొల్లలు గూర్చి
హేమకూట గణాఖ్య నేపుమిగులు

తే. రెల్లు పువ్వుల నడవిలో మొల్లవిరుల
దానసంబులఁ బూజించి తనరుచుండు
యతిగణాఖ్యత శివుకృప నంది మఱియు
శివునిలోకంబునందు సుస్థిర విభూతి. 67

క. బొట్టుగులుఁ బొగడపువ్వులు
నిట్టలమగు భక్తి శివునకిడి వకుళాఖ్యన్
నెట్టన చరించు గణమై
గట్టిప్రతాపమున శంభుకడఁ గింకరుఁడై. 68

క. సకల ప్రసూనజాతుల
నకుటిలమగు భక్తి శివుని నర్చించిన యా
సుకృతంబు చేరు నెప్పుడు
సుకరములగు గోఁగువిరుల సుస్థిరపూజన్. 69

గీ. జాదులుత్తమములు ప్రదోషములయందు
నర్థరాత్రంబు మల్లియ లభినుతములు
కథితములు రాత్రులుమ్మెత్త గణపవిరులు
శివునిఁ బూజింప దివము లెల్లవియు మేలు. 70

గీ. యోగ్యములు జాజిపువ్వంబు లొక్కజాము;
గన్నెరులహర్నిశములందుఁ; గలువపిండు
తొగలుఁ బొన్నలు నేనాళ్ళుఁ దొంగలించుఁ;
దనరు మోదుగు విరులుఁ బద్మములు నెపుడు. 71

గీ. తాన విరులుగోసి తగనొక్కమఱియైన
శివుని మానవుఁడు భజించెనేని
తత్ప్రసూనపూజ తానె గైకొను నిష్ఠ
శంకరుండు భువన శంకరుండు. 72

చ. ఇలఁ జెలువొందెడి శాస్త్రముల నెన్నఁగఁ బడ్డవి యెన్ని తోయజ
స్థలజములైన పుష్పములఁ దత్ప్రసవంబుల లింగపూజనం
బలపడఁజేయ మెత్తు మఱియన్నిటికిన్ శిరసావహింతు స
త్యలఘువిభూతిభావమున నర్పితముల్ దగఁ జేసి రేనియున్. 73

కం. ఈవిధముగ నొప్పగ న
న్నేవాఁడర్చించుఁ బార్వతీ! యతఁడొందన్
బావనమహిమను శివలో
కావాస విశేషసౌఖ్య మఘదూరుండై. 74

వ. మఱియు స్కాందపురాణంబునఁ జెప్పినవిధంబు వివరించెద. 75

తరువోజ

ఒక్కొక్క కుసుమమ్ము నొగినీశుకిడఁగ
నేఫలంబని చెప్ప నెల్లశాస్త్రములు
తక్కక సిద్ధించుఁ దత్క్రమంబుగను
దత్ఫలత్రిగుణంబు దండలర్పింప
నొక్క వెయ్యంటె నీలోత్పలంబులను
నొనరు మాల్యము నరుండ గ్రుసన కొసఁగి
చిక్కన శివపురస్థితిఁ గల్పకోట
శత సహస్రములుండు శంభుసంబోలె. 76

ఉ. ఆయతభక్తియుక్తిఁ ద్రిపురాంతకు శంకరు నల్లగల్వలన్
వేయును నూట నెన్మిదిట విశ్రుతభంగి భజింప మానవుం
డాయభవుండు తానయయి యద్భుతవైభవ సంపదున్నతిం
బాయక శంభుసన్నిధి నపారసుఖంబుల నొందు నెప్పుడున్. 77

వ. మఱియు శివలింగంబునందు నర్క పుష్ప కల్పితంబులైన మాల్యంబు
లిడిన నరుండర్క సమానుండై శివలోకమున కరుగు. గన్నేరు
పువ్వులఁ బ్రకల్పితంబులైన దండలిడి శుద్ధసువర్ణసదృశ విగ్ర
హంబు ధరించి యోగియై భవుపురంబున సుఖించు. ధుత్తూర
కుసుమశతంబునఁ బూజించి సదాశివపురంబునఁ బునరావృత్తిలేక
నిలుచు. మొల్లల వేయింట నర్చించి శంభు భవనంబునఁ బ్రమో
దించు. నీలోత్పల సహస్రంబుల నర్చించునతం డైహికాముష్మిక

శ్రీసమృద్ధుండై రుద్రలోకంబున వసించు. శివనామ సహస్రంబునఁ దామరల వేయుటఁ బూజించి శంకరపదంబుఁ గాంచు. జాతులపోత్తర శత సహస్రంబులఁ బూజించి శంభు భవనంబునఁ బ్రమోదించు. మఱి శివధర్మోత్తరంబునఁ జెప్పిన తెఱంగు వివరించెద. 78

గీ. భవునకుమక సుగంధ పుష్పములతోడ
నవ్యముగ జాజివిరుల మండప మొనర్చి,
విమలపుష్పవిచిత్ర యానములతోడ
శివపురంబున కరుగు మానవుఁడు నియతి. 79

గీ. అర్చనాసక్తి నియమ విన్యాసగతుల
ఫలము వినాను సారసంప్రాప్తమగుట
దెలియవలయును శివధర్మ లలితచిత్త
ధుర్యపాంశిత్య మహితు లస్తోకమహిమ. 80

వ. మఱియుఁ గ్రియాసారంబునఁ జెప్పినవిధంబు. 81

క. విరిపువ్వులు బత్రంబులుఁ
బొరిపోరిఁ దన్మాత్రపూర్వముగఁ గట్టి నరుం
డిరవొందు భక్తితోడుత
హరునిం బూజింపఁదగు సదా తత్ప్రాప్తిన్. 82

గీ. పట్టు దేవాంగమగు తంతుపటలి, చీని
పద్మసూత్రంబుఁ గార్పాసఫలజ మరంటి
చొరువునను గల్గు వీనిలోఁ జులకఁజూచి
విరులు గట్టంగ నుత్తరోత్తర ఫలంబు. 83

వ. మఱియు స్కాందపురాణ భాషితంబు వివరించెద. 84

క. తనపెట్టిన యారామం
బునఁ బుష్పములొండె శైలముల విరులొండెన్
వనజంబులొండె నెందై
నను దొరకినవొండె శంభునకు నీవలయున్. 85

వ. ఇది పుష్పపూజా విశేషంబు. మఱి శివలింగ పూజనంబునకు విశేషంబులగు పత్ర నిచయంబులును, వాని ఫల తారతమ్యంబులును క్రియాసారంబునఁ జెప్పిన విధంబు వివరించెద. 86

ఉ. మారేడు జమ్మి శ్రీతులసి మామిడిబోడసరంబు దర్భనా
నేరెడు తెల్లగన్నెరు వసిదవనంబును మాదిరేకులు
న్దూరువముల్ కలంజములునుం దవనంబును బచ్చయిందుగున్
వారిజ ముత్తరేను మరువంబును బత్రములందు ముఖ్యముల్. 87

సీ. తపసిపత్రము దర్భ ధాతకిపత్రంబు
పంచబిల్వములు సంపంగిదలము
తులసులు రెంటును దూర్వాంకురంబులు
జమ్మిపత్తిరి సరోజదళములును
మారేడు రేకులు నేరెడాకులుఁ బచ్చ
మామిడి చిగురాకు మాచిపత్రి
గుమ్మడి రేఁగు పెగ్గుమ్మడి హరిక్రాంత
కలివె పత్రము నెలుక చెవియాకు

తే. లివియు మొదలైన పత్రంబు లీశ్వరునకు
నర్పితముసేయఁ బుత్ర పౌత్రాభివృద్ధి
యగునటంచును మునికోటి కాదరమున
నభవుఁడానతియిచ్చె గ్రంథాంతరమున. 88

క. కురువేరు వట్టివేరును
గుఱియగు మూలములఁ దన్ను గుఱిగొనిపూన్పన్
గఱకంఠుఁ డిచ్చు శుభమని
మఱియును గ్రంథాంతరమున మానుగఁ జెప్పెన్. 89

గీ. కలివెచెట్టు వెలఁగ కపిల వావిలి కొండ
మామిడనఁగఁ దత్సమములు గానఁ
బంచబిల్వములని పల్కె మార్కండేయ
మునివరుండు సర్వమునులతోడ. 90

గీ. పండినవియైన నెండినఁ బ్రాచివైన
బిల్వదళముల శంకరుఁ బ్రియమెలర్ప
నర్చనము సేయ దురితాళి యణఁగుననుచు
నారదునిఁగూర్చి రవిపురాణమునఁ బల్కె. 91

గీ. భవునఖండబిల్వ పత్రంబు నెవ్వఁడు
భక్తిఁ బూజసేయు బ్రియతుఁ డగుచుఁ
గృతకబుద్ధిగాక కృష్ణాష్టమీతిథి
నతఁడు బ్రహ్మహత్య నపనయించు. 92

క. హరహరయంచు మహానిశి
హరుని న్మారేడుపత్రి నర్చించినయా
నరుఁడు పితృ మాతృవధ ముఖ
దురితంబులఁ దొలఁగి శివునిఁ దుదిఁ బ్రాపించున్. 93

ఉత్సాహ.

హరుని బిల్వపత్రముల సహస్ర సంఖ్యభక్తితో
నరుఁడు పూజచేసి పడయు నాకకేశలోకమున్
బరమపుణ్యుఁ డెప్పుడనుచుఁ బల్కె స్కాందసరణియం
దరుదుగాఁగ మును కుమారుఁ డాదిమునుల కర్మిలిన్. 94

క. ఖండేందుధరుని కొఱకయ
ఖండంబగు బిల్వపత్రకముఁ బూన్చినరుం
డుండును శివపురినని మా
ర్కండేయమునందుఁ బలుకు ఘనతరమహిమన్. 95

క. పంచాక్షర మంత్రంబునఁ
బంచాననుఁ శివుని బిల్వపత్రంబులన
ర్చించిన యానరుఁడు వినో
దించుఁ శివలోకమున నతిస్థిరమహిమన్. 96

గీ. గంధపుష్పాన్వితముగ లింగమునుభక్తి
మారేడనుపత్రిఁ బూజించి మానవుండు
శివపురంబున దివ్యయోషిత్సహస్ర
పరివృతుండయి సౌఖ్యసంపదలనొందు. 97

క. శంకరుని నొక్కమాఱి సా
యంకాలము బిల్వపత్రి నర్చించి నిరా
తంకైశ్వర్య జ్ఞానా
లంకృతుఁడై యతఁడు శశికలాధరుఁ జేరున్. 98

క. పూతాత్ముఁడగుచుఁ బురుషుఁడు
భూతాధిపు దూర్వములను బూజించిమహా
పాతకములెడలి శివపురి
నాతత మతినుండు నిర్మలాత్ముండగుచున్, 99

గీ. పాల మజ్జన మొనరించి పార్వతీశు
దూర్వములఁ బూజచేసిన ధుర్యయశుఁడు
సురభి గంధయశుండుఁ దేజోయుతుండు
నగుచు సర్వజ్ఞతాస్ఫూర్తి నతిశయిల్లు. 100

క. తెల్లని దుర్వాంకురములు
చల్లని గంధమును నట్టిసర్వజ్ఞునకున్
జెల్లించిన నరుఁడుండును
సల్లలిత విభూతి నభవసదృశుండగుచున్. 101

ఉ. కుంకుమ పంకయుక్తమయి కోమలమై చెలువొందునట్టి దూ
ర్వాంకురరాజి శంకరుని నర్చనచేసిన మానవుండు ని
శ్శంకతనుండు మృత్యుభయ సంకటదూర విభూతినొంది యే
వంకనుదానయై శివునివాసమునందుఁ గలుండు వేడుకన్. 102

సీ. శివునుగంధములతోఁ జేమంతి పత్తిరి
నర్చించి తేజస్వియగు నరుండు
గంధధూపయుతంబుగాఁగ వావిలిపత్రి
నెమ్మిఁబూనిచి శివనిష్ఠఁగాంచుఁ
బడయు గాణాపత్యపద మర్కదళముల
నభవునిఁ బూజించి విభవముగను
మాకంద దళపూజ మహనీయ రాజసూ
యాశ్వమేధఫలంబు లందుచుండు

గీ. ఏకదళమాత్ర తులసి నయి 'శ్రమఁగొల్చి
వరుస ముయ్యేడుతరముల వంశభవుల
నుద్ధరించుచు నరుఁడు నిత్యోత్సవమున
శంభులోకంబుఁ జేరు నిస్సంశయంబు. 103

చ. కలరిగపత్రిన్ దురిత ఖండనశైవ పదప్రతిష్ఠయున్
గలుగు సుగంధయుక్తి నొడికంబుగ ధూపితమైన యుత్తరే
న్దళముల శంభుధామము గణప్రముఖత్వము రుద్రలోకమా
సులభము కొండమామిడి విశుద్ధదళావలి నీశ్వరార్చనన్. 104

గీ. గంధధూపాన్వితముగ లింగంబు నియతి
జమ్మిపత్రిరి నొక్క-మాసంబు మనుజుఁ
డర్చనము చేసి శూలభృత్తనఁగఁ బరఁగి
గణములకు ముఖ్యభావంబు ఘనతఁ దాల్చు. 105

క. దమనంబున శివలింగము
శమయుతుఁడై పూజచేసి శంకరుకరుణన్
దమనకనామ గణంబై
యమములచే నతఁడు పూజలందుచు నుండున్. 106

క. మరువంబులఁ బూజించుచుఁ
బరమంబగు భక్తియుక్తి భజియించి తుదిన్
బరిపూజ్యుఁడగుచు నంతను
నరుఁడమరులచే మరుద్గణమ్ములచేతన్. 107

క. మృదువైన మాచిపత్రిరి
మదనారిం బూజచేసి మానవుఁడొందున్
ముదమున మహదైశ్వర్యము
సదమల విభవంబు శంభు సాయుజ్యంబున్. 108

సీ. పూజింపవలయు శంభునిఁ బుష్పచయమున
విరులు లేకున్నఁ బత్రియు మేలు

దళములబ్బకయున్న ఫలములైనను లెస్స
    యవియు నసంభవంబయ్యెనేని
తృణలతా గుల్మౌషధివ్రజంబు శుభంబు
    వీని లేమిని మూలవితతియొప్పఁ
దదభావమున భక్తితాత్పర్యయోగంబు
    పరిపూర్ణ నిత్య శోభనకరంబు

గీ. హరుని నర్చింప వీనిలో దొఱకినట్లు
సుస్థిరంబైన భావసంశుద్ధి గలిగి
శివుని భజియించు నరునకుఁ జిరుఁజువ్వె
భోగమోక్ష విభూతు లంకృతముగాఁగ. 109

ఉ. హస్తములందు వస్త్రమున నాముదపాకున జిల్లెడాకునన్
న్యస్తముచేసి తెచ్చిన దళావళియున్ గుసుమవ్రజంబులుం
శస్తముగాదు, వీనిఁగొని శంకరుపూజ యొనర్చెనేని సు
వ్యస్తముగాఁగఁబోవు నొకయబ్దసహస్రములైన పుణ్యముల్. 110

వ. ఈ క్రమంబున శివలింగంబునకు మనోహరంబుగాఁ బూజ యొనరించి తదనంతరంబ ధూపంబు సమర్పించునది. తత్క్రమంబు క్రియాసారంబునఁ జెప్పిన తెఱంగు నెఱింగించెద. కనక రజత తామ్రాది లోహంబులనొండె మృణ్మయంబుననొండె డమరుకాకారంబుగా ధూపపాత్ర నిర్మించునది. 111

గీ. చందనంబు కచోరంబు సజ్జరసము
కోష్ఠువగరు జటామాంసి గుడము నఖము
శర్కరాక్షుద్రములు వీని సంగ్రహించి
ధూప మొనరింప నుత్తమ ధూపమండ్రు. 112

సీ. అగరును లక్క యందుగు చెక్కరాబువ్వ
    కప్పురంబును లవంగంపుఁజెక్క
కురువేరు ముస్తెలు గుగ్గులంబేలకుల్
    మలయజాతము జటామాంసి నఖము

సరళదారువు సుకోష్టము గ్రంథితగరమ్ము
శర్కర వటివేళ్లు జాజికాయ
మారేడుపండు కచోరంబు మహిసాక్షి
యననొప్పు నిరువదియును ఘటింప

గీ. రాజితంబగు నివి ధూపరాజమనఁగఁ
గోష్టు చందన కర్పూర గుగ్గులములు
నగరు ఘృతమును దేనెతో నందుగూర్ప
సిద్ధధూపంబునాఁగఁ బ్రసిద్ధికెక్కు. 113

సీ. తగుదారువును హరీతకి జటామాంసియు
గుగ్గులంబదియు నొక్కొక్కపాలు
భద్రముస్తైలు నాల్గుభాగంబులును బుల
కండంబు పదియును రెండుపాళ్లు
గుడములోని సగంబు కోష్టువభాగంబు
పాషాణకుసుమంబు భాగయుతము
దానికి లక్క సమానమై విలసిల్లు
నఖమేనుపాళ్లు వర్ణనకునెక్కు

తే. నిన్నియునుగూర్చి యెన్నిక నెసఁగునదియు
ధూర్జటికిఁ బ్రియము దశాంగ ధూపమనఁగ
నిట్టి ధూపచయంబునం దేదియైనఁ
గూర్చి యర్చింపవలయు భర్గునకుభక్తి. 114

క. ధరణీసుర వరులకు నీ
ధరణీతలమెల్ల ధాన్యధనయుక్తముగా
గురునిష్ఠ నొసఁగు ఫలములు
హరునకు నీధూపచయము లర్పింపనగున్. 115

గీ. ఘృతము తగఁగూర్చి ప్రీతి గుగ్గిలపుధూప
మర్ధమాసంబు శివునకు నర్పితంబు

సేయు నెవ్వాఁడు వాఁడుండు శివపురంబు
నందు శాశ్వతమైన సౌఖ్యమును గలిగి. 116

గీ. సర్జరసమున ఘృతమున శంకరునకు
ధూపమిడి సప్తభవముల దుష్కృతమును
భస్మమొనరించు నరుఁడీశు భవనమునను
గోటి వేలేళ్లు నిలుచునెక్కుడు విభూతి. 117

క. మహనీయ మహిమ శంభుని
గృహమున వసియించు నరుఁడు ఘృతయుక్తముగా
మహిసాక్షి ధూపమిడి ప్ర
త్యహమును గణకోట్లుగొలువఁ దాఁ బ్రమథుండౌ. 118

క. మలహరునకు బిల్వంబుల
ఫలసారము నేతఁగూర్చి పాపనమహిమల్
వెలయఁగ ధూపంబిచ్చినఁ
గలుగును గోకోట్లదాన ఘనపుణ్యంబుల్. 119

వ. తదనంతరంబ దీపంబులకుఁ గనకరజతాది లోహంబులఁ జిత్రా
కారంబులుగాఁ బాత్రంబులు పెక్కువిధంబుల నిర్మించి యందు 120

ఉ. మానుగఁ బత్తివత్తినగు మానితసిద్ధులు పట్టువత్తిను
జ్ఞానకరంబు వీనిఘనసారరజస్సముదాయ గర్భముల్
గానొనరించి మంచికపిలాఘృతముందగనించి దీపమీ
శానునకెత్తఁ గోటిగుణసంచితపుణ్యఫలంబు చేకుఱున్. 121

సీ. కపిలనేఁత సాత్వికంబగు దీపంబు
రాజసంబు తైల యోజితంబు
తామసంబు నేయి తైలంబుఁ గూడిన
మానుషాఖ్య మితరమైన నేఁత. 122

క. సకలద్రుమ బీజంబులఁ
ప్రకటంబగు తైలయుక్తిఁ బరఁగుంబైశా
చికమనఁగ దీప మీశ్వరు
నికి నిడినను దామసంబు నింద్యంబెంకున్. 123

గీ. ఈక్షితిఁ బ్రశ స్తమైనట్టి వృక్షబీజ
తైలములలోన నొకటి తనరుచుండు
నిప్పునూనియు దాన సర్వేశ్వరునకు
దీపమర్పించి రేఁ బాయుఁ బాపచయము. 124

గీ. ఒకరు రెండుమూఁడు నొకటియైనను
అంగుళములఁ బొడవు లమరునట్టి
దీపశిఖలఫలము దీపించును త్తము
మధ్యమాధమ ప్రమాణములను. 125

క. పగలెత్తు దీపములకున్
ద్విగుణంబు ఫలంబు రాత్రి దీపంబిడినన్
మిగుల విశేషం బెన్నిక
కగు ఫలము పదింట మీఁద నటనైన్నినన్. 126

చ. కరము వినీతి నీశునకుఁ గార్తికమాసము దీపమాలికల్
పరగుఘృతంబు నించి తగుపాత్రల నెన్నిటనెత్తు నన్నివేల్
వరయుగముల్ వసించుఁ దనవంశమువారును దానుఁగూడికం
కరపురిఁ గోటి సూర్యుల యఖండరుచిన్ మనుజుండు పెంపునన్. 127

క. నిమిషార్థ కాలమైనను
నిమిషంబైనను ఘృతంబునించిన దీపం
బమర నిడి నరుడు శివపురిఁ
దెమలఁడు శతకోటి సంఖ్య దివ్యాబ్దంబుల్. 128

వ. తదనంతరంబ కాహళ పటహ శంఖ భేరీ జయఘంటికాది శింజితంబులగు పంచమహావాద్యంబుల నృత్తగీత ప్రబంధంబుల వినోదంబు సలిపి ఛత్ర చామర వ్యజనదర్పణాద్యుపచారంబుల మహోత్సవం బొనరించి నరుండు శతకోటి దివ్యయుగంబులు రుద్రలోకంబు వడయు. పంచాక్షరీ మంత్రోపాసనంబు సేయునది. తన్మహిమ యెట్టిదనిన. 129

సీ. హరదృఢజ్ఞాన శక్త్యాత్మకంబని యెద్ది
నగ(డు)చ్చరించి తన్మయతగాంచు
నిగమోక్తమని యెద్ది నిఖిల దేవర్షులు
సంచితగతి నాదరింపినారు
మనన సంత్రాణ ధర్మమున మంత్రములలో
నధికాధికంబేది యరసిచూడ
నేమంత్రమునయందు నెల్లమంత్రంబులు
పొరిపొరి నణఁగుచుఁ బుట్టుచుండు
తే. నెఱిఁగి పఠియింప నధికారు లెల్లవారు
బతిత చండాల దుర్వృత్తి పాపయుతులు
నభవులోకంబుగాంతురెయ్యది జపించి
యా మహావిద్య యొప్పు బంచాక్షరంబు. 130

వ. అట్టి పంచాక్షరంబు సద్గురుపరంపరాగతమైన నభిమత ప్రదంబని వాయవ్య సంహితబలుకుఁ మఱి గ్రంథాంతరంబునఁ బలికిన తెఱంగు. జపమాలికా తారతమ్యంబును నాయాదిక్కుల మొగంబై జపంబు సేయునగు ప్రయోగ సిద్ధియు వివరించెద. 131

సీ. జపమంగుళులనెన్నఁ జను నొక్కటొక్కటై
యా రేఖల నొసర్ప నష్టగుణము
పుత్రజీవంబులఁ బొసఁగుఁ బదింతలై
శంఖరత్నంబుల శతగుణంబు
విద్రుమ వితతిచే వేయుగుణంబులు
పటికంపుఁ బూసలఁ బదియువేలు

వెలయుంగ ముత్తియంబుల లక్షగుణములు
అటఁ బదిలక్షల జ్ఞాక్షములను

గీ. పాటిగాఁ బైఁడిపూసలఁ గోటివృద్ధి
తనరు శతకోటిగుణములై దర్భముళ్ళ
నగణితంబగు ఫలము రుద్రాక్షములను
నక్షమాలిక లొనరింప నలరువీన. 132

సీ. వాసవముఖమైన వశ్యసంసిద్ధియా
వహ్నికి నెదురైన వ్యాధు లెడలు
యామ్యాభిముఖమైన నాభిచారికవృత్తి
నిరృతి మోమున శత్రునిచయ మణఁగుఁ
బశ్చిమముఖుఁడైనఁ బ్రబలు నర్థంబును
గాలి మోమైన నాకర్షణంబు
కౌబేరముఖమైనఁ గలుగు శాంతిస్థితి
యీశాను ముఖమైన నెనఁగు ముక్తి

గీ. కాన నాయాయి దిక్కుల క్రమ మెఱింగి
ప్రణవ పంచాక్షరీమంత్ర భవ్యజపము
గరిమఁ గావించి పడయు సంకల్పసిద్ధి
నరుఁడు దృఢభక్తి భవుని డెందమున నిల్పి. 133

చ. పరహిత సచ్చరిత్ర, నిరుపాధిక భూరిదయా విచిత్ర, స
త్పురుషవిధేయ ధీవిభవ, పోషితబాంధవ, బంధురక్షమా
భరిత నిజాంతరంగ, భవపాదసరోరుహ మత్తభృంగ, సు
స్థిరసుగుణాభిరామ, పరిశీలిత శైవ మహాగమక్రమా! 134

క. లింగావధాన సంతత
సాంగత్య పవిత్రమానస స్ఫుటలీలా
జంగమ మయయుత లింగా!
అంగీకృత వినయ విశ్రుతౌదార్యనిధీ! 135

తోటకవృత్తము

భూనుత కీర్తి విభూతివిశేషా !
మానిత సత్యసమన్వితభాషా !
మానుషదీప్తి సమాహితవేషా !
మానరమానుపమాన విభూషా ! 136

గద్యము.

ఇది శ్రీ దుర్గాంబికా పరప్రసాదాసాదిత కవితా విలాస భాసుర శ్రీమద హోబలామాత్యపుత్ర సుకవిజనమిత్ర, సకల విద్యావిధాన తిరుమల నాథాభిధాన ప్రణీతంబైన శైవాచార సంగ్రహంబును కృతియందు శివపూజావిశేషంబులకు వివిధ కుసుమంబుల ఫల తారతమ్యంబులును, లింగార్చనా యోగ్యంబులగు పత్ర ఫల మూలౌషధి వివిధ తిలాక్షత దూర్వాలక్షణంబును ధూపదీప వాద్య నృత్యగీత ప్రబంధ వివిధ వినోద క్రమంబును ఛత్రచామర వ్యజన దర్పణాద్యు పచారంబును బంచాక్షరీ మంత్రోపాసన మహిమయు నన్నది ద్వితీయాశ్వాసము.

ఓమ్

శైవాచారసంగ్రహము

తృతీయాశ్వాసము

క. శ్రీమత్పంచాక్షర జప
సామర్థ్య దృఢీకృతాత్మ సంకల్ప,కళా
ధామ, నయసీమ, వినయర
మా మహిమోద్దామ, గన్నమంత్రిలలామా! 1

వ. తదనంతరంబున నంబికా మనోహరునకు నైవేద్యంబులుసేయు ద్రవ్యవిశేషంబులు వినుము. రచియించు తత్క్రియంబును కనక రజత కాంస్యలోహంబుల నిర్మించిన పళ్లెంబులను స్థావర లింగంబులకు యథాశక్తి క్రమంబునఁ, బాణ లింగంబునకుఁ దద్విహిత పరిణామంబునుగా నివేదించు తత్క్రియంబును వీరతంత్రంబునఁ బితామహునకు నీశ్వరుం డానతిచ్చిన తెఱంగు వివరించెద. 2

గీ. దూసవడ్లును యవలు గోధుమలుఁదెల్ల
రాజనంబులుఁ గొఱ్ఱలు రాజనములు
నల్లవడ్లును బెనురాజనాలు మంచి
వెదురు బియ్యంబు మేలు నైవేద్యమునకు. 3

సీ. మెఱుఁగుదాఁకఁగ నొయ్య మెత్తచేసినఁ గొస
విఱుఁగక తెలుపాఱు వెలఁది ప్రాలు
నల్లనీరువడంగ నయముతో నల్లనఁ
గడిగి నానఁగ నిచ్చి క్రమముతోడ

వస్త్రపూతంబైన వారి మృత్పాత్రమాది
కస్థాలి నెసరునుగా ఘటించి
కేశ యుక్తంబులు క్రిమిజుష్టములుగాని
చిటులని కట్టెలఁ జిత్రభంగి

గీ. యత్నమున వండ నది దేవలాన్నమండ్రు
ప్రాలకును పాలు మున్మడి పాలలోన
సగము వెన్నయు నందులో సగము పెసర
పప్పుఁ బచియింపఁ బరమాన్న మొప్పు మిగులు. 4

గీ. పెసర పిండికి నినుమడి బియ్యమునను
జీరకంబును తగుహరిద్రారజంబుఁ
బెరయ, జలముల నుడికించి మరిచి చూర్ణ
మందఁ గూర్పంగ నిది హరిద్రాన్నమండ్రు. 5

చ. అనువగు నువ్వుతోడ మఱి యల్లముతో మిరియంబుతోడఁ ది
య్యని పులుపైనయూల పెరుగంగసుకసంగతి నీరువుచ్చి యిం
పొనరగ తండులత్రిగుణమోదన యుక్తముగా రచించినన్
దనరు గణింపగా నిదియు ధారుణిలో దధిమిశ్రితాన్నమై. 6

క. అరపాలు పెసర బేడలు
నెఱ పాల్బియ్యంబు నీళ్ళ నెఱివండి పయిన్
మిరియము నువు పిండిడినన్
సరసత నన్నంబు కృసర సంజ్ఞకమయ్యెన్. 7

గీ. తండులము లొక్కపాలు దుగ్ధములు మూఁడు
పాళ్ళు బియ్యంబు పాలలోపల సగంబు
గుడములో సగము ఘృతమ్ము గూర్చివండ
నది గుడాన్నాఖ్యఁ బరఁగు భూవిదితమగుచు. 8

క. ఖండిత ముద్గము లొకపా
ల్తండులములు నొక్కపాలు తగఁ దోయములన్

వండిన ముద్గాన్నంబన
మండలమునఁ బరఁగు నికపమస్ఫురుచులన్. 9

వ. శుద్ధాన్నంబునకుఁ దక్కిన యోగిరంబుల లవణంబులు పెట్టునది. మఱి నీరుక్రమ్మినదియును, పొట్టు తోడిదియు, నపక్వంబైనదియు, మాడినదియును, బురాణభాండంబుల వండినదియు నైనయన్నంబు నైవేద్యంబులకు సమర్పింపుట వీని వర్జించునది. 10

క. మినుములు కందులును జిఱు
సనగలు ముద్గములుఁ బొట్టు సడలించి పచిం
చినఁ బప్పున కర్హము త
క్కిన వెల్లను గావు సూపకృత్యంబునకున్. 11

గీ. పనస యరఁటి మాదిఫలము రసాలంబు
నారికడము నిమ్మ నారదంబు
వీనిఫలము లెంతయేనియు ముఖ్యముల్
శివునకర్పణంబు సేయుచోట. 12

క. కందయుఁ బెండలమును జిఱు
కందయు నల్లంబుఁ బ్రీతికరము లు జగతిఁ
గందములలోన శివునకు
నందముగా వీనివండి యర్పింపనగున్. 13

గీ. చిమ్మదోస ములగ గుమ్మడి యాలాబు
నేలములుగ పొట్ల సేతిబీర
బీర కాకరనఁగఁ బెంపొందు కాయలు
శాకకృత్యమునకు [?] సమ్మతములు. 14

గీ. ఆవ పులుసు లవణ మాజ్యంబు హింగువు
జీలకఱ్ఱ మిరియ మేలకులును
వెలయ మేళవించి వివిధ పాకంబులై
యుంపఁ గూరలెల్ల వంపవలయు. 15

సీ. కానిభాండములసంగతి నున్నయదిగాక
ముదుగేంచియును లేక మురికిగాక
పాటిమాలఁడు వ్రతభ్రష్టుఁడు మంగలి
పతితుండు వీరిచేపట్టు లేక
కేశయుక్తముగాక క్రిమికాక సూకర
శ్వఖరాది జంతుసంస్పర్శలేక
వారభామిని రజస్వల విటాధముఁడు కుం
టెనకత్తె వీరు ముట్టినదిగాక

గీ. తనరు నాజ్యంబు నైవేద్యమునకు లెస్స;
కపిలధేనువు నేయందుఁ గరము పెద్ద;
ధవళమగు నావునేయి మధ్యమముజగతి;
నసుఁ గనిష్ఠంబు తక్కిన యావునెయ్యి. 16

వ. మఱియు దధిక్షీర నింద్యాన్నంబులు పరిహరించి, యపక్వంబులగునవియును, గాటుపోయినవియునుంగాక సుపక్వంబైనవియు నైవేద్యమునకు ఘటించునది. 17

క. బోనము మీఁదికి నాజ్యము
మానితముగ తండులాష్టమం బగుభాగం
బానెఱి లేమిఁ దదర్థం
బైనను నందర్థమైన నర్పింపనగున్. 18

చ. అరిసెలు బూరెలున్ గడియపట్లును గారెలు ఖండమండెగల్
గరిజలు లోనుగా మరిచిఖండ ఘృతార్ధకజీర శర్కరా
పరికర మిశ్రితంబులగు భక్ష్యములున్ సువిచిత్రపాకసం
భరిత పదార్థజాలమును భర్గునకుఁ సమకూర్ప మేలగున్. 19

వ. మఱియును వివిధ భోజ్య లేహ్యచోష్య పానీయంబులు సమర్పించునది. వీని ఫల తారతమ్యములు వివరించెద. 20

గీ. కేవలక్షీర యుక్తంబు ఘృతరసంబు
గుడయుతము దుగ్ధసహిత మత్స్యద్రమహిమ

విధుకిరీటునకర్పింప వేయుగుణము
లొక్కటొక్కటికి ఫలములీ యోగిరములు. 21

క. నైవేద్య తండులంబులు
భావింపఁగ లెక్కకెన్ని పట్టుద్దులగున్
గావించు శివపురస్థితి
కైవల్యం బన్ని వేల యుగంబులు వరుసన్. 22

క. అన్నమునకుఁ గోటిగుణం
బెన్నఁగ భక్ష్యములు శివునకిడఁ దత్ఫలముల్
సన్నుత జపోపవాసా
భ్యున్నతమఖ దానతీర్థముల ఫలమిచ్చున్. 23

వ. తదనంతరంబ యాచమనీయంబును ముఖవాసనంబును సమర్పించి
తాంబూలంబు నొసంగునది. తత్క్రమంబు క్రియాసారమునఁ
బల్కిన తెఱంగెఱింగించెద. 24

క. ఏలకులు కప్పురము త
క్కోలము జాదియు లవంగ కుసుమము గూడన్
ఫాలవిలోచనునకుఁ దాం
బూలం బర్పింపఁదగు సమున్నత భక్తిన్. 25

ఉ. పంచసుగంధ యుక్తముగ భర్గునకున్ మనుజుండు తమ్ములం
బంచిత భక్తియుక్తిని సమర్పణచేసి సుగంధ దేహుఁడై
మంచిరుచుల్ వెలుంగఁగ సమాహిత సౌఖ్యము లొందుచుండునా
పంచశరారిలోకమును బాయక కోటియుగంబు లిమ్ములన్. 26

వ. అటఁ బ్రదక్షిణ నమస్కారము లాచరించునది. 27

క. శివునకు నీ చెప్పినగతి
సవరంగా షోడశోపచారములును న
ష్టవిధములగు నర్చనములు
నవిరళ విభవంబుతోడ నగుఁ జేయంగన్. 28

వ. మఱియు లింగార్చన కాల విశేషంబు లెట్టివనిన. 29

సీ. చుక్కలతోడ దీప్తిసొబగు తప్పకమున్నె
యరుణోదయార్చన యభిమతంబు
సవితృమండల మర్ధ సందీప్తముగనుండఁ
దపనోదయార్చనోత్సవము మేలు
ఘటికాత్రయము మీఁద గడియలు నాలుగు
[1]సంగవార్చనకును సమ్మతంబు
మార్తాండుఁ డంబర మధ్యంబుఁ జేరిన
మధ్యాహ్నపూజకు మానితంబు

గీ. సాయమర్చన శుభము భాస్కరుఁడు గ్రుంకి
యుత్తమగు నావలీవల నొకముహూర్త
మర్ధరాత్రంబు, పూజా నియమ మెఱింగి
హరునిఁ బూజింపవలయు మోక్షార్థులెలమి. 30

క. ఉడురాజ ధరుని శంభునిఁ
గడువేడుకతోడ నీలకంఠుని నియతిన్
విడువక పూజించిన న
య్యెడపల మజనకును నలవియే వాక్రువ్వన్. 31

వ. మఱియు శివార్చనాయత్త వృత్తుల వర్తనంబు లెట్లన్న శివనిందాత్ములును దుష్కర్ములును మద్యమాంసాహారులునగు నట్టివారల దర్శన స్పర్శన సంభాషణంబులు సేయక యితర వ్యాపారంబుల యందుఁ జిత్తంబు నునుపక క్రోధ దురాలాప వర్జితుండై శివైకాగ్రచిత్తుండైన శివార్చనా ఫలంబు సఫలంబగును. ఆ శివ పాదోదక ప్రసాదోదక సేవా మహత్త్వంబు వివరించెద. 32

గీ. పాద్యమిచ్చినదియుఁ బాదోదకంబగు
నగుఁ బ్రసాదతోయ మర్పితంబు
లింగ తీర్థమంద్రు లింగాభిషేకంబు
నాచరింపఁ బుణ్యమగు జలంబు 33

---

1. సంగమము అనగా సూర్యోదయాత్ప్రభృతి యేడు గడియలు గడచిన మీఁదటి కాలమునకు సంజ్ఞ.

క. పురుషుఁడు శుచియై గిరిశ
స్మరణము సేయుచును లింగజలములు మేనన్
శిరమునఁ బరిమార్జనముల్
పరువడిఁ జేసినను నిర్మల స్నానముగున్. 34

క. గోదావరి భాగీరథి
కేదారము యమున శిప్ర కృష్ణ మొదలుగా
మేదినిఁగల తీర్థములు ప్ర
మోదించును లింగ తీర్థముల మిశ్రములై. 35

క. లింగాభిషేక జలమును
లింగాంఘ్రి సరోజజలము లింగార్పితమున్
భంగించు హీన మానవ
సంగత రోగముల దురిత సంఘాతములన్. 36

క. శైవ ప్రసాద తోయము
సేవించి మనుష్యుఁడశుచి చిరతాశంకల్
భావించుచు నాచమనము
గావించిన నరుఁడు బ్రహ్మఘాతకు గతికిన్. 37

క. నరుఁడు కురుక్షేత్రంబున
నరుదుగ వారాణశీ ప్రయాగలను మృతిం
బొందిన సుగతిఁ బొందును
హరుపాదజలంబు శిరమునందునిచి తగన్. 38

మ. సరయూ సింధు సరస్వతుల్, యమున, కృష్ణా నర్మదా సేతువుల్
సరవిన్ గోమతి చంద్రభాగ మొదలెంచంబడ్డ తీర్థాళిఁ ద
త్పరతన్ గ్రుంకు సహస్రకోటి ఫలముం బ్రాపించు నత్యున్నతిన్
హరపాదోదక ధారణంబు నరుఁడుద్యద్భక్తిఁ గావించినన్. 39

క. శిరమున హరపాదాంబువు
ధరియించిన, గోసహస్ర దానఫలంబుల్
నరమేధఫలము బహుపర్ణ
తురంగ మేధాది ఫలము దొరకు నరునకున్. 40

సీ. బ్రహ్మరాక్షస యక్ష గ్రహ పిశాచప్రభూ
తప్రేత ముఖ్య విధ్వంసనంబు
క్షయ కుష్ఠ గుల్మాది సకలరోగవ్రాత
పరితాప నిగ్రహ భంజనంబు
విష శస్త్ర ఘోరాగ్ని విద్విషచ్చోరాది
భీతి సంకట వినిర్భేదనంబు
శరభ సింహవ్యాఘ్ర కరిసైరిభాదిక
బహుసత్త్వ సముదాయ గ్రహహరంబు
గీ. వంశ పౌరుష తేజో వివర్ధనంబు
కాంతి బల ధైర్య శౌర్య సౌఖ్యప్రదంబు
పావనకరంబు ధారణ ప్రాశనములు
సర్వ ఫలదంబు శంభు ప్రసాదజలము. 41

వ. మఱియుఁ బ్రసాద ఫలము జైమినికి బాదరాయణుండు శైవ సంహితం జెప్పిన క్రమంబు చెప్పెద. 42

శా. నా నైవేద్యము పాదతోయము ప్రసూన వ్రాతముల్ బత్రసం
తానంబుల్ గొనఁగా ననర్హములు తథ్యంబంచు నీశుండు ముల్
మౌనిశ్రేణులతోడఁ బల్కెనని [యాత్మజ్ఞుల్] [1] దృఢప్రజ్ఞతల్
కానంబల్కు దురి త్రెఱంగు తెలియంగా నానతీవే దయన్. 43

వ. అని జైమిని యడిగిన వ్యాసుం డిట్లనియె. "అనర్హం మమ నైవేద్యం" బను నీశ్వరవాక్యంబులకు నైవేద్యశబ్దంబు నానార్థ వాచకంబై యుండు. ముఖ్య గౌణార్థ మిదమిత్థమని నిశ్చయింపఁ దగు. అది భవిష్యత్పురాణాద్యాగమోక్తంబునఁ బలికిన తెఱఁగు. దేవస్వంబును, దేవతాద్రవ్యంబును నైవేద్యంబును, నివేదితంబును, చండద్రవ్యంబును, బహిఃక్షిప్తంబును నన్నవి షడ్విధంబులగు. దేవతాగ్రామంబులును, భూములును, అలంకరింపఁబడిన సొమ్ములును నివి దేవస్వంబనంబడు. ఉపకరణంబులును ధన ధాన్యాది ఛత్రచామరాది వస్తువులును దేవద్రవ్యంబు లనంబడు.

1 యాత్మందుల్ కా. ప్రతి తా. ప్రతి

అన్నపాన భక్ష్య భోజ్య లేహ్య చోష్యాది పదార్థంబులు సంక ల్పించు నవియు నైవేద్యంబనంబడు. ఇవి యర్పితంబైనమీఁదట నివేదితం బనంబడును. స్వయంభువ స్థానంబులు ప్రాణలింగంబులుం దక్క నర సురాదులచేతఁ బ్రతిష్ఠితంబైన స్థావర లింగంబుల యందు చండద్రవ్యంబును, బూర్వసంధ్యా సమర్చనవేళలఁ దరమిన నిర్మాల్యంబును బహిఃక్షిప్తం బనంబడు. ఈ యాఱింటియందును, దేవస్వంబును దేవతా ద్రవ్యంబును, నైవేద్య సంకల్ప్య పదార్థంబులును నివేదితంబులుగాని నైవేద్యంబులును నీ మూఁడు నెవ్వరికిం గొనరామి ననర్హంబగు. చండద్రవ్యంబు తద్భోగ్యార్హులకుం దక్క నితరుల కనర్హంబనంబడు. నివేదితంబైన యన్న పానాదులును బహిఃక్షిప్తంబైన నిర్మాల్యంబును గైకొన నర్హంబు. తద్భేదంబు వివరించెద. 44

సీ. దక్షాధ్వరమునన దక్షత వీరభ
ద్రునిచేత శప్తులై చనినవారు
భవుని శస్యములైన పరదైవములయందు
ననురక్తులై యున్న యట్టివారు
తరుణేందు శేఖరుఁ దక్కొండు దైవంబుఁ
దమబుద్ధి సముముగాఁ దలఁచువారు
గురుభక్తియుక్తి సద్గురు కటాక్షమునను
హరదీక్ష వడయని యట్టివారు

గీ. భరపరాఙ్ముఖ చిత్తులై పరఁగువారు
శుద్ధమగు కర్మ మొనరింపఁ జొరనివారుఁ
దనరు మాహేశ్వర ప్రసాదములు నాల్గుఁ
గొనఁగ నర్హులుగారు నిక్కమ్ము ధరణి. 45

క. నిర్మల మగుటను శంకరు
నిర్మాల్య మనిందితంబు ; నిజమగుశివ స
ద్ధర్మము లేక మలత్రయ
నిర్ముక్తుఁడుగాక వచ్చునే సేవింపన్. 46

క. శివ సంస్కార విహీనుఁడు
శివుని ప్రసాదంబుఁ గొను జిహ్వాచాప
ల్యవశత సేవించిన రౌ
రవమను నరకంబుఁ గను ప్రాలుం బెలుచన్. 47

వ. మఱియు నిట్టివారు శివప్రసాదము సేవింప నధికారులు గామిం జేసి వీరికి నరకంబగు. శాస్త్రానుకూల్యంబున శివసంస్కారులగువారికి శివప్రసాద సేవనంబున నమోఘ ఫలం బెట్టిదనిన. 48

క. నిరశనతపస్సహస్రము
పోఁ బ్రాజాపత్య కృచ్ఛ్రములు పదివేలున్
దొరయవు శివప్రసాదతఁ
బరఁగిన యొక మెతుకు కోటిభాగంబునకున్. 49

గీ. పడయు నిర్మాల్య పత్రపుష్పములుదాల్చి
శంభుసాలోక్యపద ; మంఘ్రిసలిల సేవఁ
దనరు సామీప్యగతి ; ప్రసాదము భుజించి
నరుఁడు సారూప్యమహిమ వర్ణనకు నెక్కు. 50

గీ. ఇష్టలింగార్పిత ద్రవ్య మెద్దియైన
నొరుల కిడరాదు గోవుల కొసఁగరాదు
భూ జలంబులఁ గలపంగఁ బొందుపడదు
తానె భుజియింప వలయు నత్యంత నియతి. 51

క. కొనరాదు ప్రాణలింగికిఁ
దన లింగంబునకుఁ దక్కఁ దక్కినలింగం
బునకిచ్చిన నైవేద్యము
జననుత లింగప్రసాద సంకరమగుటన్. 52

క. వ్రతముల నుపవాసంబులఁ
గుతిలపడంజనదు లింగగోచరుఁ డొందన్
వితతమగు దేహదండన
హితమగునే ముక్తిఁగోరు హితమతి కెందున్. 53

క. బ్రహ్మాది సురలు మునులు న
జిహ్మగతి శివప్రసాద సేవానిరతిన్
బ్రహ్మత్వాది పదంబుల
బ్రహ్మాండమునందు వెలసి పరఁగిరిమహిమన్. 54

మ. శివపాదోదక మేళిత ప్రసవముల్ సేవించి శేషుండు ము
న్నవనీభార ధురంధరుండను భుజంగాధీశుఁడున్ భార్గవీ
ధవహస్తాంచిత భూషయున్ వివిధ విద్యాజాల సర్వజ్ఞుఁడున్
జవసత్త్వోన్నత శక్తిసంయుతుఁడునై సాధించె కీర్త్యున్నతుల్. 55

సీ. దీపంబు తుదగాక దీపింప వరుసతోఁ
నుపచార సముదయం బొప్పమిగిలి
పేర్మి నైవేద్య మర్పించు సందాఁకను
సమధికమతులు పూజనములఁబ్రప
నైవేద్య హీనమైన గణింతు రర్చన
కంగలోపంబని యార్యజనులు
తత్ప్రసాదము నిజాత్మకుఁ జెల్లునందాఁక
నడుచు నైవేద్యార్పణము ధరిత్రి

గీ. వినయమునఁ దత్ప్రసాదము గొనకయున్న
నర్పితము నిష్ఫలంబగు నదియుఁగాక
సడలినట్లయినఁ బూజా ప్రసాదలోప
మైన మనుజుండు తత్ఫల మంద లేఁడు 56

వ. మఱియుఁ గాశీఖండమునఁ జెప్పిన తెఱంగెఱిఁగించెద. 57

గీ. ఇలఁ బ్రసాదంబు త్రివిధమై యెన్నఁబడును
శుద్ధమన సిద్ధమనఁగఁ బ్రసిద్ధమనఁగ
లింగ జంగమ గురుభేద సంగతులను
రూప రుచి మిశ్రితార్పణల్ రూఢికెక్కు. 58

క. లింగార్పితమగు రూపము
లింగమయాంగుండు నగుచు లెస్సగొనంగా

సంగీ (?) రుచి సమర్పణ
శంగీకృతి లేదు శివరహస్యములందున్. 59

ఆ. వె. అధిక పాపయుక్తుండైనఁ బ్రాయశ్చిత్త
విధులు వేఱ జగతి వెదక నేల
గురుమహాప్రసాద పరసేవ గలిగినఁ
బురుషులెందు ఘనులుఁ బుణ్యమతులు. 60

వ. ఇవ్విధంబునఁ బ్రసాద స్వీకారంబు తుదగా లింగార్చనంబు సేయు
వాఁడు భక్తుండు. మఱియు మాహేశ్వరుం డెట్టివాఁ డనిన. 61

సీ. జనియించునతనికిఁ జావునిక్కంబను
నిశ్చయం బెవ్వాఁడు నిలుప నేర్చుఁ
దనకు నూరేళ్లు నిండినవిగాఁ దలఁచుచు
సాహసం బెవ్వాఁడు జరపు భక్తిఁ
బరధనంబులయందుఁ బరభామినులయందుఁ
జిత్తం బెవ్వాఁడు చేర్పకుండుఁ
గామార్థములకునై కాంక్షించి మది నెవం
డాచరింపఁడు శంకరార్పణంబు

గీ. నరుల సేవింపఁ డెవ్వాఁడు స్తుతులకొఱకు
వ్రతము నెడ నర్థలోభ మెవ్వనికి లేదు
సౌఖ్య దుఃఖంబు లెవ్వాఁడు సరకుగొనఁడు
వాఁడు మాహేశ్వరఖ్యాతి వసుధ వెలయు. 62

సీ. కాలసంగతి మౌక్తికంబైన యుదకంబు
బ్రమ్మఱ నుదకంబు గానియట్లు
పరుసంబు సోఁకినఁ బసిఁడియై లోహంబు
బ్రమ్మఱ లోహంబు గానియట్లు
తప్తంబుసేయ ఘృతత్వ మొందిన వెన్న
బ్రమ్మఱ దా వెన్న గానియట్లు
తగవహ్నితాకిన పక్వమగు మంటికలశంబు
బ్రమ్మఱ తా మన్ను గానియట్లు

గీ. లింగనిష్ఠఁ బూర్వాశ్రమ సంగముడిగి
శివ సమాశ్రయ మహిమ భాసిల్లు నతఁడు
పరమ మాహేశ్వరుండనఁ బరఁగుచుండు
నతఁడు మఱి జన్మదుఃఖంబు లంద లేఁడు 63

గీ. భవమునకు రోసి లౌకిక ప్రజ్ఞఁ బాసి
కడిమి నింద్రియ గుణములు కట్టిపెట్టి
భవునిఁ జేపట్టి తనయంతఁ బరఁగు నతఁడు
విగత పూర్వాశ్రయుండైన విమలబుద్ధి. 64

క. ఇతరములగు ధర్మంబులు
మఱిఁ దలఁపక శివునియందు మగ్నాత్ముండై
మఱికెక్కునతని కీశ్వరు
డతులిత కరుణావిధేయుఁడై వర్తించున్. 65

వ. అని సిద్ధాంత శిఖామణి స్తోత్రార్ణవ శివధర్మోత్తర వాశిష్ఠ భగవ
ద్గీతల శైవరత్నాకరంబులఁ బలుకు. మఱియుఁ బ్రసాది యెట్టి
వాఁడనిన. 66

చ. ప్రమనమునొందు చిత్త పరిపాకముతోడుత మోక్షసిద్ధికి
న్యములగునట్టి యింద్రియ నయంబుల సౌఖ్యములుజ్జగించుటల్
సమమతియుక్తియుక్ ధరఁ బ్రసాదమనంబడు శంభుసేవఁ బెం
పమరిన తత్ప్రసాదగుణ మందినవాఁడు ప్రసాదినాఁ జనున్. 67

క. లింగప్రసాది కన్యా
సంగము భంగంబు యాచకయనాసనవా
క్సంగమ భోజన నియమా
భ్యంగములను, నరకవాస ఫలదంబగుటన్. 68

క. అనుభావ్యము గలవస్తువు
లనురాగంబున శివార్చనాకలన నరుం
డొనర సకలేంద్రియంబుల
ననుభవ మొనరం బ్రసాదియగు నెమ్మోడలన్. 69

క. వివిధౌషధముల భ్రమపడ
కవధానంబునఁ బ్రసాది వ్యాధుల కెల్లన్
భవరోగ వైద్యుఁడగునా
శివుని ప్రసాదంబుగొను విశేషంబగుటన్. 70

క. వెలయఁగ లింగార్పితమై
యలరిన వస్తువులు తానుననుభోగింపన్
వలయును లింగాంగుండై
యిలఁ గావు ప్రసాది కీసుకిడనివి యెవ్విన్. 71

క. మనసున వాక్కునఁ గర్మం
బునఁ బూను ప్రయోజనములు పురుషుఁడొనర్పన్
జనుమతి లింగార్థముగా
గను నవియు శివప్రసాద గౌరవ మహిమన్. 72

గీ. పరఁగు నిజలింగ లీనమై ప్రాణముక్తి
యగు మనోముక్తి జంగ మాహ్వాయమునందు
శాశ్వతము కాయముక్తి ప్రసాదసేవ
నెఱిఁ బ్రసాదికి నిది తత్త్వ నిర్ణయంబు 73

సీ. గురుభుక్తశేషంబు గురుభక్తి భుజియించి
తనదు పెంపున గురుత్వము వహించు
ఘనతరంబైన లింగప్రసాదముసోఁకి
మనసు లింగత్వ సన్మహిమఁదాల్చు
మానితంబగు జంగమ ప్రసాదముదాఁకి
నను నఖండప్రసన్నత వహించు
నగ్నిఁబెట్టినఁ దొంటియాకార మటువోయి
యలరు తృణంబగ్ని యైనయట్టు
గీ. లీ ప్రసాదత్రయంబున నెసఁగు మహిమ,
జ్ఞాన మోక్షప్రదంబు ప్రసాదసేవ
ప్రకటమైన ప్రసాద సేవకుని మహిమ
యజునకైనను వర్ణింప నలవిగాదు. 74

గీ. ప్రాణమునకు నిర్మాల్యత పరుసమునకు
విలువ, సుఖమున కరుచియు వెలయు నుచికి
నెంగిలియు లేని విధమున నెన్ని చూడ
భవము లెన్న ప్రసాది కేర్పడగ లేవు. 75

వ. మఱియు భక్తమహేశ్వర ప్రసాదిస్థలంబు లీ మూఁడును సేవ్య సేవక భావమ్ములు కలుగుటం జేసి అంగస్థలంబు తత్క్రియలు వాశిష్ఠ లైంగ్య భగవద్గీతలు స్తోత్రార్థన శివధర్మోత్తరంబులు పలుకునట. ప్రాణలింగి లక్షణంబులు వివరించెద. 76

గీ. బ్రహ్మరూపంబు లింగంబు ప్రాణరూప
మైన చేతన శక్తియై యలరుచుండు,
వీనిరూపంబు లింగంబుగా నెఱింగి
భావమునఁ గొల్చునాతండు ప్రాణలింగి. 77

సీ. బ్రహ్మరంధ్రాఖ్యంబు పరశివస్థానంబు
నందు నిరాలంబమై వెలుంగు
భ్రూమధ్యమునఁ దిగ్మధామ సందీప్తితోఁ
జన్మయంబై ప్రకాశింపుచుండు
నాసాగ్రమున నిశానాథ కోటిప్రభం
బరిపూర్ణమై మించి ప్రస్ఫురించు
మానసాబ్జంబున మాణిక్య సమరుచి
నధిక తేజోరాశియై తనర్చు
గీ. నిన్ని తావుల లక్ష్యమై యెసఁగునట్టి
పరమ లింగంబునందును భారయుక్తి
నిష్టలింగంబుఁ గూర్చియహీనగరిమ
భక్తి నర్చించునాతండు ప్రాణలింగి. 78

క. దేహము శివాలయంబగు
దేహి శివుఁడు, ప్రాణలింగి ధృతిఁ భూజింప
న్నూహించి భావగత సం
దేహుఁడు విసృష్టమోహ నిర్మాల్యుండౌ. 79

సీ. దేహసంగతమైన దేవాలయంబున
నాశాదులను కసవపనయించి
గుణ విశేషంబను గోమయంబు ఘటించి
వినయోదకంబుల వెలయ నలికి
క్రోధాది శిలలు నుగ్గుగఁ గొట్టి చూర్ణించి
వెలనొప్పఁగా రంగవల్లి దీర్చి
మానసంబను ప్రతిమను తాఖ్యమనువర్తి
ననురక్తి యను తైల మలవరించి

గీ. జ్ఞానదీపంబు ముట్టించి మానసమున
నాత్మలింగంబు సమతాజలాభిషేక
మమరఁ జేసి సమాధిపుష్పములఁ బూన్చి
ప్రమద నైవేద్య మర్పించుఁ బ్రాణలింగి. 80

క. అంగమున లింగసుఖమును
లింగంబున నంగసుఖము లీలాభిరతిన్
సంగతిగ నెఱుఁగు ధన్యుఁడు
సంగుఁడు ధరఁ బ్రాణలింగి సంజ్ఞం బరఁగున్. 81

వ. అని యిట్లు యోగార్ణవ వాశిష్ఠ తత్త్వసార స్కందపురాణ భీమసూత్రంబులం బలుకు. మఱి శరణస్థలంబు చెప్పెద. 82

గీ. అనుపమ జ్ఞాన సంగతుఁ డగుటఁ జేసి
యంగలింగి పతివ్రత, హరుఁడు భర్త;
తత్సమాయోగ సౌఖ్య ముత్తమము జగతి
నదియుఁ గలిగిన శరణాఖ్య మతిశయిల్లు. 83

గీ. స్థూలమున నిష్టలింగంబు, సూక్ష్మమునను
బ్రాణలింగాహ్వయంబు, గారణమునందుఁ
దృప్తిలింగంబు లిమ్మూఁడు దేహములను
సమత ధరియించు నాతండు శరణుఁడండ్రు. 84

క. రానివి మనమునఁ గోరుట
మానుచు సంప్రాప్తమగు సమస్తశ్రీసం
తానమును సమతఁ జూచుచు
హీనసుఖ క్లేశుఁడగు మహిన్ శరణుఁ డొగిన్. 85

క. శివమయుఁడు శరణునకునున్
శివుఁ బూజింపంగ వేఱె చిత్తము గలదే
శివశివ యుదకంబులలో
నవిరళముగ మునుఁగ దప్పియగునా తలఁపన్. 86

గీ. వీఁకమై నేకమై గాడ్పు వీచెనేని
గడిమిఁ బన్నిద్దరర్కులు పొడమిరేని
అంబునిధులన్నియును నేకమయ్యెనేని
చేటు లేదెందు శివలీన చిత్తులకును. 87

క. రాగద్వేషము లొదవిన
యోగికి మఱి ప్రజ్ఞగను ప్రయోజనమేదీ
రాగద్వేషము లెడలిన
యోగికి మఱి ప్రజ్ఞగను ప్రయోజనమేగా ! 88

క. శివతత్త్వ మెఱుఁగు తలఁపున
నవహితుఁడై యీషణత్రయ స్నేహమునన్
దవులక విరక్తినొందుట
శివతత్పర మతులకిదియె శీలంబయ్యెన్. 89

క. పరదైవముండు గృహముల
నరుగక తత్కథలువినక యటు తద్ధ్యాన
స్మరణనిరీక్షణములు లే
కరుదుగఁ దిరుగుటయు శీలమై విలసిల్లున్. 90

క. శివతత్పర భావమునం
దవిలి పరానందయుక్తిఁ దాపత్రయమున్
వివరించి గెలువ నేర్చుట
ప్రవిమల శీలమని యెన్నఁబడు శరణులకున్. 91

సీ. కర్తృత్వమది లేదు గానఁ గర్మము లేదు
కర్మిగామిని జన్మకలన లేదు
భవిగాఁడు గానఁ బొందవు గుణశ్రేణులు
గుణిగాఁడుగాన నాకులత లేదు
కలఁకేమియును లేదు గాన మోహము లేదు
మోహమేమియు లేమి నూహ లేదు
ఊహ లేమియు లేకయున్కి లౌల్యము లేదు
లౌల్యము లేమి నుల్లమును లేదు

తే. స్థితిలయంబులు లేవు సంగతులు గల్గ
వాదిమధ్యావసానంబు లరయ లేవు
శరణులకు వారి మహిమంబు తరమె పొగడ ?
వారు లోకులలో నెన్నువారుగారు. 92

వ. అని యిట్లు వాశిష్ఠకూర్మపురాణ వాతూలతంత్ర స్కాందంబులం బలుకు. మఱి నైక్యుం డెట్టివాఁడనిన. 93

గీ. అధికమైన సౌఖ్యమంది యాశరణుండు
మారుసితోడ నైక్య మగుటఁ జేసి
తానె శంభురూపమై నిత్యమహిమల
నతిశయిల్లుచుండు నైక్యుఁడనఁగ. 94

క. పరిపూర్ణమై యఖండ
స్ఫురణంబున నాత్మఁదనకు భూతేశునకున్
పొరపొచ్చము లేకుండుటఁ
బొరయఁడు కలలోన భేదమును నైక్యుఁడిలన్. 95

క. పొగడిన సంతోషింపక
తెగడినఁ గోపంబు లేక తిరమై మోహ
సగితుండుగాక శివుసం
దగణిత గుణయుక్తి నుండు నైక్యుండెందున్. 96

కం. సకలప్రాణులయందును
ప్రకటంబగు శివుని నైక్యపరుఁడై కొలువన్
వికృతులతఁ డేమిచేసిన
సకలంకుఁడు శివునియందు సను మోదించున్. 97

గీ. జాతి దూషణ పరయందు సూతకాది
దోష మొందఁడు మానంబు దొసఁగులేదు
ప్రాణలింగైక్యుఁ డగునేని భాగ్యయుతుఁడు
పావనాచారుఁ డధిగతప్రజ్ఞుఁ డతఁడు. 98

కం. నిలుచుండుట కూర్చుండుట
మెలఁగాడుట సుప్తుఁడగుట మేల్కనుటనఁగాఁ
గలుగు నవస్థల శివుఁగం
దొలయుట యాచారనియతి యోగీంద్రునకున్. 99

కం. నిఖిలేంద్రియముల సంత
ర్ముఖములు గావించి యైక్యమును సల్పెడుచో
సుఖమేక భాజనస్థితి
ముఖరుండగుయతికి లింగమునకుఁ దలంపన్. 100

గీ. సరవితో జ్ఞానమను పాత్ర సంతరించి
పంచ భూతేంద్రియాది శుభవ్యహవ్య
మంతరంగంబుఁ గూర్చి యాత్మాగ్నియందు
వేల్చి సహభోజనప్రౌఢి వెలయు యోగి. 101

వ. ఇట్టి యేకభాజన భోజనంబులు నైక్యునకుఁ దక్క భక్తమహేశ్వర ప్రసాదప్రాణలింగ స్థలంబుల నాచరించువారలకు సలుపఁదగవు. అటుగాన బాహ్యంబున లింగంబునకు నైవేద్యము సమర్పించిన పళ్లెరంబుల నేకభాజనభోజన క్రియలాచరించిన నఘోరనరకంబగు నని శాస్త్రములు గలవు. కావున సంగస్థలంబు లిమ్మూఁటను వర్జనీయంబగు. ఇట్లు శివాద్వైత భగవద్గీతల వాశిష్ఠ స్కాందంబుల రుద్రయామిళంబులఁ బలుకు. అల ప్రాణ లింగశరణైక్య స్థలంబు లిమ్మూఁటను వర్జనీయంబగు. ఇవి బాహ్యాంతర క్రియ

లైక్యంబగుటఁజేసి శివలింగ స్థలంబనంబడు. ఈచెప్పంబడు షట్స్థలంబులకుఁ బ్రథమాచారంబున భక్తుండనంబడు. ద్వితీయాచారంబున మాహేశ్వరుఁ డనంబడు, తృతీయాచారంబునఁ బ్రసాదియనంబడు, చతుర్థాచారంబునఁ బ్రాణలింగియనంబడు, పంచమావధానంబున శరణుండనఁబడు. షష్ఠావధానంబున నైక్యుం డనంబడు. ఇట్టి షట్స్థలంబులకు నాది భక్తుండు. అట్టి భక్త్యుద్యోగంబు సంసారయోగంబునఁ బొడము. తత్క్రమం బెట్టిదనిన.

చ. నరుఁడు సహస్రకోటిజననంబుల నిష్ఠఁదపంబు సేయుచున్
వరుస మహావ్రతంబులు నొనర్చియు ధ్యానసమాధినుండియున్
బరిపరిభంగులన్ విగతపాపచయుండయి శిష్టసంగతిన్
నిరుపమ శంభుభక్తిని వినిర్మలభావముఁ బొందుఁ బిమ్మటన్. 103

గీ. అట్టి శివభక్తి జనియించినపుడు గల్గు
ఘనతరంబైన సంసారకాననంబు
రోసినపుడు విరక్తుఁడై యాధికెక్కు
నట్టిముక్తికి నుద్యోగమాచరించు. 104

చ. అనుపమగర్భసంశ్రమ నిరర్గళ దుఃఖము జన్మదుఃఖమున్
దనుగతరోగదుఃఖము సతార్ద్యజరామరణోగ్రదుఃఖమున్
గనికర మింతలేక తెగికాలుఁడొనర్చు విచిత్రదుఃఖమున్
మనమునఁ జూచి భీతిఁ దదిమర్త్యుఁడు పొందువిరక్తిభావమున్.

గీ. తోలునెత్తురు మాంస మస్థులు పురీష
మూత్రపూయాదు లివిగూడి ముద్దయైన
రోఁత దేహంబు మనమున రోయఁడేని
సతనిఁ గారింప రోయునే యముఁడు తుదిని. 106

గీ. కాంక్ష నార్జించువేళ రక్షణమునందు
వ్రయము గావించునెడలను లయమునపుడు
దుఃఖమొనరించు; లేదు సంతోషలవము
కాన నర్థంబువలన నెక్కడిది సుఖము. 107

క. బలవత్కుటుంబ చింతా
కలితుండగు నరుని యెల్ల గుణములు దఱితో
నిలఁ బచ్చికడవఁ బట్టిన
జలములక్రియ మేనితోడ సమయుం దెలుచన్. 108

వ. కావున ససారంబగు సంసారంబు హేయంబని వాశిష్ఠ విష్ణుపురాణ శివధర్మోత్తరంబులం బల్కు. కాన జన్మంబు లనంత దుఃఖంబు లగుటం జేసి మోక్షసుఖంబపేక్షించి విరక్తుండై తత్సుఖప్రాప్తికి గారణంబు లింగార్చనంబుగా నెఱింగి యదీక్షితుండగు మల దేహికి లింగార్చనంబు సేయరామి శివదీక్ష యొసంగునట్టి సద్గురులక్షణంబులు వివరింపవలయు తల్లక్షణంబు లెట్టి వనిన. 109

క. జ్ఞానంబులేని గురువున్
మానుగఁ జేరినను ముక్తిమహితుండగునే
మానవుఁడు జగతిఁ బగిలిన
యానావన్వార్ధిఁ గడవ నలవియె యెందున్. 110

గీ. జ్ఞానహీనుఁడు గురువైన మానవులకుఁ
గలుగ నేరదు సుజ్ఞాన ఘనతయెందు
మూలహీన ద్రుమంబున మొనయునెట్లు
పుష్ప ఫలసిద్ధి యిద్ధాత్రి బుద్ధిఁ దలఁప. 111

వ. కావున నిట్టిగురు నాశ్రయింపఁ జనదు. దీక్షితుండుగాకమున్న గురువు గుణలక్షణంబులు విచారింపఁ దగును. దీక్షితుండైన పిదప గురులక్షణంబులు విచారించుటయు నజ్ఞానం బదియెట్లన్న.

గీ. మతివిహీనత నాచార్యు మర్త్యుఁడనియు
బాలుఁ డనియును దుష్టస్వభావుఁడనియుఁ
దప్పియును మానసంబునఁ దలఁపరాదు
జ్ఞానహీనత కదియ యాస్పదము నగును. 113

క. సదయాత్ముండైన మనుజుడు
వెదకి గుణాతీత రూప విరహితవస్తు

ప్రదుఁడైనయతని గురువని
ముదమున సేవింపవలయు మోక్షార్థులకున్. 114

క. వాచా మాధురి సలరుస
దాచారము లందు నిలిపి యాచారయుతుం
డై చతురత శాస్త్రార్థ హి
తాచారము నిర్ణయించి యాచార్యుఁడగున్. 115

క. మంత్రోద్ధారణక్రమమును
మంత్ర నియోగంబు మంత్ర మాహాత్మ్యంబున్
మంత్రోపదేశ విధమును
మంత్రార్థము నెఱుఁగువాఁడు మాంత్రికుఁడొందున్. 116

వ. అనియిట్లు సిద్ధాంతశేఖర శివధర్మోత్తర వాశిష్టంబులఁబల్కు.
మఱి శిష్యుల లక్షణం బెట్టిదనిన. 117

క. అలసునకు హీనమతికిని
ఖలునకు దుర్వ్యసనికెట్లు శిసుధూర్తునకున్
వెలయ శివదీక్షయిచ్చిన
నలఘుతరాఘములఁ బొందు సద్గురుఁడెందున్. 118

క. లంజకును మద్యపాయికి
సంజుడు దినుసట్టియుల్పునకు జూదరికిన్
రంజకునకు దూషకునకుఁ
గొంజక యుపదేశమిచ్చు గురుఁడఘమొందున్. 119

వ. మఱి శివదీక్షకు నర్హులెట్టివారనిన 120

సీ. శివభక్తి గలిగియంచిత మహోత్సాహుఁడై
శివ సమాచార సుస్థితి వహించి
శివపూజనాసక్తచిత్తుఁడై దయమించి
దాక్షిణ్యయుక్తుఁడై దంభమెడలి

మదమత్సరంబులు వదలి సంతతధర్మ
నిరతుఁడై విజ్ఞాననిష్ఠఁదగిలి
విరహితస్పర్ధుఁడై విగతరాగాత్ముఁడై
నిస్పృహత్వమున నెన్నికకు నెక్కి

తే. గురుపదాంబుజ సేవనాపరతఁ దగిలి
పరుల కుపకార మొనరించు భాగ్య మొదవి
సుప్రసన్నత మోమున సొంపుమీఁగులు
నతఁడు శివలింగదీక్షకు నర్హుఁడెంచు. 121

క. గురుభక్తి నిశ్చలుండై
పరఁగు మనఃకాయ వాక్యపద్ధతు లతిసు
స్థిరమగు వినీతి గలిగిన
నరునికి శాసింప శిష్యనామము దాల్చున్. 122

క. తిరిచిరఁ గొట్టినఁ దిట్టిన
వగవక సంతోషపడక వర్తించునరున్
సుగుణాఢ్యుఁడైన దీక్షితుఁ
డుగఁ జేయఁగవలయు సకలముగృపగురుండున్. 123

క. అచలితుఁడై గురుసన్నిధి
శుచుఁడై నరుఁడుండవలయు సుఖముడిగి వ్రతం
బుచితముగ నాచరించును
నచరముతో జ్ఞానసిద్ధియగునందాఁకన్. 124

క. చిత్రములగు నీగుణముల
ధాత్రిం గొనియాడఁ దగిన ధర్మాత్మునకున్
బాత్రుఁడయినట్టి గురువు ప
విత్రుంగావించి దీక్షవిధియింపఁ దగున్. 125

సీ. చిత్కళాదృష్టి దేశికుఁడాత్మవసజంబు
దృష్టిలింగంబు భేదింపఁజేసి

శిరముపై హస్తంబుఁ జేర్చి కర్ణంబునఁ
ప్రణవపంచాక్షర భవ్యమంత్ర
ముపదేశ మొనరించి యొప్పుగాఁగ దదాత్మ
లీల నాకర్షించి లింగతనువు
నందుఁ బ్రతిష్ఠించి యాలింగమునువాని
కమనీయమైన యంగంబునందు

తే. సుస్థిరంబుగ నిల్పియతఁడు క్రమహిమ
నిశ్చల జ్ఞాన యోగంబు నెఱపవలయు
నివ్విధంబున దీక్ష పెంపెసఁగునతఁడు
ఉత్తరోత్తర మభివృద్ధినొందుచుండు. 126

ఉ. అన్నిగుణంబులుంగలిగి యన్వయశుద్ధివహించి దిక్కులన్
సన్నుతుఁడైన దేశికుని సత్కృప దీక్షితుఁడయ్యె నేని న
భ్యున్నతిఁగాంచు శిష్యుఁడిహమున్ బరమున్ బరిపూర్ణబోధుఁడై
యెన్నిక కెక్కునట్టి గురునీశ్వరబుద్ధి భజింపఁగాఁదగున్. 127

క. హరదీక్ష వడయునంతట
నిరవగు సద్గురుపుశిష్యుఁడెంతయు మహిమన్
బరతత్త్వ మయతఁ దాల్చును
గురు నుపదేశక్రమంబు గొనకొనుమాత్రన్. 128

ఉ. హార పటీర హీర దరహాస బిసాంకుర కుంద మల్లికా
తారక తారభూధర సుధాకర శారద శారదాభ్ర క
ర్పూర తుషార పారద నభోగజరాజ విశుద్ధ కీర్తి వి
స్తార, సుమేరుధీర, సువిచార, యగోచర పుణ్యమందిరా! 129

క. హర చరణ భక్తితత్పర,
పరహితచారిత్ర, వంశపావన, లోకో
త్తరమహిమ, వినయ విశ్రుత
కరుణాకర, నియమధుర్య, గాంభీర్యనిధీ! 130

ఉత్సాహ.

నిరుపమాన మానభావ నిత్యసంపదున్నతా !
నిరతిశయమహాప్రభావ, నిత్యసత్యవైభవా !
గురుకృపా విశేషధామ, కులపయోధిచంద్రమా !
చరసమంచితావధాన సహజభోగసాధనా. 131

గద్యము

ఇది శ్రీ దుర్గాంబికావరప్రసాదాసాదిత కవితా విలాస భాసుర శ్రీమదహోబలామాత్యపుత్ర సుకవిజనమిత్ర సకలవిద్యానిధాన తిరుమలనాథాభిధాన ప్రణీతంబైన శైవాచారసంగ్రహంబను కృతి యందు నైవేద్యలక్షణంబును, కర్పూరయుక్తంబగు తాంబూలం బర్పించుటయుఁ, బ్రదక్షిణ నమస్కారంబును లింగార్చన కాల విశేషంబులు, ఆ లింగోదక పాదోదక ప్రసాదోదక మహాత్త్వం బును, ప్రసాదసేవార్హానర్హలక్షణంబును. భక్తమహేశ్వర ప్రసాద ప్రాణలింగ శరణైక్య షట్ స్థలంబుల ప్రకారంబును, సంసార హేయత్వంబును, గురుశిష్యలక్షణంబును నన్నది సర్వం బును దృతీయాశ్వాసము సమాప్తము.

సంపూర్ణము

—★—

PRINTED AT
SOLAR WORKS,
12, Thambu Chetty Street, Madras